ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, డిశంబరు 21, 2006

12 వ శా. స. VIII స. వాల్యూం -- IX నంబరు --3

శక సంవత్సరము - 1928, అగ్రహాయణం - 30

## THURSDAY, THE 21ST DECEMBER, 2006

**12 L.A. VIII S. VOL-- IX No. - 3**

**30 - Agrahayan, 1928 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్  శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ  కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ  డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్  చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఎనిమిదవ సమావేశము : తొమ్మిదవ రోజు )
**గురువారము, డిశంబరు 21, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభా కార్యక్రమము

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము –1)

5. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము –2)

6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

7. సభా సమక్షంలో పెట్టిన పత్రములు

8. జీరో అవర్

9. సంతాప తీర్మానములు

    1. మాజీ శాసన సభ్యులు శ్రీ బి.రామసుబ్బారెడ్డి గారి మృతి పట్ల

    2. మాజీ శాసన సభ్యులు శ్రీ గ్రంధి మాధవి గారి మృతి పట్ల

10. అర్జీ సమర్పణ

11. ప్రభుత్వ బిల్లు

    1. 2006, జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (రెండవ సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

12. సభా కార్యక్రమము

13. లఘుచర్చ

ఇటీవల వచ్చిన వరదల కారణంగా సంభవించిన నష్టం గురించి (కొనసాగింపు)

14. సభా కార్యక్రమము

15. ప్రభుత్వ బిల్లు

    2. 2006, ఆంధ్రప్రదేశ్ తాసిల్దార్, ఉప తాసిల్దార్ (నిర్దేశముల అన్వయ) (రద్దు) బిల్లు (ప్రతిపాదించబడినది)

16. సభా కార్యక్రమము

-------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Adjournment Motions have been received today.

Adjournment Motion given notice of by E. Dayakar Rao Garu and others regarding undeclared power cut in the State and the problems faced by the Farmers, is disallowed.

Adjournment Motion given notice of by Dr. G.Vijaya Rama Rao garu and others regarding steps to be taken to provide quality power atleast for nine hours a day to the agriculturists in Telangana, is disallowed.

Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah garu and others regarding non- implementation of Government Orders issued for the welfare of Grama Sevikas, is disallowed.

Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding the agitation of the farmers for supply of uninterrupted quality power atleast for seven hours a day, is disallowed.

Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding poor maintenance and insufficient staff in the Government Hospitals in twin cities, is disallowed.

Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy garu regarding suicides of farmers due to inadequate supply of power and various other problems, is disallowed.

Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding enhancement of wages for Beedi workers, is disallowed; and

Adjournment Motion given notice of by Sri L.Raja Rao garu regarding establishment of degree Colleges in Girijan areas, is disallowed.

( అనంతరం ప్రతిపక్ష సభ్యులందరూ తమ తమ ఎడ్జర్నమెంట్ మోషన్లపై చర్చకు అనుమతించవలసిందిగా కోరుతూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు )

( ' కాళ్లు పట్టుకుంటాం, కరెంటు ఎప్పుడొస్తుందో చెప్పండి ' అనే ప్లకార్డును తెలుగుదేశం సభ్యులు, ' అంతరాయం లేకుండా కనీసం 7 గంటల పాటు సేద్యానికి విద్యుత్‌ను అందించాలి ', ' లో ఓల్టేజ్‌ను అరికట్టి, మోటార్లు కాలిపోకుండా కాపాడాలి ' అనే ప్లకార్డులను సి.పి.ఐ., సభ్యులు ' రైతు రౌద్రం ' అనే ప్లకార్డును బి.జె.పి. సభ్యులు, ' కంటికి కునుకు లేదు, మోటర్‌కు కరెంట్ లేదు ' అనే ప్లకార్డును టి.ఆర్.ఎస్. సభ్యులు తమ స్థానాలలో లేచి నిలుచుని అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శించారు. అనంతరం టి.ఆర్.ఎస్., సి.పి.ఐ, సి.పి.ఎం. సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు ప్లకార్డులతో వెళ్లారు )

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): సర్, కరెంట్ కోత రైతులకు గుండె కోతగా వుంది.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): సర్, గ్రామాలలో కరెంట్ పరిస్థితి చాలా దారుణంగా వుంది

డా. జి.విజయ రామారావు (స్టేషన్ ఘనపూర్) : తెలంగాణా ప్రాంతంలో రైతులు కరెంటు సరఫరా సక్రమంగా లేక అల్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : మీకందరికీ తెలుసు, కరువు తరువాత డ్రౌట్ మీద డిస్కషన్ గత వారం రోజుల నుంచీ మనకు అజెండాలో లిస్ట్ అవుతూ వుంది. కరువు మీద చర్చ వచ్చినపుడు మీరు పవర్ మీద డిస్కస్ చేయవచ్చు. ఆ అంశాన్ని అజండాలో పెట్టుకుని ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వడం ఎంత వరకూ కరెక్ట్ ?

డా. జి.విజయ రామారావు : సర్, పవర్ ఇస్యూను కరువుతో క్లబ్ చేయకండి.

మిస్టర్ స్పీకర్ : వరదలు, కరువు, ఇవన్నీ ఇంపార్టెంటే. కరువు మీద ఇంత వరకూ చర్చ జరగలేదు.

( పోడియం వద్ద నుండి టి.ఆర్.ఎస్. సభ్యులచే అంతరాయం )

కరెంట్ లేకపోవడం కాదు, ముందు మీకు ఓపిక లేదు. ఈ అంశాన్ని చర్చించేందుకు వారం రోజుల నుంచీ అజండాలో లిస్ట్ అవుతూ వస్తోంది. సమావేశాలు ప్రారంభమైన రెండో రోజు నుంచీ లిస్టవుతూ వుంది.

**( తెలంగాణా రైతాంగానికి నిరంతరాయంగా కరెంట్ ఇవ్వాలి ' అని టి.ఆర్.ఎస్. సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నుండి నినాదాలు చేసారు. )**

MR. SPEAKER : I am appealing to all the Floor Leaders, please go back to your seats.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నేను గౌరవ సభ్యులందరికీ తమరి ద్వారా ఒకటే మనవి చేస్తున్నాను. ప్రతిరోజూ సభా సమయాన్ని ఇట్లా వృధా చేస్తూ అనేక ముఖ్యమైన అంశాలు చర్చకు రాకుండా మనకు మనమే చేసుకుంటున్నాము. సమావేశాలు మొదలైన దగ్గర నుంచి చూస్తున్నారు తమరు. అందరూ తరచుగా ప్రస్థావించే ప్రైస్ రైజ్ గురించి కాని, డ్రౌట్ గురించి కాని, ఫ్లడ్స్ గురించి కాని, పోతిరెడ్డిపాడు అంశం గురించి కాని – అవి ప్రధానమైన సమస్యలు అనుకుని కూడా ఇట్లా వ్యవహరించడం వల్ల, సభా సమయం వృధా కావడమే కాకుండా మనం ఏమీ చేయలేని పరిస్థితి వస్తున్నది.

తమరికి మనవి చేస్తున్నాను, ఏ సమస్యయినా మనం కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి. డ్రౌట్ మీద చర్చించుకునేటపుడు తప్పనిసరిగా పవర్ యాస్పెక్ట్ వస్తుంది. పవర్ షార్టేజ్ లేదని ప్రభుత్వమేమీ అనడం లేదు. ఆ వున్న షార్టేజ్‌ను ఎట్లా మీట్ కావాలి అనేది కూర్చుని చర్చించుకున్నట్లయితే, వారు కూడా మంచి సలహాలు చెప్పవచ్చు, ప్రభుత్వానికి ఉపయోగకరంగా వుంటుంది, ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. కాని ఇట్లా సమయాన్ని వృధా చేస్తూ, ప్రతి నిత్యమూ 1, 2, 3, 4 రకాల ప్లకార్డులను పట్టుకొచ్చి ఇట్లా అల్లరి చేయడం సరి కాదు.

ఉ.8.40

MR. SPEAKER : I am appealing to all the Floor Leaders, please go back to your seats. Are you all serious about the matter. మీరు నిజంగా ఈ సబ్జక్ట్ మీద సీరియస్‌గా వున్నారా ? శాసన సభా సమావేశాలు మొదలైన రెండో రోజు నుంచీ ఈ సబ్జక్ట్ ప్రతి రోజూ లిస్టవుతూ వస్తోంది. మీరు నిజంగా ఈ సబ్జక్ట్‌మీద సీరియస్‌గా వున్నట్లయితే ఆ అంశాలను చర్చించాలి. మనం అందరం కూర్చుని మాట్లాడుకున్నపుడు ముందు వరదలు, తరువాత కరువు మీద చర్చిద్దామని చెప్పారు.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

సమావేశాలు మొదలైన మొదటి రోజు నుంచీ సహకరించండి, అజండాను పూర్తి చేద్దాము, కరువు వుంది, వరదలు వున్నాయి, కరెంటు ఇస్యూ అందులో వస్తుంది, మాట్లాడవచ్చని చెప్పాను.

( తిరిగి అంతరాయం )

MR. SPEAKER :It is already listed in the Agenda. ఇది చర్చించడం కూడా అందులో భాగమే. అసలు మనం చర్చించాలంటే సభ్యులు ముందు వెళ్లి కూర్చోవాలి కదా. అల్లరి చేసి సభను ముగిద్దామనుకుంటే మీ ఇష్టం.

శ్రీ నోముల నర్సింహయ్య : సర్, మంత్రి గారిని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్ : పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో బాగా అనుభవమున్న పెద్దలు మీరు. మీరు స్టేట్‌మెంట్ కావాలని అడుగుతున్నారు. మినిస్టర్ స్టేట్‌మెంట్ చదివి కూర్చుంటారు, దాని మీద ఎటువంటి చర్చా వుండదు. మీకు అంతకంటే ఎక్కువే అవకాశం ఇస్తానని చెబుతున్నాను. డిస్కషన్‌కు అలౌ చేస్తానని చెప్పాను కనుక మీరు మీ సమస్యలన్నీ చెప్పుకోడానికి అవకాశం వుంటుంది. అసలు మీరు ప్రొద్దున్నే రాగానే అజండాను చూస్తూ వుండండి. అది 8 రోజుల నుంచీ పెండింగ్‌లో వుంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి : సర్, కరువుకు, కరెంట్‌కు సంబంధం లేదు.

మిస్టర్ స్పీకర్ : నేను రోజూ ఒకటే మాట చెబుతున్నాను, పబ్లిక్ ఇస్యూస్ వున్నాయి, వాటిని గురించి చర్చించండని చెబుతున్నాను. కరువు గురించి మాట్లాడేటపుడు మీరు ఆటోమేటిక్‌గా పవర్ ప్రాబ్లమ్స్ గురించి ప్రస్తావన చేయవలసి వుంటుంది.

MR. SPEAKER : It is in the Agenda. Please go back to your seats. Nomula Narsimhaiah garu you are a senior Member.. Please discuss the matter.

**( స్పీకర్ పోడియం వద్ద నుండి ' రైతులకు కరెంట్ ఇవ్వాలి 'అని సభ్యులు నినాదాలు చేసారు )**

మీరు కరెంట్ సమస్యలను గురించి చెబుతూ, మినిస్టర్ స్టేట్మెంట్ కావాలని అంటున్నారు. కరువు మీద షార్ట్ డిస్కషన్ 8 రోజుల నుంచీ లిస్టవుతూ వస్తోంది. మీరు ప్రతిరోజూ ఇదే విధంగా పోడియం వద్దకు వచ్చి అల్లరి చేస్తూ అజండా పూర్తి కానివ్వడం లేదు.

**( పోడియం వద్ద సభ్యుల నుండి తిరిగి అంతరాయం )**

What is this? మీకు ఏమైనా సీరియస్‌నెస్ వుందా ? You please see the Agenda. చర్చించమన్నపుడు చర్చించయ. ఈ రోజు వచ్చి అల్లరి చేస్తే ఎట్లా ? Make use of the opportunity. You are not serious. ప్రొద్దున్నే లేవగానే అల్లరేనా ? చర్చించమని . You cannot waste public money like this.

MR. SPEAKER : The House is adjourned for 15 minutes)

(Then the House adjourned at 8.43 a.m., to meet again after 15 minutes).

( సభ విరామానంతరం తిరిగి ఉదయం 9.15 నిమిషములకు సమావేశమైంది. )
( సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, ఇది కరెంటుకు సంబంధించిన విషయం ఉంది. ఈ రోజు కరువుకు సంబంధించి మనం మాట్లాడుతున్నాము. కాబట్టి దీనిని కూడా దానిలో కలిపి తీసుకో వలసిందిగా కోరుతున్నాను. ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది.

మిస్టర్ స్పీకర్ : వెంకట రెడ్డి గారూ నేను ఈ విషయం మొదలే చెప్పాను. గత వారం రోజుల నుంచి ఎజెండాలో లిస్టు అయివుంది. కరువు పై చర్చించేప్పుడు కరెంటుపై దీనిలో భాగంగా కలిపి తీసుకుందామని ఆ రోజు కూడా నేను అన్నాను. ఈ రోజు కరువు పై చర్చించడం జరుగుతుంది. అప్పుడు కరెంటు సమస్యపై కూడా అందులో భాగంగా చర్చించండి. ప్రభుత్వం నుండి దానిపై రిప్లై వస్తుంది. విజయ రామారావు గారూ దీనికి ప్రత్యేకంగా కాదు, క్వశ్చనవర్ తర్వాత కరువుకు సంబంధించి దానిలో భాగంగా తీసుకుందాము.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. గ్రామ సేవికలకు సంబంధించి మాట్లాడాలి. దీనిని సభలో రైజ్ చేయాలి. తమరు ఈ విషయమై ఒక డైరెక్షన్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్య గారూ తమరు గ్రామసేవికల గురించి అడిగారు. దానిని గురించి రెవిన్యూ మినిష్టరు గారితో కూర్చుని మాట్లాడి We will find the way . ఏజెండా చాలా ఉంది. క్వశ్చనవర్ ఏదో సమయంలో వెంటనే క్లోజ్ చేసి I will take up. ఈ రోజు ఫ్లడ్ మధ్య మంత్రి గారి రిప్లై ఉంది. ఆ రిప్లై అయిన తర్వాత నిన్న మొన్న మీరు కొన్ని సూచనలు ఇచ్చారు. ఆ సూచనల మేరకు నేను మళ్లీ ఒకసారి మీతో మాట్లాడి we will finalise.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, బీడి కార్మికులకు సంబంధించింది ఒకటి చాలా ఇంపార్టెంట్ ఇష్యూ అండీ. ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ.

మిస్టర్ స్పీకర్ : రాములు గారూ బీడీ కార్మికులది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, మీ ఛాంబర్‌లో దానిని గురించి మాట్లాడుదాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

## సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయుట

ప్రశ్న నెం.71 (6505)

Sri G. Kishan Reddy (Himayatnagar)- Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

a) Whether it is a fact that the Government have declared that it will complete the construction of some of the irrigation projects within two years and some other irrigation projects within five years under Jala Yagnam; if so the details there-of and the progress of those projects;

b) Whether it is a fact that several companies which have taken up the construction of irrigation projects have not yet completed the works within the fixed time limit as mentioned in the agreement and some of the Companies have not yet finalized the designs; if so, the details thereof;

c) Whether it is also a fact that it has been stipulated in the agreement that penalty can be levied on the companies which have not yet completed the works within the time limit fixed; if so the amount of penalty imposed on such companies.

d) The details of the Companies to which advances has been paid together with the amount of advance paid, till now and the details of the works completed by those companies; and

e) The steps being taken up by the Government to ensure that the construction of projects will be completed within stipulated time?

**MINISTER FOR MAJOR IRRIGATION(SRI PONNALA LAKSHMAIAH) :**

a) Yes, Sir.

I. 8 Projects are proposed to be completed in two years. They are: Vamshadhara Phase I of Stage II, Tadipudi LIS, Pushkaram LIS, Somasila Project, Telugu Ganga Project, Godavari LIS, Alisaar LIS, Gutpa LIS.

II. 18 Projects are proposed to be completed in 5 years. They are : Thotapally Barrage, Janjhavathi, Pulichintala project, Gundlakamma Project, Ramateertham Balancing Reservoir, Guru Raghavendra LIS, K.C. Canal Modernization, GNSS, PABR Phase II, HNSS, Chitravathi Balancing Reservoir, AMRP, Sreeram Sagar Project Stage II, SRSP Flood Flow Canal, Bhima LIS, Kalwakurthi LIS, Veligonda Project, Nettempadu LIS.

4 Projects namely Polaram Project (Indira Sagar Project), Dummugudem Project (Rajiv Sagar LIS), Yellampally (Sripada Sagar), Ichampally Projects are proposed to be taken up on River Godavari.

Subsequently some more projects are also taken up.

b) Yes, Sir

Initially due to resistance from the land holders to part with their lands, and for want of clearances from CWC, and other agencies, also because of litigation in Courts

and due to unprecedented cyclones and floods, the progress as scheduled could not be achieved. Designs are being finalized progressively.

c) Yes, Sir,

For the delay in achieving the progress as per milestones specified in the Agreement, liquidated damages will be levied and collected as specified in respective agreements. An amount of Rs. 1,90,78,005/- was imposed towards liquidated damages on M/s.Kirloskar Brothers, M/s NCC, M/s. HCC-KBL (JV) and M/s. KCCPL-IHP-BRC-PAICPL-KBL (JV)

d) 185 Agencies were paid advance for the packages entrusted to them in 32 Major Projects and 17 Medium Projects. The total amount of advance paid so far is Rs. 2003.37 Crores. The works of 32 Major Projects and 17 Medium Projects are in progress. So far an amount of Rs. 755.57 crores is recovered from the agencies out of mobilization advance of Rs. 2003.37 Crores.

e) The Government has been frequently reviewing the progress of works with reference to the specified Milestones. Steps have been taken to obtain required clearances from Government of India and for this purpose special representative of the rank of Cabinet Minister has been positioned at New Delhi to pursue the matter with Government of India Agencies and departments.

Some of the problems and hurdles encountered for the delay of this project are:.

1. Legal problems even at the time of giving oath.

2. Land acquisition. Even though there is compulsory acquisition, the Government has a right to acquire compulsorily. We are not using that. We are using consent and consent is taking little longer.

3. R&R.

4. Forest Problem.

5. Man power constraint: As you are well aware, the department has thousands of posts vacant and with the same manpower we are taking up Jala Yagnam in a big way.

6. Coordination with the Departments like National Highways, Railways and R&B.

7. Disputes regarding designs and agreement interpretations.

8. Inter-state issues.

9. Additional demands locally by the public as well as the representatives.

10. Requirement of importing specialized equipment like Boring Machines, Motors and Pumps.

These are some of the constraints, which are causing little delay. However, the projects are in full swing and as planned, we have been releasing water.
ఉ.9.20

శ్రీ జి. కిషన్‌రెడ్డి :- అధ్యక్షా, ఈ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా అన్ని కార్యక్రమాలను ప్రక్కన పెట్టి 'జల యజ్ఞం' కి సంబంధించి, సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకొందని చెప్పారు. నేను

అడిగిన ప్రశ్న జలయజ్ఞం క్రింద సాగునీటి ప్రాజేక్టులలో కొన్నిటి నిర్మాణాన్ని రెండు సంవత్సరాలలోపు కొన్ని ఇతర సాగునీటి ప్రాజెక్టులను ఐదు సంవత్సరాలలోపు పూర్తి చేయడమవుతుందని ప్రభుత్వం ప్రకటించిన విషయం వాస్తవమేనా, అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి? ఆయా ప్రాజెక్టుల పురోగతి ఏమిటి అని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల 8 నెలలు అయింది. మరో రెండు సంవత్సరాలే మిగిలి ఉంది. ఇంత వరకు మీరెన్ని ప్రాజెక్టులు పూర్తి చేశారు. 16 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామని అన్నారు. దాని తరువాత కుదించి 7.6 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారు. ఈ ప్రాజెక్టులను ఎప్పటి లోపు పూర్తి చేస్తారు. ఇంకా డిజైన్ పూర్తి కాలేదని అంటే, ఈ5 సంవత్సరాలలో సాగునీటి ప్రాజెక్టులు ఎప్పటిలోపు పూర్తి చేస్తారు. కొన్ని కంపెనీలు పని పూర్తి చేయలేదని అంగీకరించారు. మొత్తం కంపైనీల లిస్ట్ ఇచ్చారా. రెండు, మూడు కంపెనీలే లక్ష్యం పూర్తి చేయలేదా. అనేక కంపెనీల లిస్ట్‌లో ఉన్నట్లు తెలిసింది. ఇచ్చంపల్లి, శ్రీపాదసాగర్, దుమ్ముగూడెం, పోలవరం, ప్రాజెక్టులను ఏ విధంగా ఫైనాన్షియల్ టై అప్ చేయబోతున్నారు. క్లియరెన్సెస్ ఎట్లా తెచ్చుకొన్నారు. పత్రికల్లో వచ్చిన వార్తలు, ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న వార్తల ప్రకారం, ఈ ప్రాజెక్టులు మధ్యలో ఆగిపోయే ప్రమాదం ఉందని తెలుస్తోంది. మీరు నీటి విషయంలో సిన్సియర్ ఎఫర్ట్ ఎందుకు పెట్టడం లేదు. తెలంగాణాలో కరువు, అనావృష్టి పోవాలంటే ఇచ్చంపల్లి ప్రాజెక్టు కట్టడం ఎంతో ముఖ్యం. గోదావరికి ప్రతి సంవత్సరం వరదలు వస్తూన్నాయి. వందలు, వేల కోట్లాది రూపాయలు నష్టపోతున్నాము. ఈ గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలి. పోలవరం కంటే ముందుగా ఇచ్చంపల్లి ప్రాజెక్టుని కట్టాలి. ఇచ్చంపల్లి పూర్తి కాకుండానే పోలవరం కడుతున్నారు. పోలవరం ప్రాజెక్టు కాకముందే మీరు కాలువలు ఎందుకు కడుతున్నారని అడుగుతున్నాను. ఇచ్చం పల్లి ప్రాజెక్టు గురించి ఎందుకు ప్లాన్ చేయడం లేదు. ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుంది. పంటలకు నీరిచ్చే రోజు ఎప్పుడు వస్తుందో చెప్పాలి. ఎప్పటి లోపు ప్రాజెక్టు ఫైజ్‌గా నీరు ఇస్తారు. చెప్పాలని కోరుతున్నాను. ఇప్పటి వరకు ఎన్ని ఎకరాలకు సాగు నీరు అందించారు. ఎన్ని ప్రాజెక్టులు పూర్తి చేశారు. ఎప్పటి లోపు పూర్తి చేసి సాగునీరు అందిస్తారోతెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్య క్షా, గౌరవ సభ్యులు 'జల యజ్ఞం' ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని చేస్తున్న విషయం ప్రస్తావించారు. నేను నూటికి నూరుపాళ్లు అంగీకరిస్తున్నాను. మిగతా కార్యక్రమాలను ప్రక్కన పెట్టామన్నారు. మిగతా కార్యక్రమాలను ప్రక్కన పెట్టలేదు. గతంలో కంటే ఇప్పుడు, సంక్షేమాభివద్ధి, ఉపాధి కల్పన విషయంలో పెద్దఎత్తున కార్యక్రమాలు జరుగుతున్న విషయం మనవి చేస్తున్నాను. దానికి అదనంగా ఈఎనిమిది ప్రాజెక్టులో 18 ప్రాజెక్టులో ఏ మేరకు నీరు విడుదల చేశారనే విషయం తీసుకొంటే, 2004వ సంవత్సరంలో ఖరీఫ్‌లో 2,37,886వేల ఎకరాలకు, 2005వ సంవత్సరం ఖరీఫ్‌ల్పో 2,20,495లక్షల ఎకరాలు, ఈ సంవత్సరం వంశధారలో పదివేల ఎకరాలు, పుష్కర లో 20వేల ఎకరాలు, తాడిపూడిలో 20వేల ఎకరాలు, ఎ.ఎమ్.ఆర్.పి. ప్రాజెక్టులో 75వేలఎకరాలు, సోమశిలలో25వేల ఎకరాలు, తెలుగుగంగలో లక్షా 50వేలఎకరాలు, ఎస్.ఆర్.బి.సి. ఒక లక్ష ఎకరాలు, ఎస్.ఆర్.ఎస్.పి. 1లో20వేల ఎకరాలు ఎస్.ఆర్.ఎస్.పి. 2,లో 20వేల ఎకరాలకు, గురు రాఘవేంద్ర కర్నూలులో 3వేల ఎకరాలకు, పెద్దగెడ్డ లో వెయ్యి ఎకరాలు, జంఝావతి లో వెయ్యి ఎకరాలు, పెద్దేరు పది వేల ఎకరాలు, సూరంపాలెం 9950 ఎకరాలు, సద్ధవాగు 14వేల ఎకరాలకు మొత్తం 6,38,950 ఎకరాలకు ఈ డిసెంబరు నాటికి, కొన్నింటిలోఇప్పటికే విడుదుల చేశాము. కొన్నింటిలోకి ఈ నెల చివరలో నీరిచ్చే కార్యక్రమం రూపుదిద్దుకొంటొంది. దీనితోబాటు గుండ్లకమ్మ 10వేల ఎకరాలు, వెలిగల్లు 24 వేల ఎకరాలకు, ఇంతే కాకుండా మైనర్ ఇరిగేషన్ 65వేల ఎకరాలకు నీరు అందించడం జరుగుకతోంది. గౌరవ సభ్యులు క్లియరెన్స్ విషయం ప్రస్తావించారు. గతంలో ఎపుడూ లేని విధంగా పెద్దఎత్తున ఈ రెండున్నర

సంవత్సరాలలో అనుమతుల విషయంలో ప్రత్యేక విభాగాన్ని ఢిల్లీలో ఏర్పాటు చేయడమే కాకుండా, ఈ శాఖ తరఫున ఇదమిద్ధంగా క్లియరెన్సులు, ముఖ్యంగా అటవీ క్లియరెన్సులు, ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్సులు పెద్దఎత్తున కృషిచేసి తీసుకురావడం జరుగుతోంది. ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా తీసుకోనన్ని అనుమతులను ఈ రాష్ట్రం తీసుకొంది. ఈ ప్రక్రియ నిరంతరం సాగుతుంది. గౌరవ సభ్యులు పోలవరం, ఇచ్చంపల్లి గురించి ప్రస్తావించారు. ఇచ్చంపల్లి విషయంలో ఇది అంతరాష్ట్ర వివాదంతోకూడి ఉంది. అన్ని రాష్ట్రాల ఒప్పందం మేరకు దీన్ని చేపట్టాల్సి ఉంది. ఇందులో ముంపుకి సంబంధించిన విషయం గతంలో ఒక మెమోరండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌కి రాని అంశం, 120 అడుగులది 90 అడుగుల మేరకు తీసుకొని ఇతర రాష్ట్రాలతో సంప్రదిస్తున్న మట వాస్తవం. ఈ ప్రాజెక్టు ఇరురాష్ట్రాలకుసంబంధించింది కాబట్టి ఈ సమస్యపై ఒప్పందం కుదిరిన తరువాతనే తీసుకొనే అవకాశాలను పరిశీలిస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ (మేడ్చల్) :- అధ్యక్షా, దేవాదుల పరిస్థితిని ప్రస్థుతం వివరించాలని కోరుతున్నాను. రెండు సంవత్సరాల లోపు లక్ష25వేల ఎకరాలకు నీరు ఇస్తామని చెప్పారు. దీని లేటెస్ట్ పరిస్థితి ఏమిటి. మంత్రిగారు సమాధానం చెపుతూ, ఇచ్చంపల్లి ప్రాజక్టు విషయంలో అంతర్ రాష్ట్ర సమస్య ఉందని, దీని విషయంలో ఆలోచిస్తున్నామని చెప్పారు. అంతర్ రాష్ట్ర సమస్య లేకుండా ఎన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. పోల వరం ప్రాజెక్టుకి అంతర్ రాష్ట్ర సమస్య లేదా. అక్కడ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇచ్చం పల్లిని సైమల్టేనియస్‌గా చేపట్టాలని మా అందరి కోరిక. పోలవరంకి ఖర్చు చేస్తున్నారు. పనులు జరుగుతున్నాయి. ఇచ్చంపల్లి విషయంలోనే అంతర్ రాష్ట్ర సమస్య కనిపిస్తోందా. దీనిపై వివరించాలని కోరుతున్నాను.

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు) :- అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టులో ఉన్న అడ్డంకులు ఏమిటి. దీని అనుమతుల విషయం ఎంత వరకు వచ్చింది. దీని నిర్మణం ఎప్పటిలోపు చేస్తారు. మంత్రి గారు చెప్పాలి.

శ్రీ కె. లింగయ్య (నేరెళ్ల) :- అధ్యక్షా, ఎల్లంపల్లి ప్రాజెక్టు క్రింద నియోజకవర్గం ఉంది. నా నియోజకవర్గంతోబాటు సిద్ధిపేట, దొమ్మాట లు కూడా ఉన్నాయి. ఫేజ్ 2 క్రింద మంత్రి గారు టెండర్లు పిలిచారు. 2006 జనవరిలో ఇచ్చిన ఇప్పటి వరకు టెండర్లు పిలవలేదు.
ఉ.9.30

లక్షా, 20 వేల ఎకరాలకు అవసరం వున్నది. ప్రభుత్వం ఫేజ్ 2, ఫేజ్ 3 టెండర్సు తొందరగా పిలవాలని మీద ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, దేవాదుల మొదటి దశ సుమారు 47 కిలోమీటర్లు ఫారెస్టు ఏరియా ఉండడంవల్ల డిఫారెస్టేషన్‌నకు ఇబ్బందులు ఎదురైన నేపద్యంలోపల ఇది ఆలస్యం జరిగింది. వచ్చే జూన్ నాటికి ఈ ఫేజ్ 1 పూర్తి కావడంతోబాటు నీరు అందే అవకాశలు తప్పనిసరిగా ఉన్నాయి. పోలవరంకు ఇంటర్ స్టేట్ సమస్య లేదు, కేవలం సుప్రీం కోర్టు, సెంట్రల్ ఎంపవర్డు కమిటి అటవి పర్యావరణంకు సంబంధించి, వన్యప్రాణికి సంబంధించి అంశాల మీద పరిశీలన జరుగుతోంది. ఇది త్వరలోనే పరిష్కారం అయ్యే సూచనలు మాకు స్పష్టంగా కనబడుతున్నాయి. ఎందుకంటే సెంట్రల్ ఎంపవర్డు కమిటి ఆల్‌రెడి నివేదిక ఇచ్చింది, సుప్రీం కోర్టు తదుపరి హియరింగ్ జనవరి 12వ తేదీన ఫిక్స్ అయినది. ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ఇచ్చంపల్లి విషయంలో ఇప్పటివరకు కూడా రాష్ట్రాల మధ్య ఒప్పందాలు కుదరలేదు.ప్రత్యామ్నాయ డిజైన్సులో

కూడా ఒప్పందం కుదరలేదు. దాని గురించి రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఇతర రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతోంది. ఎల్లంపల్లి విషయంలో ఫేజ్ 2, ఫేజ్ 3 , టెండర్సు విషయం పరిశీలనలో వున్నది, త్వరలోనే తుది రూపం ఇస్తాము.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, వారు ఇచ్చిన ఎక్స్‌పెండించర్‌లో ఆర్ ఆర్ ప్యాకేజి గురించి చెప్పలేదు. ఒర్జినల్‌గా ప్రాజెక్టుకు సంబంధించిన కాస్టు చెప్పారు తప్ప, దానికి సంబంధించిన ల్యాండ్ ఎక్విజిషన్ కాని పునరావాస ఎక్స్‌పెండిచర్ కాని ఇందులో ఇవ్వలేదు. ప్రాజెక్టు కూడా సిమెంటుతో కట్టకట్టడం ఒకటే కాదు కదా, రిహ్యాబిలిటేషన్ ఈ రోజు ప్రధానమైన సమస్య దాని ఎక్స్‌పెండించర్ ఇవ్వలేదు. అదే విధంగా అనేకమైన ప్రాజెక్టులకు సరైనటువంటి అజమాయిషి లేని కారణంగా ఆ ప్రాజెక్టు పనులు నత్తనడక నడుస్తున్నాయి. ఈ రోజు నెట్టంపాడు, బీమా ఎత్తిపోతల పథకం, వెలుగొండ, కల్వకుర్తి, తాడిపూడి లిఫ్టు ఇరిగేషన్ పథకం కాని జిఎల్ఐఎస్ చెప్పారు,దీనికి ఎంతవరకు ఫారెస్టు క్లియరెన్సు ఇవ్వలేదు. భూసేకరణలో, పైపులైనింగ్‌లో జాప్యం జరుగుతావుంది. ఫ్లడ్ వర్క్సు పూర్తి కాలేదు. వచ్చే ఖరీఫ్‌కు నీరు ఇస్తామని చెప్పారు. నాకు అర్థం కావడం లేదు. సోమశిల ప్రాజెక్టుకు అటవి శాఖ ఇంతవరకు భూమి ఇవ్వలేదు, భూ సేకరణ సమస్య, ఈ రోజు ఒక్కొక ప్రాజెక్టుకు రకరకాల సమస్యలు ఉన్నాయి. మంత్రిగారు ఈ విషయంలో ఆలోచన చేసి ఈ ప్రాజెక్టుల డెవలప్‌మెంటు విషయంలో అఖిలపక్ష సమావేశం పెట్టి ప్రాజెక్టులు ఎంతవరకు వచ్చాయి, ఏ రకంగా భూసేకరణ జరుగుతున్నది. రిహ్యాబిలిటేషన్‌కు ఏమి చర్యలు తీసుకున్నారు . మంత్రిగారు సమావేశం ఏర్పాటు చేసి ఈ యొక్క ప్రాజెక్ట్సు డెవలప్‌మెంటు రెవ్యూ చేయడానికి అవకాశం వుంటే చేయాలని అవసరం అయితే ప్రభుత్వాన్ని ఆదేశించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, గోదావరి నదిలోని నికర జలాలు, వరద జలాలు పుష్కలంగా ఉన్నాయి. గోదావరి నదిలో నికర జలాలు, వరద జలాలు ఉన్న సందర్భంగా జలాలు కావాలనే కోరుతున్న ప్రాంతానికి ప్రప్రదంగా తెలంగాణా ప్రాంతానికి గోదావరి జలాలు తరలించాలి. గోదావరి జలాల ద్వారా వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలంటే ఇచ్చంపల్లి ప్రాజెక్టుపైన మొదటి నుంచి కూడా గత ప్రభుత్వాలు ఇప్పుడు ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుపైన చూపించిన శ్రద్ధ, మంత్రిగారు చెబుతున్నారు. ఇతర రాష్ట్రాలతోటి పోలవరం ప్రాజెక్టుకు సంప్రదింపులు జరిగినాయి, వారి అనుమతి లభించింది. ఎక్కడ లభించింది. ప్రక్కన ఉన్న ఒరిస్సా రాష్ట్రంతోటి పోలవరం అనుమతి ఎక్కడ దొరికింది. చత్తీస్‌ఘడ్ నుంచి దొరకలేదు,సుప్రీం కోర్టులో కేసులు నడుసున్నాయి మరి అలాంటి సందర్బంలో ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు, పోలవరం ప్రాజెక్టుకు, రెండు ప్రాజెక్టుల నిర్మాణం చేయడంలో ప్రభుత్వం ప్రత్యేకంగా చేసినటువంటి కృషి సమాన స్థాయిలో ఉన్నాదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు ఎక్స్‌పెండించర్ విషయంలో ల్యాండ్ ఎక్విజిషన్, ఆర్‌ఆర్‌కు సంబంధించిన విషయాలు స్పష్టంగా చెబితే బాగుండేది అన్నారు. ఈ స్టేట్‌మెంటు పూర్తి వివరాలతోబాటు టోటల్ ఎక్స్‌పెండిచర్ కాకుండా బ్రేకప్ ఎక్స్‌పెండిచర్ కూడా we will supply. అందరికి పంపిస్తాను. It is already there. I can pass it on to him and submit to the House also. There is no problem. I am very categorical in whatever I am saying. చెప్పిన తరువాత మీరు అడుగుతున్నారు చాలా సంతోషం ఏమి ప్రాబ్లమ్‌లేదు. ఈ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చివేస్తారు. ఈ ప్రశ్న స్పెసిఫిక్‌గా ఉన్నట్లయితే ఇంకా చాలా వివరాలు ఇచ్చేవాడిని ఏది ఏమైనా వివరాలు అందరి సభ్యులకు పంపిస్తాను . అజమాయిషి లేదు అనే దాంట్లో కూడా అట్లాగే సమీక్షలు జరపాలని విషయం కూడా ప్రస్తావించారు. For the

information of the Hon'ble Members, I am to inform that the Hon'ble Chief Minister is reviewing every month the progress of irrigation projects at Hyderabad and at times on fields visits also. ప్రాజెక్టు సైట్సు దగ్గర సమీక్షలు జరిపి ఎక్కడెక్కడ సమస్యలు పరిష్కారానికి దోహద పడుతున్నారు. సమస్యలు పరిష్కారం చేయగల్గుతున్నాము. అందుకే ఈ ప్రోగ్రెసివ్ ఈ మాదిరిగా వున్నది దానికి ఇదే కారణాలు. అవసరమైనప్పుడు ప్రతి అంశం మీ ద కూడా క్వాలిటి మీద, భూసేకరణ మీద కాని మా అధికారులు మేము కూడా టెలిఫోనిక్ కాన్ఫరెన్సు, వీడియో కాన్ఫరెన్సు ఫీల్డు విజిట్సు, తరువాత ఫీల్డు విజట్సు సమీక్షలో ఇవి అన్నీ చేస్తున్నాము. ముఖ్యమంత్రి స్థాయిలో కూడా ఈ సమీక్షలు జరుగుతున్నాయి. గౌరవ సభ్యులు దృష్టికి తీసుకొని వస్తున్నాను. విజయరామారావు గారు పోలవరం, ఇచ్చంపల్లి ప్రాజెక్టులను కంపేరు చేస్తూ మాట్లాడినారు. ఇచ్చంపల్లి విషయం తెలంగాణాకు సంబందించిన విషయం కాబట్టి పెండింగ్‌లో ఉన్నది అన్నట్లుగా, వాస్తవాలను ప్రక్కన పెట్టి మాట్లాడం మంచిది కాదు. 1980 లోనే పోలవరం ప్రాజెక్టు మీద బచావత్ అవార్డు ట్రిబునల్ అన్నీ రాష్ట్రాలు ఒప్పందం చేసుకున్నాయి ఈ రోజు సుప్రీం కోర్టులో ఉన్న అంశం రాష్ట్రానికి సంబంధించిన వన్యప్రాణి, అరణ్యానికి సంబంధించిన విషయం మాత్రమే వుంది. ఇది అనుమతులు విషయంలో మాత్రం వున్నది. పోలవరం డ్యామ్ విషయయంలో కాని ముంపు విషయంలో కాని ముంపుకు రావలసిన కాంపెన్‌జేషన్ విష్యంలోకాని అన్ని రాష్ట్రాల మధ్య బచావత్ అవార్డు ట్రిబునల్‌లోనే ఇది పేర్కొనబడింది ఉంది. దీనికి విరుద్ధంగా in contrast to this agreement, the same agreement is not there for Itchampally. అది అగ్రిమెంటుకు రాష్ట్రాలతోటి మాట్లాడడానికే కష్టమవుతున్న సందర్భంలో ఈ ప్రభుత్వం అనేక రాష్ట్రాలతో సంప్రదించే ప్రయత్నం చేస్తా వస్తుంది. We are in dialogue with them. We are hopeful that some conclusion will come shortly.
ఉ.9.40

MR. SPEAKER: Now Question No.6498, Minister for Revenue.

(INTERRUPTIONS)

No more on that. I am sorry. This is Question Hour. That is enough. You have to please cooperate with me. You cannot continue in this manner. I am requesting all of you. This is not proper. This will not be allowed now.

(INTERRUPTIONS)

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, 'ఎ' ప్రశ్నకు సమాధానం 'అవునండీ'……………..

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్ సర్. …………………….

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారూ, ఒక్క నిమిషం ఆగండి. ఇది క్వశ్చన్ అవర్. ప్రతి క్వశ్చన్ ఇంపార్టెంట్.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, …………………….(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఒక్క నిమిషం నేను చెప్పేది వినండి. This is Question Hour. Why do you go on interrupting even when the Chair speaks? These are minimum manners. ఛైర్‌నుండి మాట్లాడేప్పుడు మీరు వినాలండీ. కిషన్‌రెడ్డిగారూ, నేనేమి చెబుతున్నాను?

శ్రీ జి. కిషన్‌రెడ్డి:  నాకు మేనర్స్ ఉన్నాయి సర్.

మిస్టర్ స్పీకర్:  మీరు వినండి.  మీరేమి మాట్లాడుతున్నారు? Why do you enter into argument with the Chair? When I am trying to say  మీరు వినండి.  క్వశ్చన్ అవర్ నడిచే సమయంలో, మీరు వినాలి, ఇవన్నీ బేసిక్ కర్టెసీస్.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: కర్టెసీస్ నాకు తెలుసు సర్.

మిస్టర్ స్పీకర్:  మీరు వినాలి.  మీకు తెలుసు అంటున్నారు, మరలా ఈవిధంగా చేస్తున్నారు.  What is this? మీరు వినండి.  మీరు వినాలి కదా? You should listen to what the Chair says.  I am only facilitating. ఛైర్‌నుండి మాట్లాడేప్పుడు ఇంటరప్ట్ చేసేది ఎందుకు? I do'nt interfere with the subject. I only interfere when there is a need to see that the House gets into order.  అంతేతప్ప మీరు వేసే ప్రశ్నకు, సమాధానానికి; ఛైర్‌కు ఏమి సంబంధం ఉండదు.  మీరు అడిగినదానికి ప్రభుత్వం సమాధానం ఇస్తుంది.  ఒక రౌండ్ సప్లిమెంటరీస్, ఆ తరువాత రెండవ రౌండ్ సప్లిమెంటరీస్, ఆ తరువాత సబ్జక్ట్ క్లోజ్ అవుతుంది. This is the established Parliamentary practice.  That has been allowed. ఇప్పుడు మీరు చూడండి, 8.30 to 9.30 is the Question Hour.

శ్రీ జి. కిషన్‌రెడ్డి:  ఇది చాలా ఇంపార్టెంట్ సర్.

మిస్టర్ స్పీకర్:  అప్పుడప్పుడు ప్రశ్న ఇంపార్టెంట్ అనిపిస్తే, దానిపైన ఎక్కువ చర్చించాలి అనుకుంటే going by the importance that question can be converted into half an hour discussion.  ఈ ఆప్షన్స్ అన్నీ ఉన్నాయి.  రూల్స్ చాలా స్పష్టంగా ఉన్నాయి.  ప్రతి సబ్జక్ట్‌ను చర్చించటానికి అవకాశాలు ఉన్నాయి. I am not disputing it. But then we have to follow certain rules. ఒక క్వశ్చన్ గంటలు, గంటలు జరుగుతోందని మీరే అంటారు.  మొదటి ప్రశ్నకు ఇంత టైమ్ ఎందుకు పట్టిందని అంటారు.  ఈ లిమిటేషన్స్ అన్నీ ఉన్నాయి.  క్వశ్చన్ అవర్‌లో అరగంట, షార్ట్ డిస్కషన్‌లో అరగంట మాట్లాడతామంటే it is not possible. To the best of my ability I am trying to accommodate each one of you.

Vijayarama Rao Garu, do you want to protest?  You can register your protest.  In doing so, you have to be very brief. Let the protest also be brief.

డా. జి. విజయరామారావు:  స్పీకర్ సర్, జలయజ్ఞంలో భాగంగా రాష్ట్రప్రభుత్వం అనేక ప్రాజెక్ట్‌లపైన నిరంతరంగా సమావేశాలు జరిపిన ప్రభుత్వం ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై రాష్ట్రస్థాయిలో సమీక్ష జరపలేదు.  అదేవిధంగా ప్రక్కన ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడి ఈ ప్రాజెక్ట్‌కు అనుమతులు పొందేవిధంగా ప్రయత్నాలు చేయలేదు.  సమీక్షలు, సమావేశాలు జరపలేదు.  కేంద్రప్రభుత్వంనుండి ఈ ఇచ్చంపల్లి ప్రాజెక్ట్‌కు అనుమతి రాబట్టటంలో మొదటినుండి ఈ రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ఇచ్చంపల్లికి కార్యరూపం తెచ్చేందుకు ఏమాత్రం ప్రయత్నం చేయనందుకు నిరసనగా, తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన మేజర్ ప్రాజెక్ట్‌పైన మొదటినుండి రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు నిరసనగా టి.ఆర్.ఎస్. పక్షాన వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: స్పీకర్ సర్, మంత్రిగారు మాట్లాడుతూ ఇచ్చంపల్లిపై ఇప్పటివరకు ఎటువంటి పెద్ద చర్చా చేపట్టలేదని చెప్పారు. ఇచ్చంపల్లిపై మినిట్స్ ఉన్నాయి. 121 నుండి ఏవిధంగా దక్కించుకోవాలి, దక్కించుకున్న తరువాత ఏవిధంగా దానిని చేపట్టాలనే విషయాలపై అనేక సందర్భాలలో చర్చలు జరిగాయి. దానికి ఒక స్వరూపం రావటానికి అవకాశం ఉన్నప్పటికీ, ఈ ప్రభుత్వం పెద్దయెత్తున ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లపై డబ్బు ఖర్చుపెడుతున్నప్పటికీ కీలకమైన ఇచ్చంపల్లిని డెలిబరేట్‌గా పట్టించుకోకపోవటం, ఇంటర్‌స్టేట్ ప్రాబ్లమ్ ఉందనే కుంటిసాకుతో డిలే చేస్తున్నారు. ఆ ప్రాజెక్ట్ చేపట్టటానికి వారికి చిత్తశుద్ధి, సంకల్పం లేదు. ఆవిధంగా వివక్షతతో పనిచేస్తున్న ప్రభుత్వ వైఖరికి మేము తీవ్రంగా నిరసన తెలియచేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: ప్రాజెక్ట్‌లు ప్రాధాన్యతా క్రమంలో నిర్మాణం సాగాలని ముందునుండీ చెబుతున్నాము. వెనుకబడిన తెలంగాణాకు సంబంధించి గోదావరి నదిమీద నిర్మిస్తున్న ప్రాజెక్ట్‌లు ఇచ్చంపల్లి, దేవాదుల మొదలగు అన్ని ప్రాజెక్ట్‌లు నత్తనడకన నడుస్తున్నాయి. ప్రాజెక్ట్‌ల పేరుతో జలయజ్ఞం అవుతుందిగాని పనులు కావటంలేదు. నల్గొండ టన్నెల్‌కు సంబంధించిన పనులు మేము చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. దానిని స్వాగతించాము. డబ్బులు ఇచ్చారు. కాని పని మాత్రం వేగంగా సాగటంలేదు. కాగితాలమీద స్పీడప్ అవుతుందిగాని క్షేత్రస్థాయిలో కావటంలేదు. దుమ్ముగూడెంకు అత్యంత ప్రాధాన్యత ఉన్నది. దానిని కూడా ఏదో ఒక పద్ధతిలో, అక్కడో ఇక్కడో నాన్చివేసే కార్యక్రమం జరుగుతోంది. డబ్బు ఎంత ఖర్చవుతుందో, ప్రచారం ఏమేరకు సాగుతుందో ఆమేరకు పనులు మాత్రం సాగకపోవటం అత్యంత బాధాకరం. ప్రాజెక్ట్‌లలో పనులు తగినంతగా జరగకపోవటానికి నిరసనగా, ప్రభుత్వం ప్రాజెక్ట్‌లపై చేస్తున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా, ప్రభుత్వం ఇచ్చిన ఎమౌంట్‌కు తగువిధంగా ప్రాజెక్ట్‌లలో పనులు సాగకపోవటానికి నిరసనగా సి.పి.ఐ. (ఎమ్) పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సి.పి.ఐ. (ఎమ్) పార్టీకి చెందిన గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ చాడా వెంకటరెడ్డి: తెలంగాణా ప్రాజెక్ట్‌లు ప్రాధాన్యతా క్రమంలో నిర్మించాలని మా పార్టీ మొదటినుండి చెబుతూ వస్తున్నది. అంతర్రాష్ట్ర వివాదం అనే పేరుతో ఇచ్చంపల్లిపై కాలయాపన జరుపుతూ, నిర్లక్ష్యం వహిస్తూ వ స్తున్న మాట వాస్తవం. అలాగే దుమ్ముగూడెంకు సంబంధించి కూడా కొంత జాప్యం జరుగుతూ వస్తున్నది. ఈ మధ్య ముఖ్యమంత్రిగారు దానికి కూడా ఇమ్మీడియెట్‌గా టెండర్స్ పిలిచి చేస్తామని చెప్పారు. దేవాదుల చాలా ఆలస్యం అవుతోంది. ఇచ్చంపల్లి ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం తక్షణమే చేపట్టటంలేదు కాబట్టి మేము నిరసన వ్యక్తంచేస్తున్నాము.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, జలయజ్ఞం చేస్తున్నందుకు మా ముఖ్యమంత్రిగారిని, ఇరిగేషన్ మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఎందుకంటే పనులు జరుగుతున్నాయి. మీ కాన్‌స్టిట్యుయెన్సీ మరియు మా కాన్‌స్టిట్యుయెన్సీలకు సంబంధించిన విషయం. ఆర్.ఆర్. ప్యాకేజ్‌లో ప్రక్కన ఉన్న గ్రామాలు కూడా మెట్‌పల్లిలోకి వచ్చి పడిపోయాయి. గత 40 సంవత్సరాలనుండి డబ్బులు ఇవ్వలేదు. లోక్‌అదాలత్‌గాని మరొకటిగాని పెట్టి చేపిస్తామని చెప్పారు. డబ్బు ఇవ్వాలని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, అత్యంత విచారకరం, బాధాకరం. ఒక ప్రశ్న జలయజ్ఞం మొత్తంమీదవేసి ఒక్క ఇచ్చంపల్లి విషయంలో నిరసన వ్యక్తంచేయటం నాకు చాలా బాధాకరంగా ఉన్నది.

తెలంగాణామీద ప్రేమతో లేదా వెనుకబడిన ప్రాంతాలమీద ప్రేమతో ఈ ఒక్క ప్రాజెక్ట్ తీసుకోలేదనే నెపంతో ప్రొటెస్ట్ చేసి వెళ్లటం నిజంగా అత్యంత బాధాకరం. వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇచ్చి, వెనుకబడిన ప్రాంతాలలో దశాబ్దాలనుండి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్‌ల ఫైల్స్ దుమ్ము దులిపి అధికారంలోకి వచ్చిన మొదటి రోజునుండే ఇంత పెద్దయెత్తున పనులు చేస్తున్న నేపధ్యంలో ఒక ప్రాజెక్ట్ విషయంలో వాస్తవాలకు దూరంగా, వాస్తవాలను వక్రీకరించి, ఒప్పందంలో లేకున్నా ఉన్నదనే మిషతో ప్రభుత్వ చేస్తున్న కార్యక్రమాన్ని విమర్శించటం తగదని మనవిచేస్తున్నాను. ఈ అసెంబ్లీ ప్రొసీడింగ్స్ అందరూ చూస్తున్నారు. వారికి సరైన సమాచారం చేరేవిధంగా నేను రెండు విషయాలు చెబుతాను. తెలంగాణాలోని వెనుకబడిన ప్రాంతాలలో, మెట్ట ప్రాంతాలలో గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్, అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్, గత 20 సంవత్సరాలనుండి పెండింగ్‌లో ఉన్న ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్ట్, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ రెండవదశ, 20 సంవత్సరాలనుండి పూర్తికాని ఫ్లడ్ ఫ్లో కెనాల్‌ను ఈనాడు పూర్తిస్థాయిలో చేపడుతున్న విషయంగాని గమనించాలి. అదేవిధంగా వలస ప్రాంతాలకు నిలయమైన మహబూబ్‌నగర్ జిల్లాలో పునాదులకే పరిమితమైన 4 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, కోయిల్‌సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు టేకప్ చేయటం జరిగింది. ఖమ్మం జిల్లాలోని రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్‌ల టెండర్ ప్రక్రియ పూర్తవుతోంది. వచ్చే ఉగాదిలో పనులు ప్రారంభం అవుతాయి. ఎల్లంపల్లి మొదటిదశ, రెండవదశకు ఇప్పటికే టెండర్స్ పిలిచాము. అదేవిధంగా గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ ఫేజ్.2 కార్యక్రమం కూడా మొదలుపెట్టాము. గతంలో 30, 40 సంవత్సరాలనుండి పెండింగ్‌లో ఉన్నటువంటి సింగూర్ కెనాల్ సిస్టమ్ టేకప్ చేశాము.
ఉ.9.50

అధ్యక్షా, అట్లాగే మీ నియోజకవర్గంలోని చౌటుపల్లి హనుమంతరెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కాని, గొల్లవాగు కాని, రాలివాగు కాని, నీలువాయి కాని, కొమరంభీం కాని, పాలెంవాగు కాని, అట్లాగే కిన్నెరసాని పదివేల ఎకరాలకు గిరిజన ప్రాంతాలకు నీరిచ్చే కార్యక్రమం కాని పెద్దవాగు, నియర్ జగన్నాథపూర్ కాని ఈ కార్యక్రమాలన్నీ చేపడుతున్న విషయంపై మీ దృష్టి విస్మరించినట్లుగా ఉంది. ఇప్పటి వరకు 13,274 కోట్ల 75 లక్షల రూపాయలు ఈ పథకాలకు ఖర్చు అవుతుంటే రాష్ట్రంలో ఈ రెండున్నర సంవత్సరాలలో నవంబర్ నాటికి తెలంగాణా ప్రాంతంలో రు. 7788కోట్ల 53 లక్షలు ఖర్చు పెట్టి, మొత్తం ఖర్చులో 58.67 శాతం మేరకు నిధులు ఖర్చు పెట్టి పనులు పూర్తి చేసే దిశలో ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తూవుంటే ఇచ్చంపల్లి విషయంలో అవాస్తవాల్ని సభ ముందుంచి ప్రజలకు తప్పుడు సమాచారం చేరేవిధంగా ప్రభుత్వాన్ని చిత్రీకరించి విమర్శించటం నిజంగా చాలా బాధాకరం. ఇచ్చంపల్లి ప్రాజెక్టు విషయంలో మొదట 160 అడుగుల ఎత్తు అనుకున్న నేపథ్యంలో దాదాపు వేలాది ఎకరాల ఫారెస్ట్ ఏరియా మునుగుతున్న సందర్భంలో, రాష్ట్రాల ఒక ఒప్పందానికి రాని పరిస్థితుల్లో ఒక టెక్నికల్ కమిటి 95 అడుగుల మేరకు ప్రతిపాదిస్తే ఆ ప్రతిపాదన కూడా ఈరాష్ట్రాలు అంగీకరించని నేపథ్యంలో, చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఇన్ని ప్రాజెక్టులు చేపడుతున్న సందర్భంలో ఒక ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించకపోతే పోయారు గాని విమర్శించడం చాలా బాధాకరం .

MR. SPEAKER : Qu estion No. 72(6468) has been withdrawn.

## రిజిస్ట్రేషన్ చట్టానికి సవరణ

**ప్రశ్న నెం .73(6498)**

సర్వశ్రీ టి. దేవేందర్ గౌడ్, నాగం జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూలు), కె. హరీశ్వర్‌రెడ్డి (పరిగి), శ్రీమతి ఎ . ఉమామాధవరెడ్డి (భువనగిరి), వి. నరేందర్ రెడ్డి (మహబూబాబాద్), చాడ వెంకటరెడ్డి, జి. దేముడు(చింతపల్లి), పి. వెంకటరెడ్డి (మునుగోడు), షేక్ నాజర్‌వలీ (విజయవాడ పశ్చిమ), ఆర్. రవీంద్రకుమార్(దేవరకొండ), పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్), పి . వెంకట్రామయ్య(బందరు) – గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం ప్రాంతంలోని మంచాల మండలం, రాచకొండ గుట్టలలో భూగరిష్ట పరిమితి చట్టంలోని పరిమితులను ఉల్లంఘిస్తూ శ్రీ ఆకుల రాజయ్య మరి కొంతమంది వ్యక్తులు కలిసి కొన్ని నకిలీ కం పెనీలు తమ వ్యక్తుల పేర్ల మీద వేల ఎకరాల భూమిని కొనుగోలు చేసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఆ) నామమాత్రపు రేటుపై గిరిజనుల నుండి భూములను కొనుగోలు చేస్తూ అమలులో వున్న చట్టాలను ఉల్లంఘించిన సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయా?

ఇ) అయితే ఆ భూములను బాధితులకు తిరిగి అప్పగించడానికి ప్రభుత్వం ఏవేని చర్యలు తీసుకుంటున్నారా?

ఈ) భూములను అక్రమంగా కొనుగోలు చేసిన కంపెనీలు, వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఉ) తరచు జరుగుతున్న అక్రమాలను అరికట్టడానికి రిజిస్ట్రేషను చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నదా; అయితే, ఆ వివరాలేమిటి?

**రెవెన్యూ శాఖా మంత్రి(శ్రీ ధర్మాన ప్రసాదరావు)ః**

అ) అవునండీ

ఆ) విచారణకు ఆదేశించడమ్మైంది.

ఇ) విచారణ నివేదిక అందిన తర్వాత చట్ట ప్రకారం తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

ఈ ) విచారణలో వెల్లడైన విషయాలను ఆధారంగా చేసుకుని చర్య తీసుకోవడం జరుగుతుంది.

ఉ) లేదండీ

MR. SPEAKER : (Addressing Sri T. Devender Goud) Only single supplementary is allowed on this question. If you want to have a detailed discussion, then I will post it at some other time.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, మళ్లీ ఎప్పుడు అవకాశమొస్తుందో ఏమో కాని అప్పుడే మళ్లీ పోస్ట్ చేయించుకుంటాము.

మిస్టర్ స్పీకర్ః ఇందాక నేను అదే చెప్పాను క్వశ్చన్ లూజ్ అవుతారని...

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఇది రెండు జిల్లాలలో జరిగిన అవకతవకలకు సంబంధించిన సమస్య . అన్ని రాజకీయ పక్షాలం వెళ్లి చూశాం . ముఖ్యంగా గిరిజనులను మోసం చేసి పెద్ద ఎత్తున భూములను కొనుగోలు చేయడం జరిగింది. దానిపై గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన సందర్భం కూడా వుంది. మీరు ఒక కమిటీ వేశారని చెబుతున్నారు. అమాయకులైన ఆ గిరిజనులనుండి అతి తక్కువ ధరకు ఐదువేలు, పదివేల చొప్పున వాళ్ల చిన్నచిన్న అలవాట్లను ఆసరా చేసుకుని ఆ భూములను కొనుగోలు చేయడం కోసం ఇబ్బందులు పెట్టిన సందర్భాలున్నాయి. ఆవిధంగా జరిగిన మోసపూరిత రిజిస్ట్రేషన్స్‌ను నల్లిఫై చేయడానికి ఏదైనా ఆలోచన చేయాలని కోరుతున్నాం . ఇది నల్గొండ, రంగారెడ్డి జిల్లాలతో పాటు ఇతర జిల్లాలలో కూడా జరిగిం దా తెలుపుతూ ఆ జిల్లాలలో కూడా జరిగిన వివరాల గురించి కూడా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, రాజయ్యగారు జరిపిన లావాదేవీలు ప్రత్యేకంగా రెండు రకాలు . ఒకటి – Agreement of Sale cum GPA, రెండోది – పట్టాదారు నుంచి నేరుగా కొనుగోలు చేసిన రిజిస్టర్డ్ డీడ్స్ . జిపిఏ క్రింద ఇంత కాలం అతనిపై ఆరోపణలు వచ్చిన కాలం నుంచి ఇప్పటి వరకు దొరికిన రికార్డుల ప్రకారం టెంటేటివ్‌గా కొన్ని ఫిగర్స్ అరైవ్ అయ్యారు. దాంట్లో 3145 ఎకరాలు జిపిఏ క్రింద కొనుగోలు చేశారు. జిపిఏ తోనే 2987.30 ఎకరాల భూమి అమ్మేశారు. అతని చేతిలో ఇంకా జిపిఏ రూపేనా 157.10 ఎకరాల భూమి బ్యాలెన్స్ ఉంది. డైరెక్టుగా కొనుగోలు చేసింది 171.33 ఎకరాలు . అందులో 118 ఎకరాలు ఇప్పటికే అమ్మేశారు. 53.13 ఎకరాల భూమి ఇంకా బ్యాలెన్స్ వుంది. ఈ రెండు కలిపి టోటల్ ఎక్స్‌టెంట్ 3316 ఎకరాలు మొత్తం ట్రాన్‌జాక్షన్ చేసినట్లుగా ఉంది. అలాగే ఎక్స్‌టెండ్ సోల్డ్ చూస్తే 3116 ఎకరాలు . బ్యాలెన్స్ అతని దగ్గర వున్నది మొత్తం జీపిఏ మరియు డైరెక్ట్ కొనుగోలు చేసినది కలిపి 210 ఎకరాలున్నాయి. ఇంకా ఇతర జిల్లాలలో ఏమి ఉందనేది వెరిఫై చేయించడం జరుగుతున్నది. సిసిఎల్ఏ గారిని అన్ని డీటెయిల్స్‌తో నివేదిక ఇవ్వమని కోరడం జరిగింది. ఏయే చట్టాల అతిక్రమణ జరిగిందో అన్ని వివరాలను సేకరించి ఒక నివేదిక ఇవ్వమని సిఎం గారు ఆదేశించడం జరిగింది, అది ఇంకా కొనసాగుతోంది. మరిన్నీ డీటెయిల్స్‌తో నివేదిక వచ్చిన తర్వాత ఎన్ని చట్టాలను అతిక్ర మించడం జరిగింది, ఏ చట్టాలలో ఎటువంటి పనిష్మెంట్లు వున్నాయనే వివరాలతో ఒక డీటెయిల్డ్ నివేదిక తీసుకుని దానిపై తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, నాకు ఒక చిన్న క్లారిఫికేషన్ కావాలి. రంగారెడ్డి జిల్లా మరియు నల్గొండ జిల్లాలో ఇది జరిగింది. రెండు జిల్లాల్లో కలిపి చెప్పాలని ఒకటి, రెండోది – కొంతమంది గిరిజనులకు అతను అడ్వాన్స్‌గా కొంత డబ్బులు ఇచ్చి మరియు ఇతర డాక్యుమెంట్లు కూడా తీసుకున్నారు. కాబట్టి పోలీసులకు చెప్పి ఎవరివి వాళ్లకు డబ్బులు,డాక్యుమెంట్లు ఇప్పించాలని కోరుతున్నాను. దీనికి ఒక టైము బౌండ్ ప్రోగ్రాము పెట్టి చేయాలని కూడా కోరుతున్నాను. సిసిఎల్ఏ గారితో ఎంక్వైరీ చేయించాలంటే చాలా టైము పడుతుంది, ఎందుకంటే ఆయన సీనియర్ ఆఫీసర్, ఎన్నో పనులుంటాయి, ఆయన బిజీగా వుంటారు, ఆయనకు టైము దొరకాలి. మీరు ఏదో టైము బౌండ్ ప్రోగ్రాము పెట్టకపోతే కొన్ని రోజుల్లో దీన్ని మరచిపోతారు. వాళ్లు మళ్లీ వెళ్లి వాళ్ల నుంచి పొస్సెషన్ తీసుకోవడానికి ప్రయత్నం చేస్తారు. కాబట్టి టైము బౌండు ప్రోగ్రాము పెట్టండి, పాసుపుస్తకాలు, డాక్యుమెంట్స్ ఏవైతే తీసుకున్నారో వాటిని ఇప్పించే కార్యక్రమం చేయండి. కనీసం

పోలీసులకు చెబితే వాళ్లు బలవంతంగా తీసుకున్నారనే విషయం తెలుస్తుంది. కాబట్టి వారి డబ్బులు వారికి ఇప్పించే కార్యక్రమం చేయండి. ఇందులోనూ కొన్ని అసైన్డ్ భూములు కూడా వున్నాయి . ఆ క్లాసిఫికేషన్స్ ప్రకారం చట్టప్రకారం మీరు వెంటనే చర్యలు మొదలుపెట్టాలని కోరుతున్నాను. టైము బౌండ్ ప్రోగ్రాము పెట్టి ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ.10.00

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, ఒక్క రంగారెడ్డి జిల్లానే కాదు, నల్గొండ మరియు మెదక్ పరిసరాలలో ఇలాంటి యాక్టివిటీ ఎక్కడెక్కడ జరిగిందో పత్రికలలో వచ్చిన ప్రాథమిక సమాచారం ప్రకారం ఇతను భూములకు సంబంధించి జీపిఏ తీసుకోవడం, వాటిని పెద్దపెద్ద ఇండస్ట్రీస్ వారికి కట్టబెట్టడం జరిగిందని ప్రాథమికంగా ఆరోపణలు వచ్చాయి. పత్రికలలో చూసిన వెంటనే దీని మీద ముఖ్యమంత్రిగారు ఎంక్వైరీ ఆదేశించడం జరిగింది. మిగతా జిల్లాలలో కూడా సమాచారం సేకరించే ప్రయత్నం జరుగుతోంది. కొంతమంది నుంచి బలత్కారంగా భూములను తీసుకున్నాడనే విషయాన్ని గౌరవ సభ్యులు ఇప్పుడు మా దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత బాధితులను, బయటి ప్రజానీకానికి నేను ఈ శాసనసభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను, వారంతా సంబంధిత పోలీసు స్టేషన్‌లో, రెవెన్యూ అధికారులకు కంప్లెయింట్ ఇవ్వమని కోరుతున్నాను. తగిన చర్యలు తీసుకోమని వారందరినీ ఆదేశించడం జరిగింది. టైము తెలియజేయాలని సభ్యులు కోరారు . సీనియర్ అధికారులతో మాట్లాడి, సిన్సియర్‌గా చేయడానికి వారికి కావలసిన సమయాన్ని తీసుకుని చేయించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది.

శ్రీ చాడా వెంకటరెడ్డి ః అధ్యక్షా, మేము ప్రొటెస్ట్ చేస్తున్నాం . ఈ ఆకుల రాజయ్య అనే అతను 3316 ఎకరాలను కొన్నట్లుగా మంత్రిగారే తమ నోటి నుంచి చెప్పారు. ఇంతకంటే ఎక్కువే భూముల లావాదేవీలు అతను చేసినట్లుగా మాకు సమాచారం ఉంది. ఇతను పేదలు, గిరిజనులు, బలహీన వర్గాల నోళ్లు గొట్టి భూగరిష్ట పరిమితికి లోబడివుండని భూములను, అసైన్డ్ భూములను కొన్న పరిస్థితి వుంది. మంత్రిగారి జవాబు ఎలా వుందంటే, మేము ఆలోచిస్తాం, చూస్తాం, చేస్తాం అన్నట్లుగా వుంది. సీరియస్‌నెస్ కనబడడం లేదు. ఈ లావాదేవీలలో కోట్ల రూపాయలు నష్టపోతున్న పరిస్థితి వుంది. ఆయన చాలా మందిని, పార్టీలలోని పెద్దపెద్ద వ్యక్తులను మేనేజ్ చేస్తున్న పరిస్థితి వుంది. ప్రభుత్వం ఈ విషయంపై తీవ్రంగా ఆలోచించే పరిస్థితి కనబడడం లేదు. ప్రభుత్వం తక్షణమే ఈ విషయంపై చర్యలు తీసుకోవాలి, లేని పక్షంలో మేము ఆందోళన చేయవలసి వస్తుంది . ప్రభుత్వం ఇప్పుడు సరైన రీతిలో స్పందించనందుకు మా పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాం .

(సిపిఐ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

## చెత్తను ఇంధనంగా మార్చుట

ప్రశ్న నెం.74(6381)

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట) – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) చెత్తను, ఇంధనంగా మార్చడానికి, యూనిట్లను నెలకొల్పుకునేందుకు చర్యలు తీసుకోవలసిందిగా మున్సిపాలిటీలను ప్రోత్సహించాలని ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకున్న విషయం వాస్తవ మేనా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

ఇ) చెత్తను ఇంధనంగా మార్చే యూనిట్లను నెలకొల్పడానికి కొన్ని మున్సిల్ ప్రాంతాలలో కొన్ని ప్రైవేటు కంపెనీలు ముందుకొచ్చిన విషయం వాస్తవమేనా?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు):**

అ) అవునండీ

ఆ) మున్సిపల్ ఘన వ్యర్థ పదార్థాలతో మున్సిపల్ ఘన వ్యర్థ పదార్థాల ప్రాసెసింగ్ ప్లాంట్లను, విద్యుత్ ప్రాజెక్టులను నెలకొల్పడానికి 5.7.2005 తేదీ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి(జె1) శాఖ ఎంఎస్ నెం .655 జీ.ఓ.లో ప్రభుత్వం సమగ్ర మార్గదర్శక సూత్రాలను వ్యూహాలను జారీ చేసింది.

ఇ) అవునండీ . 23 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఈ శాఖ పిలుపుకు ఆసక్తి వ్యక్తపరిచారు.

శ్రీ ఎస్. ఉదయభాను ః అధ్యక్షా, నగరాలలో, పట్టణాలలో జనాభా రోజురోజుకు పెరిగిపోతోంది. సమస్యలు కూడా బాగా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఈ పారిశుద్ధ్య సమస్య నగరాలలో పెద్ద సమస్యగా వుంది. రోడ్లపై వుండే చెత్తను, ఇళ్లలోంచి తీసుకొచ్చి డస్ట్‌బిన్‌లలో వేసే చెత్తను ఎప్పటికపుడు తొలగించి ఒక ఆరోగ్యకరమైన , కాలుష్య రహితమైన వాతావరణాన్ని కల్పించే బాధ్యత మున్సిపాలిటీలదే. తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏవిధంగానైతే అందరూ ఆత్రుత పడుతుంటారో అదే విధంగా స్థానిక పంచాయితీలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు చెత్తను తొలగించడంలో శ్రద్ధ చూపించాలి, అయితే ఈ విషయంలో కొంత విఫల మవడం జరిగింది. పట్టణాలలో వ్యర్థ పదార్థాలు, చెత్త కుళ్లిపోయి దాని నుంచి సల్ఫర్‌డైఆక్సైడ్, నైట్రోజన్ మోనాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, హైడ్రో కార్బన్స్ వంటి తదితర ప్రమాదకరమైన గ్యాసులు వెలువడి సమ్యలు ఉత్పన్నమవుతున్న మాట వాస్తవం . ఈ వ్యర్థ పదార్థాలను, చెత్తను తొలగించడానికి స్థానిక సంస్థలకు సంవత్సరానికి రూ. 300 కోట్లు ఖర్చు అవుతున్నట్లు అంచనా వుంది. కార్పోరేషన్స్, మున్సిపాలిటీలు, పెద్దపెద్ద పంచాయతీలు ఈ చెత్త, వ్యర్థ పదార్థాల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చుని, అదే విధంగా 11325 టన్నుల కంపోస్ట్ ఎరువును తయారుచేయవచ్చనే అంచనా కూడా వుంది. రూ. 300 కోట్ల పెట్టుబడి పెట్టి ఈ చెత్త, వ్యర్థ పదార్థాల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సంస్థలను మనం ప్రోత్సహిస్తే రాష్ట్రానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. చెత్త, వ్యర్థ పదార్థాలను తొలగించడంలో జరుగుతున్న జాప్యం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడి అది అనారోగ్య పరిస్థితులకు కారణమవుతోంది. కాబట్టి ఎప్పటికపుడు ఈ చెత్తను, వ్యర్థ పదార్థాలను తొలగించ

డంపై దృష్టి సారించి దీనికి ఒక ప్రత్యేకమైన, ఒక సమగ్రమైన వ్యర్థపదార్థాల యాజమాన్య పద్ధతులను అనుసరించాలి.

రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాలలో చెత్త, వ్యర్థ పదార్థాల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు ప్రభుత్వం ఏమైనా కృషి చేస్తోందా? చెత్త, వ్యర్థ పదార్థాల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు ఎన్ని సంస్థలు ఇప్పటి వరకు ముందుకు వచ్చాయి ? ఎన్నింటికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది? ఎప్పటి నుంచి పనులు ప్రారంభిస్తారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ప్రస్తుతం మున్సిపాలిటీలకు సంబంధించి ప్రభుత్వం వేస్ట్ మేనేజ్‌మెంటు ప్రణాళికను ఏమైనా ఆమోదించిందా? విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతోబాటు చెత్త, వ్యర్థ పదార్థాల నుపయోగించి గ్యాస్, వెర్మి కంపోస్ట్‌ల తయారీని ఏమైన చేపట్టబోతున్నారా? నగరాలలో, పట్టణాలలో ఇళ్ల నుంచి చెత్తను బయటకు తీసుకరావడానికి ప్లాస్టిక్ బకెట్లు గాని, డబ్బాలు గాని ఏర్పాటుచేస్తున్నారా? సూర్యాపేట మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శంగా తీసుకున్నారు. చెత్తను ఇళ్ల నుంచి బయటకు తీసుకరావడానికి ప్లాస్టిక్ బకెట్స్ గాని డబ్బాలు గాని ఏర్పాటు చేస్తే, వాటి ద్వారా బయటకు తీసుకొచ్చి తర్వాత రిక్షాలు లేదా ఇతర వాహనాల ద్వారా వెలుపలికి తరలించడం సులువవుతుంది. సూర్యాపేట మున్సిపాలిటీలో దీన్ని అమలు చేస్తే దేశ వ్యాప్తంగా ఎంతో మంచి పేరు వచ్చింది. చెత్త, వ్యర్థ పదార్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే సంస్థలను రాష్ట్రంలో అన్ని నగరాలు, పట్టణాలలో ఏర్పాటు చేయడానికి ప్రత్యేకమైన పథకం అమలు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఉదయభానుగారు వ్యక్తపరచిన విషయాలన్నీ కూడా ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి, అవి అమలవుతున్నాయి కూడా . ఈ గార్బేజ్ కలెక్షన్ ఇంటింటి నుంచీ ప్రతి మున్సిపాలిటీలో చేయడానికి కావలసిన పరికరాలు సప్లై చేసి, దాన్ని రాత్రి వుంచి ప్రొద్దున లిఫ్ట్ చేయడానికి కొన్ని వెహికిల్స్ ఏర్పాటు చేసి, దాన్ని వేరే డంపింగ్ సెంటరులో వదలేయడం జరుగుతోంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, సూర్యాపేటలో మొదటిసారిగా ఆవిధంగా జరిగింది. అక్కడ సక్సెస్‌ఫుల్‌గా జరిగింది కాబట్టి దాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలుపరచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రమంతటా ఆవిధంగా అమలు పరుస్తున్నాం . ఇప్పటికే ఈ కార్యక్రమం 60 నుంచి 70 శాతం ఈ కార్యక్రమం అమలవుతోంది. ఈ సంవత్సరం ఆఖరునాటికి దీన్ని నూటికి నూరు శాతం అమలు పరచాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ వ్యర్థ పదార్థాలను మూడు రకాలుగా విభజించడం జరిగింది. ఒకటి – విద్యుత్పుత్తికి, రెండు – కంపోస్ట్ ఎరువుల తయారీకి, మూడు – ఈ రెండింటికీ పనికి రాని పదార్థాలను తీసుకెళ్లి మున్సిపాలిటీలో వున్న లో లైయింగ్ ఏరియాలో పూడ్చి మెరక వేయడానికి ఏర్పాట్లు జరిగాయి. చెత్త, వ్యర్థపదార్థాల నుంచి విద్యుచ్ఛక్తి, కంపోస్ట్ ఎరువులను తయారు చేయడానికి ఆసక్తి వున్న వారు రావాలని మా శాఖ వారు అడిగినపుడు దాదాపు 23 మంది అర్జీలు పెట్టి మేము తప్పకుండా ఉత్పత్తి చేస్తాం, అవకాశం ఇవ్వమని అడిగారు. దీనికి సంబంధించి రెండు కమిటీలు వేయడం జరిగింది. ఒకటి – టెక్నికల్ కమిటి , రెండు – స్టేట్ లెవెల్ కమిటి . ఈ రెండు కమిటీలవాళ్లు క్షుణ్ణంగా పరిశీలన చేస్తున్నారు . వారు పరిశీలన చేసి నిర్ణయం చేసిన తర్వాత కొన్ని చోట్ల కొంత మందికి ఈ పవర్ ప్లాంట్లను కూడా ఇవ్వడం జరిగింది.

ఉ.10.10

విజయవాడ, షాద్‌నగర్‌లలో ఇంకా కొన్ని చోట్ల తయారు చేస్తున్నారు. ఈ మూడు కాకుండా ఇంకా ఎక్కువగా 23 మంది ముందుకు వచ్చారు. వాటిని పరిశీలన చేసి గైడ్‌లైన్స్ ప్రకారం ఉంటే వారికి తప్పకుండా అనుమతి ఇస్తాము. వారు చెప్పిన వాటిని పరిశీలన చేసి పరిష్కారం చేయడానికి చూస్తున్నాము.

## సభా కార్యక్రమము

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): కిషన్‌రెడ్డిగారికి, మీకు జరిగిన సంభాషణ మూలంగా కిషన్‌రెడ్డిగారు తన శాసనసభ్యత్వానికి రాజీనామా చేశారని స్క్రోలింగ్ వస్తుంది. ఇది మంచి పద్ధతి కాదు. మన సాంప్రదాయాలకు సరైంది కాదు. మ్యానర్సు లేదు అనే దానికి నొచ్చుకొని అనే భావనతో రాజీనామా చేసినట్టు స్క్రోలింగ్ వస్తుంది. దానికి సంబంధించి తమకు ఇన్ఫర్మేషన్ ఉంటే హౌస్‌కు తెలియపరచాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మ్యానర్స్ లేదనేది కిషన్‌రెడ్డిగారికి కాదు. నా అబ్జర్వేషన్ ఏమిటంటే, స్పీకర్ మాట్లాడేటప్పుడు హౌస్‌కు కన్వే చేస్తూ ఉంటారు, కాబట్టి మధ్యలో ఇంటర్‌ఫియర్ కావద్దు, మినిమమ్ మ్యానర్స్, మినిమమ్ కర్టసీ అనే ఉద్దేశ్యముతో చెప్పడం జరిగింది. కిషన్‌రెడ్డిగారిని పర్సనల్‌గా అన్నారని భావిస్తే అది వారికి కాదు. అది ఎంటైర్ హౌస్‌కు వర్తిస్తుంది. రూల్సులో కూడా స్పష్టంగా ఉంది. స్పీకర్ మాట్లాడే సమయంలో the Member should not speak. మీరు మాట్లాడే సమయంలో కూడా స్పీకర్ ఇంటర్‌వీన్ అయితే మీరు ఆగి స్పీకర్ ఏమి చెబుతున్నారో విని తరువాత మరల మీ అభిప్రాయం చెప్పవచ్చు. అదే విషయాన్ని చెప్పాను. దీనిలో కిషన్ రెడ్డిగారిని పర్సనల్‌గా అన్న ఉద్దేశ్యము కాదు. ఇది సాంప్రదాయం . Apart from that there is rule provision also, which makes it very clear that when the Speaker is speaking, the Member should not intervene. స్పీకర్ మాట్లాడే సమయంలో మినిమమ్ మ్యానర్స్ పాటించే విషయంలో మీకు ఏమైనా అభ్యంతరం ఉందా?

శ్రీ వై. రామకృష్ణుడు: ఇక్కడ అబ్జక్షన్ ఉందా, లేదా అనేది క్వశ్చన్ కాదు. There is a difference between the manners and courtesy. ఎందుచేతంటే ఒక మెంబర్ ఒక మాట ఉపయోగించినప్పుడు హర్ట్ అయిన సందర్భంలో రాజీనామాకు పూనుకోవడం , దాని మీద స్క్రోలింగ్ రావడం ఇంపార్టెంట్. ఇది హౌస్ అందరికీ సంబంధించిన విషయం . అది కరెక్ట్ కాదు. తమరు సీరియస్‌గా తీసుకోవాలి. హౌస్ కూడా సీరియస్‌గా తీసుకోవాలి. ఛైర్ కూడా మెంబర్స్‌కు గౌరవం ఇవ్వాలి. నేను రూల్సుకు, సాంప్రదాయాలకు వ్యతిరేకంగా మాట్లాడాలని అనడం లేదు. రూల్సుకు, సాంప్రదాయాలకు అనుగుణంగా ఉండాలని అనుకునే వారిలో నేనూ ఒకడిని. ఈ రోజు జరిగిన సంఘటనలో ఆయన ఆ విధంగా అర్థం చేసుకొని, మ్యానర్స్ లేదన్నారనే భావనతో రాజీనామా ఇవ్వడం జరిగింది. అది స్క్రోలింగ్ వస్తుంది. మెంబర్సుకు అప్పీల్ చేయవలసిన అవసరం ఉంది. తమరు కూడా నిజంగా ఆయనను ఉద్దేశించి అంటే తమరు కూడా అప్పీల్ చేయవలసిన సందర్భం ఉందని తమ దృష్టికి తెస్తున్నాను. దానిని అప్పీల్ చేయవలసిన అవసరం ఉంది. ఒక మెంబర్ ఆ విధంగా ఫీల్ అయితే , ఆ విధమైన చర్యకు పాల్పడకుండా ఉండవలసిన బాధ్యత మనందరిపైన ఉంది. మ్యానర్స్ అనేది కొంచెం హార్డ్‌గా ఉంది. అందువల్ల అతను హర్ట్ అయ్యాడు. అందువల్ల ఈ చర్యకు పూనుకోవడం జరిగింది. కేవలం ఆ ఉద్దేశ్యముతో అనలేదని తమరైనా చెప్పాలి. ఈ హౌస్ అయినా చెప్పవలసిన బాధ్యత ఉంది. అది నా విజ్ఞప్తి.

MR. SPEAKER: That is enough Ramakrishnudu Garu. This matter pertains to the chair. The Hon'ble Member felt hurt over certain remarks made frome the chair. The chair has very categorically clarified that the intention was not meant for him. It was a direction or it was an observation made to the House that when the Speaker speaks, the Member should listen to what the Speaker says. Apart from that there is rule provision about the minimum manners and minimum courtesy and the rules are vey specific about it. My intention is not to hurt the Hon'ble Member. It is the message given to the House. If he has hurt, I will talk to him and I will sort it out.

(Interruptions from Sri Y. Ramakrishnudu)

I have set the record straight. This is the matter pertaining to the chair. That is enough. Now, we are in question hour and let us continue with the agenda.

శ్రీ కె. రోశయ్యః మామూలుగా వారు స్క్రోలింగ్ చూసి దాని ఆధారంగా క్వశ్చన్ అవర్ జరుగుతున్నప్పుడు మధ్యలో రెయిజ్ చేసి హౌస్ డిస్కస్ చేయాలని అనడం, అనుభవజ్ఞులైన స్పీకర్‌గా పనిచేసిన రామకృష్ణుడుగారికి ఉచితమేనా? రాజీనామా చేయడానికి ఉద్యుక్తులైతే ఆయన స్పీకర్‌గారికి ఇవ్వడం, స్పీకర్‌గారితో పర్సనల్‌గా మాట్లాడడం జరుగుతుంది. నేను కాని మరొకరు కాని రాజీనామా చేస్తే ఒక పద్ధతి ఉంది. స్పీకరుగారికి పర్సనల్‌గా ఇవ్వాలి. కేంద్రంలో చేస్తున్నట్టే ఇక్కడా చేస్తున్నారు. ఎందుకు చేస్తున్నావు వద్దు అని నచ్చచెప్పే ప్రయత్నం చేస్తారు. లేదంటే కొన్ని సంధర్భాలలో ఆమోదిస్తారు. స్క్రోలింగ్ ఆధారంగా మాత్రమే చూసి మీరు ఇక్కడ సభలో చర్చ చేయడం, ఈ పద్ధతి బాగలేదంటే మీకు కష్టం కలిగితే ఎలా? స్పీకరుగారు మీకు కాని, ఎవరికి అయినా కాని నాకు అలాంటి రాజీనామా వచ్చిందని చెప్పారా? ఏ రూలు ప్రకారం చర్చ జరిగినా ఇప్పుడు ప్రొసీడింగ్సును ప్రక్కన పెట్టి అతనికి అప్పీల్ చేయాలంటే ఎలా? అటువంటి అభిప్రాయం తప్పు. పద్ధతి ప్రకారంగా స్పీకర్‌గారికి ఇవ్వాలి. అచ్చన్నాయుడుకు కాని, యనమలగారికి కాని రాజీనామా వచ్చిందని అంటే మాకు తెలియకుండా వారికి చెప్పారా? ఇదేమి పద్ధతి? క్వశ్చన్ అవర్ జరుగుతుంటే can he not wait? బహుశా ఇచ్చి ఉంటే మీ దృష్టికి వస్తే తగువు నిర్ణయం చేసే ముందు ఇప్పుడు నేను చెప్పిన మాటలు చెప్పవచ్చు. సభా కార్యక్రమాలు అయినప్పుడు లెటజ్ మేక్ యాన్ అప్పీల్ అని అనడం మంచి పద్ధతి కాదు. రామకృష్ణుడుగారులాంటి అనుభవజ్ఞులైనవారు ఇటువంటి సాంప్రదాయం పెట్టకూడదు.

మిస్టర్ స్పీకర్ః నేను ఏమి చెబుతున్నాను. ఈ ఇష్యూ అంతా ఎందుకు వచ్చింది? స్పీకరుగారు మాట్లాడే సమయంలో ఇంటర్‌వీన్ కావద్దు. ఇంటరప్ట్ చేయవద్దు.

(Interruptions)

I have made it very clear. This matter is closed now. There is nothing to worry. The Members do get emotional, Members could be hurt, which I am not disputing. But I have set the record straight and we will leave it here. I will talk to Kishan Reddy Garu and sort it out.

ఉ. 10.20

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

### ప్రత్యేక ఆర్థిక జోన్ల ఏర్పాటు

ప్రశ్న నెం.75(6528)

Sarvasri / Smt. P. Keshav (Uravakonda), Yanamala Ramakrishnudu, T. Devender Goud, N. Amaranatha Reddy (Punganoor), L. Lalitha Kumari(Palamanair), K. Atchannaidu (Harichandrapuram), G. Kishan Reddy, Chada Venkat Reddy, G. Demudu, P. Venkat Reddy, Shaik Nasar Vali, R. Ravindra Kumar, P. Venkateswarlu, M.A. Gafoor(Kurnool), Nomula Narsimhaiah, T. Veerabhadram (Khammam), Paturu Ramaiah(Nidumolu), Sunnam Rajaiah (Bhadrachalam), J. Ranga Reddy (Miryalaguda), K. Venkatanarasaiah (Madhira), K. Lakshmana Murthy (Nagoor), M. Narsimha (Ibrahimpatnam) - Will the Minister for Tourism, Sugar, Major Industries, Commerce and Export Promotion be pleased to state:

a) The number of Special Economic Zones for which permission has been accorded for establishing under the Government and Private Sector or with private participation in the State, the details of the firms for which permission has been accorded to establish Special Economic Zones in the State;

b) The details of the agreement pertaining to the establishment of those Special Economic Zones;

c) The details of modalities framed for the purpose of land acquisition for Special Economic Zones;

d) Whether the Government has taken any decision not to allocate the agriculture lands for commercial purposes; and

e) Whether there is any proposal with the Government, to give permission to some more Special Economic Zones; if so, the details thereof;

**MINISTER FOR TOURISM (DR. J. GEETHA REDDY):**

a) Permission has been accorded by the Government of India for a total number of 54 Special Economic Zones in Andhra Pradesh, so far. The details are placed on the table of the House.

b) Agreements were entered into with private sector developers by different Government Departments. Details are placed on the table of the House.

c) Acquisition of Patta land, wherever necessary, is being done in terms of the Land Acquisition Act. Further, in most of the cases the method for Consent Award is being followed.

d) Care is taken to avoid acquisition of wet lands, as far as possible.

e) The following three new proposals are under consideration for approval of SEZ status:

1) IT/ITES SEZ at Madikonda, in Warangal District;
2) Aerospace SEZ at Nadargul in R.R. District;
3) Parry Infrastructure Company Pvt. Ltd.
(Food Processing SEZ at Kakinada)

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, ఎస్.ఇ.జెడ్‌ల మీద దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. సోనియా గాంధీ గారు మాట్లాడినప్పటి నుండి కూడా దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వ సూచనలను కాని కేంద్రప్రభుత్వం నియమించినటువంటి స్వామినాధన్ కమిటీ సూచనలను గాని లేక రాష్ట్రంలో ఉన్నటువంటి రైతు ప్రయోజనాలను పట్టించుకోకుండా, ఏక పక్షంగా ఎస్.ఇ.జెడ్‌ల ఏర్పాటుకు అనుమతుల నిమిత్తం ప్రతిపాదనలు పంపించింది. స్వామినాధన్ కమిటీ చాలా తీవ్రంగా తప్పు పట్టింది. రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఇప్పటికే ఆహారధాన్యాల కొరత చాలా తీవ్రంగా ఉందని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ప్రధానంగా దక్షిణ భారతదేశం కోసం అరవై లక్షల టన్నుల గోధుమలను దిగుమతి చేసుకున్నామని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. అవి టూటికార్న్ పోర్టు ద్వారా ఆస్ట్రేలియా నుండి దిగుమతి చేసుకున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ యోగ్యమైన భూములను ఎస్.ఇ.జెడ్‌లకు కేటాయించడం అమానుషం, దారుణమని అంటున్నాను. వ్యవసాయ భూములను కేటాయించమని మిత్రులు చెబుతున్నారు. "Care is taken to avoid acquisition of wet lands, as far as possible." సోనియా గాంధీ గారు వ్యవసాయ భూములను సేకరించొద్దని అన్నారు. మంత్రి గారి సమాధానంలో సాధ్యమైనంత మేరకు మాగాణి భూములను సేకరించకుండా ఉండడానికి ప్రయత్నిస్తున్నామని అంటున్నారు. వారి సమాధానంలో వారి ఆలోచనాసరళి ఏ రకంగా ఉందనేది స్పష్టంగా తెలుస్తుంది. రైతు ప్రయోజనాలకు విరుద్ధంగా ఈ ఎస్.ఇ.జెడ్లది జరుగుతుందనేది మనకు స్పష్టంగా అర్థం అవుతుంది. ఈ ఎస్.ఇ.జెడ్ల ఏర్పాటు వివిధ రాష్ట్రాలలో, వివిధ దేశాలలో జరుగుతుంది. చైనాలో కూడా జరుగుతుంది. నిరుపయోగమైన భూములను మాత్రమే ఎస్.ఇ.జెడ్లకు సేకరించాలని నిబంధన ఉంది. వాటి మీద శాశ్వతమైన ఓనర్‌షిప్ లేదు. ఇటువంటి నిబంధనలను రాష్ట్రప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని చెబుతున్నాను. ఈరోజు మన రాష్ట్రానికి వచ్చేసరికి, మనం ఏమి చేస్తున్నామంటే ప్రభుత్వ భూములను కేటాయిస్తూ మళ్లీ ఎస్.ఇ.జెడ్లు ఇస్తున్నారు. ప్యూర్‌గా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోడానికి ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులకు సేకరించి ఇవ్వడం సరైన చర్చ కాదు. హర్యానాలో రిలయన్స్ సంస్థ ఇరవై వేల ఎకరాలు కావాలన్నప్పుడు, మీరు కావాలంటే రైతుల నుండి కొనుక్కోండి మేము అనుమతులిస్తామని ప్రభుత్వం చెప్పింది. వెస్ట్‌బెంగాల్‌లో ఏమి జరుగుతుందో మనం చూసాము. కార్ల ఫ్యాక్టరీకి ఆ రోజు 9 లక్షలో, 10 లక్షలో కాంపెన్సేషన్ అన్నప్పుడు పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతుంతో ఒక్కసారి గుర్తుచేసుకుందాము. పేదలకు చెందినటువంటి భూములను సేకరించారు. ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించారు. ఇందులో ప్రధానంగా ఇందూ టెక్ జోన్ ప్రైవేట్ లిమిటెడ్‌కి, బ్రాహ్మణి ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌కి, అయిదు వందల ఎకరాలు ప్రైవేట్ భూములను కేటాయించిన విషయం వాస్తవమేనా? దానిని ఎంత మొత్తానికి కేటాయించారు, అందులో ఎంత మొత్తం ఎస్.ఇ.జెడ్‌లకు పంపించారు, మిగిలిన భూమిని ఏరకంగా సద్వినియోపరచుకోవాలనుకుంటున్నారు, ఎందుకు మొత్తం భూమిని పెట్టడం లేదో వీటన్నిటికీ ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

అధ్యక్షా, ఈ రోజు ఇవన్నీ కూడా రియల్ ఎస్టేట్ సంస్థలు అయిపోయి అందులో హోటల్స్, కమర్షియల్ కాంప్లెక్సులు, ఎంటర్‌టెయిన్‌మెంట్ కాంప్లెక్సులు, రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ వస్తున్నాయి. ఈరోజు పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలని అంటున్నాము. నష్టమేమో రైతులకు జరుగుతుంది., బడా కాంట్రాక్టర్లకు లాభం జరుగుతుంది. ప్రభుత్వం ఇచ్చిన నోట్ చూస్తే 33,666.5 ఎకరాలను ఈరోజు ఈ ఎస్.ఇ.జెడ్ల కోసం సేకరిస్తున్నట్లు ఉంది. ఇందులో ప్రభుత్వ భూమి ఎంత, రైతుల వద్ద సేకరించిన భూమి ఎంత, అందులో వ్యవసాయ యోగ్యమైన భూమి ఎంత, వ్యవసాయ యోగ్యం కాని భూమి ఎంత అందులో చిన్న, సన్నకారు రైతులు ఎంత మంది ఉన్నారు, దళితులు ఎంత మంది ఉన్నారు, వారికి కేటాయించినవలసిన అసైన్డ్ ల్యాండ్స్

వివరాలు ఇందులో సేకరించారా, వాటి వివరాలు ఏమిటి, పరిహారం ఏ రకంగా ఇస్తున్నారు అనే విషయాలు మంత్రి గారు స్పష్టం చెయ్యాలి. వెట్ ల్యాండ్స్ సేకరించడంలేదు అంటున్నారు. ఒక వైపు జలయజ్ఞం పేరుతో మనం పెద్ద ఎత్తున ప్రాజెక్టులను చేపట్టాము. చిలకలూరిపేట శాసనసభ్యులు కూడా ఇక్కడే ఉన్నారు. తిమ్మాపూరం గ్రామం దగ్గర రెండు లిఫ్ట్ ఇరిగేషన్లు ఉన్నాయి. రెండు లిఫ్ట్ ఇరిగేషన్లకు నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఈ మధ్యనే ప్రభుత్వం చేపట్టింది. రెండు పంటలు అక్కడ రైతులు తీసుకుంటున్నారు. అక్కడ అందరూ ఎకరం, రెండు ఎకరాలు ఉన్న రైతులే సార్. అక్కడ ఈరోజు ఎస్.ఇ.జెడ్ల పేరుతో భూసేకరణ జరుగుతుంది. ఆ స్థానిక ఎం.ఎల్.ఏ ముఖ్యమంత్రి గారిని కలిసినట్లు, వద్దు అని వారు చెప్పినట్లు మనం స్పష్టంగా పేపర్లో చూశాము. అట్లాగే నందిగామ దగ్గర 1600 ఎకరాలను సేకరిస్తున్నారు, రైతులకు ప్రచారం చేస్తున్నదేమో ఎస్.ఇ.జెడ్లకని చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి పేరులో ఎస్.ఇ.జెడ్ కంచికచర్ల వద్ద కనిపించడం లేదు. వ్యవసాయ భూమిని ప్రభుత్వం ఖర్చుపెట్టి మూడు సంవత్సరాలు కాగానే దానిని మళ్లీ నిరుపయోగం చేసే పరిస్థితికి తెస్తున్నారు. అదే విధంగా ఫ్యాబ్ సిటీ పరిస్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.

డా.జె. గీతారెడ్డి: అధ్యక్షా, టి.డి.పి సభ్యులు కేశవ్ గారు చాలా డౌట్స్ని లేవనెత్తారు. Basically, I understand that the Hon'ble Member wanted to know the details about the extent of Government land, the extent of wet land and the extent of dry land. వెట్ ల్యాండ్స్ ఎంత, డ్రై ల్యాండ్స్ ఎంత అని అన్నారు. టోటల్ గవర్నమెంట్ ఎస్.ఇ.జెడ్ల కొరకు I would like to say that fifty four SEZs' have been granted to the State, out of which there are only eleven Government SEZs. గవర్నమెంట్ ఎస్.ఇ.జెడ్లకు 13,639 ఎకరాలు ఇవ్వడం జరిగింది. అందులో 27 శాతం గవర్నమెంట్ ల్యాండ్ ఉంది. అంటే 3680 ఎకరాలు. డ్రై ల్యాండ్ అది 67 శాతం, 9000 ఎకరాలు ఉంది. వారి భయం అంతా వెట్ ల్యాండ్స్ పైన ఉంది సార్. ఆరు శాతమే వెట్ ల్యాండ్స్ తీసుకోవడం జరిగింది. టోటల్లో 930 ఎకరాలు మేము ఇవ్వడం జరిగింది. కాబట్టి ఇలాంటి అపోహలు, సందేహాలు అనవసరమని, అన్సబ్స్టాన్షియేటెడ్ అని వారికి తెలియజేస్తున్నాను. సోనియా గాంధి గారి విషయం వారు లేవనెత్తారు. వారు వెట్ ల్యాండ్స్ వద్దన్నారు. As far as possible we are not touching the wet lands. అక్కడ కూడా కన్సెంట్ అవార్డ్ వాడుతున్నారు. ఫార్మర్స్తో కలిసి కలెక్టర్స్ లెవల్లో ప్రజాప్రతినిధి కాని We are taking Consent Award under the provisions of Land Acquisition Act. అలాంటిది సాటిస్ఫై చేసాకే వాటిని తీసుకుంటాము గాని we are not forcing anybody to give their lands. నేను ఒకటి కోట్ చెయ్యదలచుకున్నాను. ఇది స్టేట్ గవర్నమెంట్ది కాదు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాలసి. The SEZ Act was passed in the year 2005. అది వారికి తెలుసు. ఇంకొక విషయం వారికి తెలియజెయ్యాలి. 2001-02లో టి.డి.పి గవర్నమెంట్ ఉన్నప్పుడు విశాఖపట్నంలో ఎస్.ఇ.జెడ్ల కొరకు వారు అడగడం జరిగింది.

ఉ.10-30

చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వంలో వారు కూడా ఎస్ఈజడ్ల గురించి లేఖలు రాశారు. Asking for SEZ to be given in Visakhapatnam. విశాఖపట్నంలో దాదాపు 10 వేల ఎకరాలు ఫార్మా సిటీ కూడా అప్పుడే మొదలైంది. ప్రత్యేక ఆర్థిక మండళ్ల గురించి అప్పుడే మొదలుపెట్టారు. రహేజావారికి కూడా వంద ఎకరాల భూమి ఇచ్చారు. without taking any cost. వారిని మేం తప్పు పట్టడంలేదు. అభివృద్ధి చేయాలనే, కావాలనే వారు కూడా వేశారు. I just want to point out at this stage.... ఐటీ సెక్టారుకు వారెంత ఇంపార్టెన్స్ ఇచ్చారో మేం కూడా అలాగే ఇస్తున్నాం . టోటల్గా మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్ను తెలుగు

దేశం ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఈ రంగం అభివృద్ధి సాధించలేదు. వారు చైనా తరహా విధానాన్ని కోట్ చేశారు. మన దేశం 1980లో మన ఎగుమతులు, ఎఫ్‌డీఐలు ఇరవై బిలియన్ డాలర్లు ఉంటే ఇప్పుడు అనగా ఇరవై ఐదు సంవత్సరాల తర్వాత మన ఎగుమతులు 100 బిలియను డాలర్లుంటే చైనా వారి ఎగుమతులు 600 బిలియన్ డాలర్లకు చేరాయంటే వారి దగ్గర మాన్యుఫాక్చరింగ్ సెక్టార్ ఎంత బాగా అభివృద్ధి చెందిందో మనము తెలుసుకోవాలి. మనకన్నా 600 శాతం ఎక్కువ వృద్ధి సాధించింది ఎంతో మంచి అవకాశాలను మనం పోగొట్టుకున్నాం . భారత ప్రభుత్వం ఇదంతా గమనించి నిరుద్యోగం పోవాలంటే ఎస్‌ఈజడ్‌లను ప్రోత్సహించాలని నిర్ణయించింది. అంతరాయాలు లేకుండా నేను కొన్ని విషయాలు చెప్పడానికి అవకాశమివ్వాలని కోరుతున్నాను. Today there is a study which says that SEZs. ఉపాధి కల్పన విషయంలో 2010 వరకు 15 లక్షల మిందికి ఉపాధికల్పన కలుగుజేయడం జరుగుతుంది. the mean average age of Indian today is only 25. Young India. ఇప్పుడు భారతదేశంలో 500 మిలియన్ల యువకులు ఇరవై ఐదు సంవత్సరాలలోపు ఉన్నారు. వీరిలో చాలామంది అన్‌స్కిల్డ్, సెమీస్కిల్డ్. నిరుద్యోగ యువకులు చాలా మంది ఉన్నారు. వారికి ఉపాధి దండిగా కల్పించడం జరుగుతుంది. కేంద్రమంత్రి కమలనాథ్‌గారు ఈ విషయాన్ని గుర్తుచేయడం జరిగింది. ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయి? ఈ రోజు ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే అడిడాస్ కంపెనీ ముప్పైవేల మందికి ఉపాధి కల్పిస్తున్నారు. విశాఖపట్నంలో టెక్స్‌టైల్ పార్క్ 60 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నారు. అలాగే ఎన్నెన్నో సంస్థలున్నాయి. అవన్నీ కలిపి దాదాపు లక్షన్నర ప్రొజెక్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ తక్కువ సమయంలో రాబోతుంది. నిరుద్యోగ సమస్య మనం రూపుమాపాలనుకుంటున్నాం . అలాంటప్పుడు దీనిని అడ్డుకోవడం మంచిది కాదని సవినయంగా మనవిచేస్తున్నాను. చంద్రబాబునాయుడుగారు ఐటీ తెచ్చారు. మంచి ఉద్దేశంతో తెచ్చి ఉంటారు. కానీ దానివలన ఎవరికి లాభం కలిగింది. బాగా చదువుకున్న యువకులకే లాభం కలిగింది. కానీ, అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, సెమీ లిటరేట్స్, నిరక్షరాస్యులను వారు మరచిపోయారు. వారు చేసినప్పుడు తప్పు కాదు గానీ, మేం చేసినది తప్పుపట్టడం మంచిదికాదు. విమర్శకోసమే విమర్శ చేయడం మంచిది కాదు. ఇది మంచి తరుణం . ఈ రోజు ఆసియా దేశాలలో చైనా, థాయిలాండ్, జపాన్ కానీ ఈ దిశగా పయనిస్తుండగా మనం కూడా మ్యాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్స్‌ను ప్రోత్సహించాలని చెప్పడం జరిగింది. మన దేంలో మొత్తం 237 ఎస్‌ఈజడ్‌లు వస్తే, ఆంధ్రప్రదేశ్ 54 ఎస్‌ఈజడ్‌లు వస్తే, పశ్చిమ బెంగాల్‌లో 21, మహారాష్ట్రలో 75 వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో 32,000 ఇందుకోసం తీసుకోవడం జరిగింది. ప్రక్కన్ను చిన్న రాష్ట్రమైన హర్యానాలో 46 ఎస్‌ఈజడ్‌లు వచ్చాయి. వారు అక్కడ లక్షకు పైగా ఎకరాలు సేకరించారు. ప్రక్క రాష్ట్రాలను కూడా చూడండి. ఒక్క మన రాష్ట్రాన్నే కాదు. అలాగే మహారాష్ట్రలో 72,000 ఎకరాలకు పైగా సేకరించడం జరిగింది. ఇవి బయటి దేశాలు కాదు కదా, మన దేశంలోనివే. అలాగే తమిళనాడు, ఉత్తరప్రదేశ్, కర్ణాటకతో సహా అన్ని రాష్ట్రాలు సేకరిస్తున్నాయి. మనం రాబోయే తరాలకు న్యాయం చేయాలి. ఉపాధి కల్పన చేయాలి. We are answerable to our younger generation. వారికి ఉపాధికల్పన కలుగజేయకుండా, నిరుద్యోగులుగా వారిని వదిలామంటే మనలను మన సమాజం క్షమించదు. కాబట్టి తప్పనిసరిగా ఈ రోజు సెమీ స్కిల్డ్, అన్‌స్కిల్డ్, ఇల్లిటరేట్స్, సెమీ ఇల్లిటరేట్స్ అందరినీ కాపాడడంకోసం ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు తీసుకుంటున్న చర్యల గురించి వారిని అభినందించాలి. వారు అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్‌ఈజడ్‌లను ఏర్పాటుచేయడం జరిగింది. ప్రత్యేక ఆర్థిక మండళ్లు వస్తే ప్రైవేట్‌వారు ఎంతో మంది ముందుకు వస్తారు. ఇప్పటివరకు 11 మంది ముందుకు వచ్చారు. Out of 54, only 11 are Government; the rest are private. ప్రైవేట్‌వారు ముందుకు వచ్చినప్పుడు మనం వద్దని ఎందుకు అంటాం . రైతులకు న్యాయం చేసుకుంటూ consent award ద్వారా వారిని మేం సంతృప్తిపరుస్తున్నాం . అలాగే ఫార్మాసిటీకోసం

విశాఖపట్నం జిల్లాలో కొన్ని గ్రామాలను తీసుకోవడం జరిగింది. పునరావాస ప్యాకేజీల వివరాలు కావాలంటే this is a very vast subject. If they want, we can have a Debate or they can come to my Chambers. We can discuss. This is a very very important issue. This is a burning issue today. ప్రతిచోటా, అందరికీ పునరావాసం కల్పించడం జరుగుతుంది. ఫ్యాబ్ సిటీ గురించి చెబుతున్నాం . ఫ్యాబ్‌సిటీలో సెమీ కండక్టర్ ఉత్పత్తి జరగాలని, దానికి కూడా కొన్ని ఎకరాలు కేటాయించడం జరిగింది. అందులో సెమ్ ఇండియా వారు పునాదిరాయి వేయడం కూడా జరిగింది. అక్కడ ఆరు ఫ్యాబ్స్ రావచ్చు. ఒకే ఏరియాలో అన్నీ రావచ్చు. It is an area where at one place there are multi product SEZs., single product SEZs and Port based SEZs. మన దగ్గర ఓడరేవులను కూడా పెంచవలసిన అవసరముంది. Now we are getting some new ports like Krishnapatnam and Gangavaram. ఎస్‌ఈజడ్‌లకోసం వ్యవసాయ పొలాలను తీసుకున్నామన ఒక అపోహ ఉంది. I would like to suggest the Member through you to correct that misconception. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 650 లక్షల ఎకరాలుంది. అందులో మూడు వందల లక్షల ఎకరాలు వ్యవసాయ భూమి. అంటే ఇప్పుడు ప్రతిపాదిస్తున్న అన్ని ఎస్‌ఈజడ్‌లకు సేకరిస్తున్న భూమి 32,000 ఎకరాలు. శాతంలో చూసుకుంటే ఒక్క శాతం కూడా ఉండదు. .00 వస్తుంది. ఇఅలాంటప్పుడు మనం సేకరిస్తున్న మొత్తం భూమిలో ఒక్క శాతం కన్నా తక్కువే. మూడు వందల లక్షల ఎకరాలలో 32,000 ఎకరాలు చాలా తక్కువ. Development has to be there.మ్యాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్స్‌ను మనం డెవలప్ చేయాల్సిన ఇఅవసరముంది. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం అభివృద్ధి దిశలో పోతూ, అభివృద్ధిని కాంక్షిస్తుంది. అలాంటప్పుడు వారికి ఇంకొక అపోహ కూడా ఉంది. అదేమంటే రియల్ ఎస్టేట్స్‌కు భూములు అమ్మేస్తున్నారని. ప్రైవేట్ డెవలపర్స్‌కు, రియల్ ఎస్టేట్స్‌కు ఇస్తున్నారని అంటున్నారు. అది కూడా కరెక్టు కాదు. ఆ విషయం ఎస్‌ఈజడ్ చట్టంలోనే ఉంది. Land cannot be sold. వారు ఆ ల్యాండ్‌ను అమ్మలేరు. వారికి లీజుకు మాత్రమే ఇస్తున్నాం . వారు అమ్మడం జరగదు. ఈ ప్రత్యేక ఆర్థిక మండళ్లలో పాఠశాలలు, కళాశాలలు, ఆరోగ్య కేంద్రాలు, వినోద కేంద్రాలు, చిన్న పిల్లలకు ఆట స్థలాలు అన్నీ సెల్ఫ్ సఫిషియంట్, సెల్ఫ్ సస్టైన్డ్ టౌన్‌షిప్స్‌గా ఉండాలి. అందులో ప్రాసెసింగ్ ఏరియా, నాన్ ప్రాసెసింగ్ ఏరియా అని ఉంటుంది. That is also according to the Government of India norms. అందుకే వారికి ఇక్కడ భూమి కేటాయిస్తున్నాం .

ఉ 10.40

ఎక్కడైతే వారు వచ్చి వర్క్ చేస్తారో ఆ వర్కింగ్ ఏరియాలో they have to work అని ఉంటుంది. ఆ వర్కింగ్ ఏరియాలో అన్ని విధాల సౌకర్యాలు క్రియేట్ చేయవలసిన అవసరం ఉంటుంది. ఇంతకు ముందు కూడా ఉంది. మన దగ్గర BHEL had a township. We know that. SEZ పాలసీ రాకముందే ఇక్కడ ఆంధ్ర రాష్ట్రంలో ఎన్ని లేవు. BHEL, IDPL, Ordnance Factory ఇవన్నీ కూడా ఆరోజు కూడా టౌన్‌షిప్స్ పెట్టారు. వారి దగ్గర వర్క్ చేసే వారికి అన్ని సౌకర్యాలు క్రియేట్ చేశారు. నేను ఒకసారి భోపాల్ గ్యాస్ ట్రాజడీ గురించి గుర్తు చేస్తున్నాను. It is relevant today. భోపాల్‌లో గ్యాస్ ట్రాజడీ జరిగినప్పుడు అక్కడ స్థానికంగా సౌకర్యాలు లేని మూలాన చాలా పెద్ద ట్రాజడీ జరిగింది. స్కిల్డ్, అన్‌స్కిల్డ్ లేబర్ అక్కడికక్కడ ఎవైలబిలిటీగా ఉండి ఉంటే అన్ని విధాలుగా వారి పిల్లలు కానీ, వారి ఆరోగ్య పరంగా కానీ ఫిట్‌నెస్ కూడా అన్ని విధాలుగా చేసుకునే అవకాశం ఉంది. రైతుల నుంచి మాకు ఏమీ సమస్య లేదు. మాకు అపోజిషన్ లీడర్ నుంచే చాలా సమస్యలు ఉన్నాయి. రైతులు సంతోషంగా ఉన్నారు. ఎందుకంటే వారు ఎలా చెబితే అలాగే జరుగుతుంది రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వంలో. Consent award అంటే అర్థం ఏమిటి సర్? వారు ఏమైనా స్పెసిఫిక్‌గా అడగదలచుకుంటే అడగవచ్చు ఎక్కడెక్కడ జరిగినా. Today we have given the best

package. ఈ దేశం అంతా మెచ్చుకుంటోంది. అనవసరంగా ఇలాంటి క్రిటిసిజమ్‌కు పోతే మాత్రం ప్రజలు మెచ్చుకోరు. రానున్న తరాలకు వచ్చే అవకాశాలను వారికి ఉపాధి కలగకుండా మీరు మోకాలడ్డవద్దని చెబుతున్నాను.

(అంతరాయం)

MR. SPEAKER: This is a very wide ranging question.

శ్రీ పి. కేశవ్:- Thank you Sir. మొదట ప్రశ్న నేను అడిగాను అని గుర్తుపెట్టుకుని మళ్లీ నాకు అవకాశం ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:- కేశవ్ గారూ మీకు అనుమానాలు ఎందుకు వస్తాయి? ప్రశ్న మీరు అడిగారు అన్నది నేను ఎలా మర్చిపోతాను?

శ్రీ పి. కేశవ్:- సర్. మీరు మావైపు చూడడం కూడా మానేసి మంత్రి గారు చెప్పేది చాలా admiring గా విన్నారు. కాకపోతే నేను అడిగిన ప్రశ్న ఏమిటి? వారు ఇచ్చిన సమాధానం ఏమిటి? SEZ లో రైతులకు జరిగిన నష్టాలు, కష్టాలు, బాధలు, యాజిటేషన్స్ గురించి నేను మాట్లాడాను. మేము SEZ ల గురించి ఏమైనా వ్యతిరేకించామా? SEZ లు రావాలని కోరుకున్నాము. ఆ విధానంలో మేము కూడా భాగం పంచుకుంటున్నాము. అయితే మేము ఏమి చెప్పాము? చైనా మొత్తం కూడా 16 SEZ లు ఉన్నాయి. 16 కూడా వ్యవసాయానికి నిరుపయోగంగా భూములు ఉన్నాయి. వారు తెచ్చిన విదేశీ పెట్టుబడులు 4 లక్షల 50 వేల కోట్ల డాలర్ల కు ఈ రోజు 54 SEZ లు ఇచ్చాము. ఎన్ని SEZ లు ప్రారంభం అయ్యాయి? ఎన్ని FDI లు వచ్చాయి? అది చెప్పి ఉంటే బాగుండేది. నేను మళ్లీ రిపీట్ చేస్తాను. 33,666 ఎకరాలలో ప్రభుత్వ భూమి ఎంత? బ్రాహ్మణీ ఇన్‌ఫోటెక్ కు కానీ, హిందూటెక్ కు కానీ ఇచ్చిన ప్రభుత్వ భూమి ఎంత? ఏ ధరకు ఇచ్చారు? మేడమ్ మీరు నాకు చెప్పలేదు. ఇప్పుడే మీకు సమాచారం వచ్చి ఉంటుంది. మాకు ఉన్న సమాచారం ప్రకారం రెండిటికీ 500 ఎకరాలు ఇచ్చారు. వారు SEZ మాత్రం కేవలం 150 ఎకరాలు మాత్రం అప్లయ్ చేశారు. ఇది రియల్ ఎస్టేట్ వ్యాపారం కాదా? నేను అడిగిన ప్రశ్న ఏమిటి? DKT భూములు ఎన్ని ఉన్నాయి? దళితులకు చెందిన భూములు ఎన్ని ఉన్నాయి? ఎసైన్డ్ ల్యాండ్స్ ఎన్ని సేకరించారు? రైతుల నుంచి సమస్య లేదు అంటున్నారు. పరిహారం చెల్లించే దానిలో చిలకలూరిపేటలో రైతులు యాజిటేషన్ చేస్తే సమస్య లేదా? నందిగామలో 20 రోజులు రాస్తా రోకో నేషనల్ హైవే మీద చేస్తే సమస్య లేదా సర్? ఏమి చెబుతున్నారు సర్? మత్స్యకారులు యాజిటేషన్ చేస్తున్నారు. సమస్య క్రియేట్ చేస్తున్నారు. కనిపించడం లేదా? ప్రతిపక్షం నుంచీ సమస్య అంటున్నారు. వీరు అన్న మాటలకు బాధపడాలి సర్. కాకినాడలో ఏమి జరుగుతోంది? శాసనసభ్యులను, మాజీ శాసనసభ్యులను తరిమిన సందర్భాలు ఉన్నాయి. రైతుల నుంచీ సమస్యలు లేవు. ప్రతిపక్షం నుంచీ సమస్యలని చెబుతున్నారు. మా వ్యవసాయ శాఖ మంత్రిగారు ఇంటర్‌ఫియర్ కావాలి. 9 వేల ఎకరాలు డ్రై ల్యాండ్స్ అంటున్నారు. డ్రై ల్యాండ్స్ అంటే వ్యవసాయ యోగ్యమైన భూములు కాదని మంత్రిగారి అభిప్రాయమా? ఈ రాష్ట్రంలో డ్రై ల్యాండ్సే ఎక్కువ ఉన్నాయి అన్న విషయాన్ని మర్చిపోవద్దు.

మిస్టర్ స్పీకర్:- మంత్రి గారు చెబుతారు. ప్లీజ్ కంప్లీట్ నౌ.

శ్రీ పి. కేశవ్:- మీరు బ్రాహ్మణి ఇన్‌ఫోటెక్ గురించి స్పష్టమైన సమాధానం ఇవ్వండి. హిందూ టెక్ జోన్ గురించి స్పష్టమైన సమాధానం ఇవ్వండి. APIIC సేకరించిన భూములకు సంబంధించి వివరించండి. ఎన్ని ప్రారంభం అయ్యాయి? ఎన్ని వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయో స్పష్టంగా చెప్పండి. SEZ లలో consent award అంటున్నారు. What is the consent award? ఈ చేతితో నోటీసు ఇస్తారు. నీవు ఈ ధరలకు ఇవ్వకపోతే సేకరిస్తాము అంటారు. ఇదేమి consent award? హర్యానా ఏమి చెప్పింది? హర్యానా ప్రభుత్వం రైతుల నుంచి consent తీసుకుని కొనుగోలు చేశామని చెప్పింది.

(అంతరాయం)

మేము ఒక్కటే అడుగుతున్నాము. SEZ లు కన్సెంట్ అవార్డ్ పేరుతో రైతులను మోసం చేయవద్దు. కాంపెన్సేషన్ ప్యాకేజీ సరిగా లేదు. రైతులు ఏదైతే నష్టపోతున్నారో ఆ రైతులకు SEZ ల ద్వారా వచ్చే ఆదాయం నుంచి వాటా కల్పించడానికి సరైన చర్యలు తీసుకోవాలి. రెండవది. ఈ రోజు ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్థానికులకు రావాలి. మీరు రియల్ ఎస్టేట్ కాదు అన్నారు. హోటల్స్ రియల్ ఎస్టేట్ లోకి రావా? కమర్షియల్ కాంప్లెక్స్‌లు రియల్ ఎస్టేట్‌లోకి రావా? లేవు అని చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- చెబుతారు. మినిస్టర్ గారూ, anything more you want to add ?

శ్రీమతి జె. గీతారెడ్డి:- సర్. వారు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పడం జరిగింది. ఎందుకో చెప్పలేదు అంటున్నారు. మళ్లీ ఒకసారి గుర్తు చేస్తున్నాను. వినేటప్పుడు సరిగా వినరు సార్ వీళ్లు. వాళ్లు అడిగేటప్పుడు అడుగుతారు. నేను చెప్పడం జరిగింది. గవర్నమెంట్ ల్యాండ్ ఇందులో 13639 ఎకరాలు ఇచ్చామని చెప్పాను. అందులో 25 శాతం గవర్నమెంట్ ల్యాండ్. 65 శాతం పక్కా డ్రై ల్యాండ్. 6 శాతం మాత్రం వెట్ ల్యాండ్. టోటల్‌గా చెప్పిన తరువాత చెప్పలేదు అనడం సరైనది కాదు. 13000 ఎకరాలలో 930 ఎకరాలు వెట్‌ల్యాండ్. అది కూడా రైతులు ఒప్పుకున్న తరువాత ఇచ్చిన కన్సెంట్. మేము ఏమాత్రం ఫోర్స్ చేసి తీసుకుంది కాదు. వారికి మంచి ప్యాకేజ్ ఇవ్వడం జరిగింది. Best package in the Country అని చెప్పడం జరిగింది. వారు రెహజాకు ఎంత ఇచ్చారు? చెప్పండి. వారు బ్రాహ్మణి కి ఎంత ఇచ్చారు? హిందూ టెక్నో జోన్ గురించి ఎంత ఇచ్చారని మాట్లాడారు. Ac. 250 of land has been given to Brahmani and Indu Tech. రియల్ ఎస్టేట్ అని చెప్పడం తప్పు. యాక్ట్ కూడా చెప్పాను. SEZ Act clearly states that it has to be only lease. లీజ్ చేయాలి వారు.

(అంతరాయం)

బ్రాహ్మణికి 500 ఎకరాలు అంటున్నారు వారు. మీరు ఆ ఎకరాలు ఎక్కడి నుంచి తెచ్చుకున్నారో నాకు తెలియదు. Brahmani and Indu Tech have been allotted Ac.250 of land each near the new International Air Port. Each was allotted with Ac.250 of land, it means total Ac.500 of land. ఇదీ దీనికి సమాధానం. వారికి ఇక్కడ హౌసింగ్, స్కూల్స్, షాపింగ్ కాంప్లెక్స్, హాస్పిటల్స్ ఇవన్నీ ఎమెనిటీస్ ఇవ్వవలసిన అవసరం ఉంది as per act. దీనికి within the frame work of the Act చేస్తున్నాము. Beyond the Act వెళ్లడం లేదు. This is very very badly mis-understood and mis-conceived. అవగాహన లేకుండా సరిగా అర్థం చేసుకోకుండా క్రిటిసైజ్ చేస్తున్నారు. కాబట్టి డెవలప్‌మెంట్ అన్న దానిలో ఇవన్నీ ఉంటాయి. మీరు తెచ్చిన దానిలో డెవలప్‌మెంట్ లేదా? ల్యాండ్ తీసుకోలేదా? మీరు ఎక్కడా ల్యాండ్

తెచ్చుకోకుండా డెవలప్ చేశారా? మీరు 9 సంవత్సరాల కాలంలో ఎలాంటి ప్యాకేజ్ ఇచ్చారు? శంషాబాద్‌లో ఎలా తీసుకున్నారు? రెహేజాకు ఎలా ఇచ్చారు?

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్:- మేము అడిగిన దానికి సమాధానం చెప్పమనండి. సమాధానం చెప్పకుండా మమ్ములను ఎదురు ప్రశ్న వేస్తున్నారు ఏమిటి? ఎంత ఇచ్చారో చెప్పమనండి. అంతే కానీ ఈ ఎదురు ప్రశ్నలు ఏమిటి?

(అంతరాయం)

ఉ. 10.50

MR. SPEAKER: Now it is enough. Now question No. 6346.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా,

( ఇంటరప్షన్స్ )

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మా సభ్యుడు స్పెసిఫిక్‌గా అడిగాడు. యస్‌ఇజడ్‌లన్నీ ఒక మంచి వుద్దేశంతో, ఎంప్లాయ్‌మెంట్ తీసుకురావాలని, పారిశ్రామికాభివృద్ధి జరగాలని ప్రవేశపెట్టడం జరిగింది. అది ఒక పాలసీ క్రింద మొదటి నుండి చేశాము. We are not opposing SEZ policy at all. మేము అనేదల్లా రాష్ట్రంలో యస్‌ఇజడ్ ముసుగులో మీరు ఎలాట్‌మెంట్ ఆఫ్ ల్యాండ్ ఏదయితే చేస్తున్నారో అది స్లోగా రియల్ ఎస్టేట్‌గా కన్వర్ట్ కావడానికి యిది ఒక మార్గంగా ఛూజ్ చేస్తున్నారు అనేది. ఇది మా అభియోగం . మంత్రిగారిని మేము స్పెసిఫిక్‌గా అడిగాము. 54 యస్‌ఇజడ్‌లను మీరు యిప్పటివరకు ఆమోదించామని అంటున్నారు కదా. ఈ 54 యస్‌ఇజడ్‌లలో ఎన్ని పరిశ్రమలు వచ్చాయి? ఎంత పెట్టుబడి వచ్చింది? ఎంత ఎంప్లాయ్‌మెంట్ వచ్చింది? ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. దాన్ని వొదిలిపెట్టి మీరు మొత్తం మీద ఉపోద్ఘాతం చెబుతున్నారు తప్ప స్పెసిఫిక్‌గా ఆన్సర్ చెప్పడం లేదు. మేము అడిగిందల్లా యస్‌ఇజడ్‌ల ముసుగులో రియల్ ఎస్టేట్ క్రింద ఎలాట్‌మెంట్స్ జరుగుతున్నాయనేది. ఏ పర్పస్ కోసం యస్‌ఇజడ్‌ల క్రింద ఎలాట్‌మెంట్స్ జరిగాయో ఆ పర్పస్ నెరవేరడంలేదు. రైతుల నుండి ల్యాండ్స్ తీసుకుంటున్నారు. మా దగ్గర ....

MR. SPEAKER: Now you are protesting Devender Goud garu. This is Question Hour protesting.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: బిసి, యస్‌సి, యస్‌టిలు ప్రభుత్వ భూముల్లో అంతో యింతో డైరీ ఫార్మ్స్ పెట్టుకుంటే, ఆ భూములను కూడా మీరు ఒక్క రూపాయి కూడా యివ్వకుండా రాత్రికి రాత్రి నోటీసులు యిచ్చి బయటకు పంపిస్తున్నారు. మేము ఆ విధంగా ల్యాండ్ తీసుకున్నప్పుడు 50 శాతం కాంపెన్‌జేషన్ యిచ్చాము. కావాలంటే మీరు వెరిఫై చేయవచ్చు. At Gundla Pochampally we have given. అదే విధంగా

MR. SPEAKER: Let us not get into that. Please register your protest.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: యస్ఇజడ్ భూములు రియల్ ఎస్టేట్స్ క్రింద కన్వర్ట్ అవుతున్నాయి. దీనికి సరియగు సమాధానం ప్రభుత్వం యివ్వనందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ నోముల నర్సింహయ్య: యస్ఇజడ్‌లకు మేము వ్యతిరేకం కాదు. మేము యస్ఇజడ్‌లను వ్యతిరేకించలేదు. కానీ పునరావాసం విషయంలో మేము స్ట్రెస్ చేయడం జరిగింది. మేము అందరం ఈ ప్రశ్న అడిగాము. అన్నీ యిందులో క్లబ్ అయినాయి. ఏది ఏమయినప్పటికీ, యస్ఇజడ్‌లకు ఎవరూ వ్యతిరేకం కాదు. పరిశ్రమలు రావాలి. అన్ని రకాలుగా ఉపాధి దొరకాలి. కానీ యిందులో అనేక దుర్వినియోగాలకు పాల్పడకుండా వుండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలేదు. ఎసయిన్డ్ ల్యాండ్ దళితులది, పేదలది ఎన్నో ఎకరాలు తీసుకుంటున్నారు. కానీ వారికి పునరావాసం యివ్వడంలో విఫలం అయినారు. దానికి నిరసనగా మేము సిపిఐ(యం) పార్టీ తరఫున మా నిరసన వ్యక్తం చేస్తున్నాము. సింగూరు ప్రాజెక్టు కోసం మొత్తం 997 ఎకరాలు తీసుకున్నారు. అందులో 947 ఎకరాలకు సంబంధించి జీవో ద్వారా అంగీకారం వుంది. కాని దాన్ని భూతద్దంలో చూసే పరిస్థితి వచ్చింది. యస్ఇజడ్‌లకు సంబంధించి పునరావాసం యివ్వడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. మార్కెట్ ధర యివ్వడంలో కూడా ప్రభుత్వం విఫలం అవుతోంది. పేదల ప్రభుత్వ భూములు తీసుకొని డబ్బు యివ్వడంలో విఫలం అవుతోంది. అందువల్ల సిపిఐ( యం ) పార్టీ తరఫున ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఐ (యం ) పార్టీ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, మేము కూడా ఈ ప్రశ్నకు సంబంధించి భాగస్వాములమే. మేము కూడా ప్రశ్న యిచ్చాము. కానీ చర్చలో పాల్గొనే అవకాశం మాకు రాలేదు. చాలామంది యస్ఇజడ్ పేరుతో భూములు తీసుకొని రియల్ ఎస్టేట్ చేస్తున్న పరిస్థితి వుంది. విజయవాడలో, వరంగల్‌లో యిండస్ట్రీస్ పేరుతో తీసుకున్న వారు రియల్ ఎస్టేట్ చేస్తున్న పరిస్థితి వుంది. అందుకే ప్రశ్న వేసి తమ ద్వారా సమాధానం రాబడదామని అనుకుంటే ఆ అవకాశం లభించలేదు. మంత్రిగారు యిచ్చిన సమాధానంలో ప్రభుత్వ భూములకు సంబంధించి దాదాపు 33 శాతం అంటే 13,639 ఎకరాలు ప్రభుత్వ భూమి తీసుకున్నారు. అందులో వెట్ ల్యాండ్ 900 ఎకరాలు అని చెప్పారు. ఎవరినీ ఒత్తిడి చేయకుండా వాలంటరీగా తీసుకున్నామని వారు చెబుతున్నారు. వాస్తవంగా రాష్ట్రంలో చాలామంది ఆందోళన చేస్తున్నారు. వ్యవసాయభూములను తీసుకోకూడదు. మనది వ్యవసాయ ఆధారిత దేశం . యస్ఇజడ్‌లలో రియల్ ఎస్టేట్ జరిగే పరిణామాలు చోటుచేసుకుంటున్న దశలో ప్రభుత్వం దానిపైన ప్రత్యేకమైన ఆలోచన చేయవలసిన అవసరం వుందని చెబుతున్నాము. ప్రభుత్వం కొంతవరకు నిబంధనలను సడలిస్తున్న పరిస్థితి వుంది కాబట్టి , ప్రత్యేక ఆర్థిక మండలులకు సంబంధించి ప్రభుత్వం సీరియస్‌గా స్పందించాలని, రియల్ ఎస్టేట్‌కు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ ప్రశ్నకు జవాబు సరిగా లేనందుకు నిరసిస్తూ కూర్చుంటున్నాము.

డాక్టర్ జె. గీతారెడ్డి: అధ్యక్షా, వెస్ట్ బెంగాల్ లాంటి కమ్యూనిస్ట్ స్టేట్‌లోనే ఈరోజు డెవలప్‌మెంట్ జరుగుతూవుంటే, అక్కడి ప్రభుత్వం ఆరు నూరైనా సరే టాటా వారికి ల్యాండ్ యిస్తామని వారి ముఖ్యమంత్రి అంటూ వుంటే, యిక్కడ కమ్యూనిస్టులు యిలా మాట్లాడడం నాకు ఆశ్చర్యంగా వుంది. వారు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పడం జరిగింది.

( శ్రీ పల్లా వెంకటరెడ్డి నుండి యింటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: మీరు నిరసన తెలిపి కూర్చున్నారు. మంత్రిగారు జవాబు చెబుతున్నారు. దయచేసి కూర్చోండి. మీరు నిరసన సందర్భంగా మీ అభిప్రాయాలు తెలిపారు. గవర్నమెంట్ తమ అభిప్రాయాలు తెలుపుతున్నారు. మరలా నిలబడడం ఎందుకు? కూర్చోండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: మన రాష్ట్రంలోని పరిణామాలు చెబితే సరిపోతుంది కదా.

డాక్టర్ జె. గీతారెడ్డి: సర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ గురించి చెప్పదలచుకున్నాను. మనకు బ్రాండిక్స్‌లో 60 వేల మందికి ఉపాధి కల్పన దొరుకుతుంది. అపాచీ సంస్థ ఆదిదాస్ మన దేశం మొత్తంలో మన రాష్ట్రాన్ని ఎన్నుకోవడం మనకు గర్వకారణం . వారు 30 వేల ఉద్యోగాలు యిస్తూ వుంటే, అందులో 20 వేల మంది మహిళలే అని సభకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. సత్యం యస్ఇజడ్‌లో లక్ష మందికి ఉపాధి కల్పన చేస్తున్నాము. కాకినాడ యస్ఇజడ్‌లో 20 వేల మందికి ఉపాధి కల్పన దొరుకుతుంది. హార్డ్‌వేర్ పార్క్ ద్వారా 10 వేల మందికి ఉపాధికల్పన దొరుకుతుంది. బయోటెక్ ద్వారా 10 వేల మందికి ఉపాధి కల్పన ఏర్పడుతుంది. ఫార్ములేషన్స్ యస్ఇజడ్ ద్వారా 20 వేల మందికి ఉపాధి కల్పన దొరుకుతుంది. బిల్డింగ్ ప్రొడక్ట్స్ ద్వారా 20 వేల మందికి ఉపాధికల్పన జరగ బోతున్నది. ఈ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి 4 లక్షలమందికి ఉపాధి కల్పన జరిగే అవకాశం వుందని, సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఈరోజు మన దగ్గర ఏమి పెట్టుబడులు వచ్చాయి అని అడుగుతున్నారు. పెట్టుబడులను గురించి మాట్లాడేటప్పుడు అపాచీ గ్రూప్ నుండి రు. 500 కోట్లు పెట్టుబడి మనకు వచ్చింది. బ్రాండిక్స్ నుండి రు. 2500 కోట్లు వచ్చింది. ఇతర యస్ఇజడ్‌లు యినిషియల్ స్టేజ్‌లో వున్నాయి కాబట్టివారి పెట్టుబడులు మనకు వస్తాయండీ. యస్ఇజడ్‌లు ఆల్‌రెడీ గ్రాంట్ అయినాయి. ఇందులో బ్రహ్మణీ అండ్ హిందూటెక్ గురించి రెండుసార్లు మెన్షన్ చేశారు. వీరు ఈచ్ యస్ఇజడ్‌ల కొరకు 150 ఎకరాలు అడిగారు. తక్కిన ల్యాండ్ అదర్ పర్పస్ కొరకు యూజ్ చేస్తున్నారు.

ఉ.11.00

వాళ్లకు యాక్ట్‌లోనే ఉంది ఫెసిలిటీస్ క్రియేట్ చేయాలని. కాబట్టి ఎక్కడ కూడా అతిక్రమించడం లేదు. ఎక్కడ కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం జరిగే అవకాశం లేదు. ఎందుకంటే they are supposed to live here. ఇది మంచి తరుణం. మనకు అవకాశం వచ్చింది. దేశంలో అని రాష్ట్రాల్లో వస్తున్నాయి. ఈ ఒక్క రాష్ట్రంలోనే ఎస్ఇజెడ్‌లు రావడం లేదు. అయితే అందులో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ కావడం హర్షించదగిన విషయం. ఐటి గురించి మాట్లాడారు. ఐ.టి. గ్రోత్ ఉంది కాని we have to still kept it up. మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్ మనం ఇంప్రూవ్ చేస్తున్నాము. దానిని హర్షించాలి. ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం వల్ల ఈ రోజున టెక్స్‌టైల్ పార్కులు, లెదర్ పార్కులు, ఆడిడాస్ షూ కంపెనీలు వస్తున్నాయి. These are all going to create employment generation. This is a great achievement. All Opposition Parties should support it because it solves the employment problem of the State.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము –1)

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము –2)

MR. SPEAKER: Rest of the questions and the postponed questions are deemed to have been answered. The SNQs stand postponed. All the papers are deemed to have been laid on the table. All the papers are deemed to have been placed on the table.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy in each of the following Notifications issued, as required under Section 6 and Section 11(1) of the Andhra Pradesh Cinemas (Regulation) Act, 1955:

   1. G.O.Ms.No. 202, Home (General.A) Department, dated 29.09.2005.
   2. G.O.Ms.No. 46, Home (General.A) Department, dated 10.03.2006.
   3. G.O.Ms.No. 47, Home (General.A) Department, dated 10.03.2006.
   4. G.O.Ms.No. 135, Home (General.A) Department, dated 03.06.2006.

2. A copy of the 37th Annual Report and Accounts of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year ended 31st March, 2006, in compliance with Section 619-A(2) of the Companies Act, 1956.

3. A copy of the Finance Accounts and Appropriation Accounts for the year ended 31st March, 2006, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

4. A copy of the Report of the Comptroller and Auditor General of India (Civil) for the year ended 31st March, 2006, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

## సభా సమక్షంలో పెట్టిన పత్రములు

A copy of the Statement regarding prices of Cotton, Turmeric and Sugarcane in pursuance of the assurance given while answering L.A.Q. No. 6471 (Starred) on 11.12.2006.

## జీరో అవర్

శ్రీ టి. గురుమూర్తి రెడ్డి (పెందుర్తి) : స్పీకర్ సార్, ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి యొక్క చొరవతో విశాఖపట్టణంలోని స్టీల్ ప్లాంట్ యొక్క సామర్థ్యం 6.3 మిలియన్ టన్నులకు చేరుకున్నది. అదే విధంగా రూ.8500 కోట్ల విలువ గల ఎక్స్‌పోర్ట్స్ జరుగుతున్నాయి. 1971లో స్వర్గీయ ఇందిరా గాంధీగారు స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయగా, 1974లో నష్టపరిహారం పథకం కింద మెట్ట భూములకు ఎకరానికి రూ. 1970 లు, పల్లం భూములకు ఎకరానికి రూ. 1880 లు ఇవ్వడం జరిగింది. 1988వ సం.లో రాజీవ్‌గాంధీగారు ప్రధానమంత్రిగా విశాఖకు వచ్చినపుడు, అక్కడ ఉన్న భూములకు మెట్ట భూమి అయితే రూ.17 వేలు, పల్లం భూమి అయితే రూ.20 వేలు ఇవ్వడం జరిగింది. ఆ నష్టపరిహార మొత్తాన్ని కూడా లోక్ అదాలత్‌ల ద్వారా పేమెంట్ చేయడమయింది. ప్లాంట్ కోసం దాదాపు 23,700 ఎకరాలు అక్వయిర్ చేశారు. 64 గ్రామాలు పోయాయి. 17400 మందికి రిహాబిలిటేషన్ ప్యాకేజ్ ఇవ్వడమయింది. అందులో ఐటిఐ డిప్లొమా చేసిన 6350 మందికి కళాసీలు వంటి ఉద్యోగాలు ఇచ్చారు. అదే విధంగా కంట్రాక్టు విధానంలో రెండు వేల మందికి ఇన్‌డైరక్టుగా ఉద్యోగాలివ్వడం జరిగింది. ఇప్పుడు 6.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి కొరకు ఎక్స్‌ప్యాన్షన్ చేస్తున్నారు. గత ప్రభుత్వం 1999 లో జి.ఓ. నంబరు 111 తీసుకుని వచ్చి ఆర్ కార్డ్ ట్రాన్సఫర్ ఆపు చేయడం జరిగింది. ప్లాంటు వచ్చి 25 సంవత్సరాలైంది. చాలా మందికి వయస్సు అయిపోయింది. చాలా మంది చనిపోయారు. ఆర్ కార్డ్ ట్రాన్స్‌ఫర్‌ను గత ప్రభుత్వం ఆపు చేస్తే, రాజశేఖర్‌రెడ్డిగారు మొన్ననే ఒక మీటింగ్ ఏర్పాటు చేసి, నిర్వాసితుల్లో ఎవరయితే మేజర్ ఉన్నారో వారికి ఆర్.కార్డ్ ట్రాన్స్‌ఫర్ చేయాలని, అదే విధంగా పెళ్లి కాని అమ్మాయిలు ఉంటే వారికి ట్రాన్స్‌ఫర్ చేయాలని చెప్పి ఆదేశాలివ్వడమయింది. అయితే ప్రస్తుతం ప్లాంట్‌ను ఎక్స్‌ప్యాండ్ చేస్తున్నారు కాబట్టి, మరో 2 వేల మందికి ఇన్‌డైరక్టుగా ఉద్యోగావకాశాలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి వాటిలో 50 శాతం ఉద్యోగాల్ని నిర్వాసితులకు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ వై. రాజా రామచందర్ (కైకలూరు) : అధ్యక్షా, నా కైకలూరు నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో కొల్లేరు సరస్సు విస్తరించి ఉంది. గౌ.ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు చొరవ తీసుకుని కొల్లేరు సరస్సును ఆక్రమించుకుని నిర్మించిన చేపల చెరువుల్ని ధ్వంసం చేయించినందు వల్ల ఈనాడు కొల్లేరు సరస్సు తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకున్నది. అందుకు వారికి నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

గత ప్రభుత్వం 120 నంబరు జి.ఓ.ను జారీ చేసి నాబోటి వాళ్లకు చేపల చెరువుల్ని సాగు చేసుకునేందుకు లీజుకు ఇవ్వడం వల్ల మొత్తం సరస్సు ధ్వంసం అయింది. కైకలూరు నియోజకవర్గంలో 15 పంచాయితీలు, 9 శివారు గ్రామాలు ఉన్నాయి. అక్కడి ప్రజలకు ప్రభుత్వం ప్యాకేజ్ ప్రకటించినా జిల్లా కలెక్టరు ఇవ్వలేదు. పశ్చిమ గోదావరి జిల్లాలో మాత్రం ఆ జిల్లా కలెక్టరు ప్యాకేజ్ ఇచ్చే కార్యక్రమాలు చేశారు.

తరువాత, కొల్లేరు సరస్సును ఎకో టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేసే అవకాశాలు చాలా ఉన్నాయి. మీరు కూడా పర్యావరణానికి సంబంధించిన శాసనసభ కమిటీకి ఛైర్మన్‌గా ఉన్నారు. అలాగే మిగతా శాసనసభ్యులు కూడా అందులో సభ్యులుగా ఉన్నారు. కాబట్టి కమిటీ ఛైర్మన్‌గా మీరు, తోటి సభ్యులు, అన్ని పార్టీల శాసనసభ్యులు, అధికారులు కొల్లేరు సరస్సును సందర్శించి, దానిని ఎకో టూరిజం సెంటర్‌గా డెవలప్ చేయడానికి తీసుకోవలసిన సూచనలు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు ....

డా.జె.గీతారెడ్డి: సార్, ఒక్క నిమిషం ...

MR. SPEAKER: Sri Raghuveera Reddy is handling Zero Hour. He need not be the Minister for Zero Hour. If you want, you give reply.

DR. J. GEETHA REDDY: I am happy that he has mentioned this in Zero Hour. కొల్లేరు సరస్సును ఎకో టూరిజం సెంటర్‌గా తీర్చిదిద్దడానికి ప్లాన్లు వేస్తున్నాము. తప్పకుండా ఈ రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వంలో అది జరుగుతుందని నేను చెపుతున్నాను.

MR. SPEAKER: You are all aware. పర్యావరణ, అటవీ, జంతువుల సంరక్షణ కొరకు మనకు ప్రత్యేక శాసనసభా కమిటీ ఉంది. ఆ కమిటీ కొల్లేరును విజిట్ చేయాలని గౌ.సభ్యులు కోరారు. తప్పకుండా నేను సభ్యులతో మాట్లాడి విజిట్ పెట్టించడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ; సార్, మీతో నా రిక్వెస్టు ఏమిటంటే, విజిట్‌ను కేవలం కమిటీకే కన్‌ఫైన్ చేయవద్దు. ఇటీవలనే నేను అక్కడకు వెళ్లాను. అదొక అద్భుతం. గతంలో నేను క్యాబినెట్ సబ్ కమిటీ తరఫున మూడు నాలుగుసార్లు వెళ్లాను. అయితే అప్పటి పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి చాలా తేడా ఉంది. 8 వేల కి.మీ.ల దూరం నుండి లక్షలాది పక్షులు ఈనాడు కొల్లేరు సరస్సుకు ఎనిమిది, పది సంవత్సరాల తరువాత తిరిగి వచ్చాయి. అదే విధంగా సభ్యులు ప్యాకేజ్‌కు సంబంధించి చెప్పారు. రూ. 31 కోట్లు రిలీజ్ చేయడమయింది. నిన్ననే ముఖ్యమంత్రిగారు కలెక్టరుతో మాట్లాడారు. వెంటనే ప్యాకేజ్‌ను వారికి ఎక్స్‌టెండ్ చేయమని ఆదేశించారు.

ఇక గౌ.సభ్యులు కోరినట్లుగా, మీరు చెప్పినట్లుగా కొల్లేరును సందర్శించే విషయంలో విజిట్‌ను కేవలం కమిటీకి కన్‌ఫైన్ చేయకుండా, అన్ని పార్టీల శాసనసభ్యులు వెళ్లి చూస్తే బాగుంటుంది. దానివల్ల గౌ.సభ్యులు ఇచ్చే సలహాల్ని కూడా తీసుకుని ఇంకా కొల్లేరు సరస్సును ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చునో తెలుస్తుంది. దాని ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది.

మిస్టర్ స్పీకర్ : కమిటీలోని స్పెషల్ ఇన్‌వైటీస్ కూడా ఉంటారు. వారు కూడా విజిట్ చేయవచ్చు. All the Hon'ble Members who are interested may also visit and they may contact the Secretary of the Legislature.

శ్రీ కొట్టు సత్యనారాయణ (తాడేపల్లిగూడెం) : అధ్యక్షా, ఈ సంవత్సరం షుగర్ కేన్‌కు సంబంధించి క్రషింగ్ సీజన్ మొదలై 20 రోజులపైనే అయింది. గత సంవత్సరం ఏ విధంగా అయితే రికవరీని బేస్ చేసుకుని పే చేశారో, అదే రేటును ఈ సంవత్సరం రైతులకు ఇస్తున్నారు తప్ప కొత్త రేట్లను ఫ్యాక్టరీ యాజమాన్యాలు చెల్లించి, రైతులకు గిట్టుబాటు ధర చెల్లించే ప్రయత్నం ఏమీ చేయడం లేదు.

ఉ.11.10

ఈ వేళ మన రాష్ట్రంలో టన్నుకి రూ. 1160 ఇస్తూ వుంటే, ట్రాన్స్‌పోర్టేషను కింద రూ.25 ఫ్యాక్టరీ వాళ్లు పే చేస్తున్నారు. అదే మన పక్క రాష్ట్రంలో అయితే రూ.1580 షుగర్‌కేన్‌కి పే చేసి, రూ.100 కటింగ్ ఛార్జీల కింద రా.100 ట్రాన్స్‌పోర్టేషను కింద చెల్లిస్తున్నారు. ఇక్కడ మన రాష్ట్రంలో ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం పూర్తిగా రైతుని అన్యాయం చేస్తోంది. ప్రభుత్వానికి మనవి చేసేది, రైతులకు షుగర్‌కేన్‌ని ఇప్పుడున్న ఏరియాలలో కంటిన్యూ చేయాలంటే వాళ్లకిచ్చే రేటు ప్రకారం అయితే సమీప భవిష్యత్తులో షుగర్ కేన్ నుంచి చాలామంది విత్‌డ్రా చేసుకునేలా ఉన్నారు. కటింగ్ ఛార్జెస్, ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జెస్‌కి దగ్గర దగ్గర రూ.350 అవుతుంది. రైతు ఉత్పత్తి చేసినదానికి రూ.700 నుంచి రూ.750 కూడా చేతికి రావడం లేదు. రూ.750 అయితే ఆర్థికంగా రైతు నష్టాల ఊబిలోకి పోతాడు. దయచేసి, ప్రభుత్వాన్ని కోరేది, ఫ్యాక్టరీ యాజమాన్యం మీద వత్తిడి తెచ్చి రైతుకి షుగర్ కేన్‌కి గిట్టుబాటు ధర ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. (శ్రీమతి) జె. గీతారెడ్డి : అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట) : అధ్యక్షా, చక్కెర పరిశ్రమ గురించి జీరో అవర్లో మాట్లాడదలచుకున్నాను. దేశంలోనే ప్రధాన వ్యవసాయాధార పరిశ్రమ చక్కెర. దీనిలో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమ ఇది. కాని రైతుకి మాత్రం అన్యాయం జరుగుతోంది. అధ్యక్షా, దీనికి మద్దతు ధర లేకపోవడం దురదృష్టకరమైన విషయం. ముఖ్యంగా ఎక్సైజుగా కేంద్ర ప్రభుత్వానికి క్వింటాలుకు రూ.85 కోట్ల ఆదాయం వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్సైజు ఆదాయం రూ.4 కోట్లు వస్తోంది. కాని రైతులు మాత్రం అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం దీనిని గమనించాలి. ముఖ్యంగా చెరుకుకు గిట్టుబాటు ధర రూ.1500 చెల్లించాలి. దీనికి సంబంధించి చాలా ప్రశ్నలు ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వం ఎస్ఎన్‌పిని అశాస్త్రీయంగా పెంచుతోంది. 1966 నుంచి ఆనవాయితీ ప్రకారం పీక్ యావరేజ్‌తో బాటు సీజన్ ఏవరేజ్‌ని రికవరీగా మరియు ధర నిర్ణయానికి రికవరీ రేటును 8.5 శాతం నుంచి 9 శాతం పెంచడం వల్ల రూ.100 క్వింటాళ్ల నష్టం వస్తోంది రైతులకు. మిగతా రాష్ట్రాలలో మద్దతు ధర పెంచడం

జరిగింది. కాని మన సుప్రీం కోర్టు క్లియర్‌గా ఆర్డరు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు ధర ప్రకటించే అధికారం ఉంది అని. అయినప్పటికీ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించలేదు. రూ.400 ఎస్ఎన్‌పి ప్రకటించాలని డిమాండు చేస్తున్నాను. అలాగే పర్చేజ్ టాక్సు గాని, రైతులకు డైరెక్టుగా ఎస్ఎన్‌పిని శాస్త్రీయంగా పెంచాలని కోరుతున్నాను. ఇంకొక రిక్వెస్టు ఏమిటంటే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు గత ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసిన ముంబాజీపల్లి షుగర్ ఫ్యాక్టరీ, బోధన్, ఎన్ఎస్ఎల్ ప్రైవేటీకరణలు చేసి, తెలంగాణా రైతాంగాన్ని నష్టపరచింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక వాటిని మళ్లీ తన అధీనంలోకి తీసుకుంటామని అన్నారు. హౌస్ కమిటీ వేశారు. హౌస్ కమిటీ తన నివేదికను ఇచ్చింది. ఆ నివేదిక ఇచ్చి 3 నెలలు అయింది. ఏ విధంగా నష్టం జరిగిందంటే , ప్రైవేటీకరణ వల్ల యాజమాన్యం ఒక్క ఫార్మాలిటీ కూడా పాటించకుండా రైతులకు మేలు చేయకుండా ప్రవర్తిస్తూ, అన్నింటినీ ఉల్లంఘిస్తోంది. గత ప్రభుత్వం ఇచ్చిన రిలాక్సేషన్సును అటలాగా తీసుకుని, రైతులతో ఆడుకుంటున్నారు. మద్ధతు ధర ఇవ్వడం లేదు. రికవరీ రేటు పెంచడం లేదు. ఫ్యాక్టరీలో పని చేయడానికి తెలంగాణా వారిని తీసుకోవడం లేదు. ఏ విధంగా చూసినా ఉల్లంఘన జరిగింది. దీనిని దయచేసి ప్రభుత్వం తన అధీనంలోకి తీసుకుని, హౌస్ కమిటీ ఇచ్చిన నివేదికను అమలు చేయాలని టి.ఆర్.ఎస్. తరపున డిమాండు చేస్తున్నాను.

డా. (శ్రీమతి) జె. గీతారెడ్డి : అధ్యక్షా, ఇద్దరు సభ్యులు చెప్పినదీ నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకుంటాము. ఒకటి గుర్తు చేస్తున్నాను. ఈ ప్రభుత్వం రాజశేఖర రెడ్డి గారు వచ్చేక నిర్వీర్యంగా ఉన్న చక్కెర కర్మాగారాలను గతంలో ప్రభుత్వం అమ్మినవాటిని దాదాపు 11 ఫ్యాక్టరీలను రివైవల్‌కు తీసుకువచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిది.

వారిచ్చిన సూచనలను బట్టి ఏ మేరకు చర్యలు తీసుకోవాలో ఆ విధంగా తీసుకుంటాము.

శ్రీ కె. వెంకటనర్సయ్య : అధ్యక్షా, విదర్భ ప్యాకేజీలో మన రాష్ట్రానికి 16 జిల్లాలు నమోదు చేయబడి, వడ్డీ రాయితీ రూ.1436 కోట్లు ప్రకటించారు. ఈ వడ్డీ రాయితీ అనేది మన రాష్ట్రానికి వర్తించే విషయం చూస్తే నిబంధనల ప్రకారం జూన్ 30 నాటికి బాకీపడ్డ వాటిని మాఫీ అన్నారు. 2006 జూన్ నాటికి అసలు రూ.5 సంవత్సరాలది రీషెడ్యూల్, మొదటి సంవత్సరం మారటోరియం. ప్రభుత్వ ప్రకటన ప్రకారం రాష్ట్ర సహకార బ్యాంకు 31-3-2004 నాటికి బాకీలు రీషెడ్యూల్ చేశారు. 2005-06 వరకూ వారికి చెల్లింపులు లేవు. కావున వారి బాకీ వడ్డీకి మాఫీ వర్తించదు. 2006 జూన్ 30 కి ముందే అన్ని సొసైటీలలో పాత అప్పులను బుక్ అడ్జస్టుమెంటు చేసి కొత్త అప్పుగా మార్చారు. వారికి వడ్డీ మాఫీ వర్తించదు. అం దువల్ల మనకు జరిగే ప్రయోజనం ఏమిటంటే, రాష్ట్ర సహకార బ్యాంకు వారే ఇచ్చిన లెక్కల ప్రకారం పంట రుణాలు అసలు రూ.413 కోట్లు, దీర్ఘకాలిక రుణాలు రూ.635 కోట్లు మొత్తం రూ.1048 కోట్లు. దీనికి వడ్డీ రూ.288 కోట్లు, రూ.693 కోట్లు. మొత్తం రూ.981 కోట్లు. ఈ సహకార బ్యాంకుకు మాఫీ కావలసినది రూ.3,980 కోట్లు. ఇందులో సగం రాష్ట్ర ప్రభుత్వం, సగం కేంద్ర ప్రభుత్వం భరించాలి. వడ్డీని వాయిదా మీరిన వడ్డీగా గుర్తించడం లేదు. అందుకని, మొత్తం ఈ ప్యాకేజీలో 2 భాగాలు కేంద్రం, 1 భాగం రాష్ట్రం భరించాలి. మన రాష్ట్రంలో బుక్ అడ్జస్టుమెంటు జరిగిన వాటికి నష్టం జరుగుతోంది. ఆ నష్టం గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. దీనికి ఈ ప్యాకేజి ద్వారా ఆత్మహత్యలు ఆపుచేస్తాయని గాని, వ్యవసాయ పరిరక్షణ చేస్తుందని గాని, ఈనాడు అప్పుల నుంచి రుణ విముక్తి చేస్తాయని గాని అనుకుంటే అది సాధ్యం అయ్యే పరిస్థితి లేదు. ఈ ప్యాకేజీ వల్ల ఆత్మహత్యలు ఇప్పటికీ రోజూ జరుగుతూనే ఉన్న పరిస్థితి ఉంది. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల గురించి చర్చకు

రాలేదు. జయతీఘోష్ కమిషన్ రుణ విమోచన చట్టం అమలు కావడం లేదు. దీనిని అమలు చేయాలి. గతంలో ముఖ్యమంత్రి గారు రూ.381 కోట్లు నష్టపరిహారంగా ప్రకటించారు. అమలు జరిగిందా? రైతులకు అనుకూలమైన అంశం లేనపుడు ఉపయోగం ఏమిటి? అందుకని, వ్యవసాయం సంక్షేమం కోసం, సంక్షోభ పడుతున్న రైతులను భూమి మీద నిలబెట్టడానికి ప్యాకేజి ద్వారా రుణ విముక్తులను చేయడానికి విధానాలు మార్చండి. విత్తనాలు, కల్తీ మందులు, మార్కెట్ సమస్యలను పరిష్కరించమని కోరుతున్నాను. ఒక పంటకైనా కనీసం నీరు గ్యారంటీగా ఇచ్చేలా చేయాలి. రైతుల పంటకు గ్యారంటీ ఆదాయం ఉండాలి. జయతీ కమిషన్ నివేదికను అమలు చేయండి. అమలు ఎలా జరుగుతున్నదో తెలుసుకోడానికి జిల్లాలలో కమిటీలను వేయమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా,గౌరవ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. కనీసం ఈ 10 రోజుల అసెంబ్లీలో రైతుల సమస్యలు ఒక్కటి కూడా రావడానికి అవకాశం లేకుండా చేశారు. కనీసం జీరో అవర్లో అయినా దీనిని ప్రస్తావించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ, ఖచ్చితంగా అన్ని చర్యలూ తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ) : అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఇంప్లిమెంట్ చేసే ఏజెన్సీలకు సంబంధించిన సమస్య ఇది. రాష్ట్ర వ్యాప్తంగా 78 లక్షల మంది విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో పని చేసే లక్షకు పైగా మహిళలు మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలలో వండిపెట్టే వారు ఎదుర్కొంటున్న సమస్య ఇది. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం పాఠాశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. దీనికి సంబంధించి మధ్యాహ్నం వండిపెట్టే ఏజెన్సీలకు సంబంధించి వారికి ఒక్కొక్క విద్యార్థికి రోజుకు రూ.2.25 కేటాయించి, వారికి నాణ్యమైన భోజనం పెట్టే ఏర్పాటు చేయాలని నిర్దిష్టంగా చెప్పడం జరిగింది.

ఉ . 11 . 20

కాని రు . 2 . 25 పైసలు రోజుకు ఇవ్వడం అనేది సరిపోదు . వారానికి రెండుసార్లు వారికి గ్రుడ్డు కూడా ఇవ్వవలసి ఉంటుందని మార్గ నిర్దేశకాలు చేశారు . మధ్యాహ్న భోజన ఏజెన్సీలు ఏదైతే వండిపెడుతున్నారో వాళ్లు ఇబ్బంది పడుతున్నారు . ఈ డబ్బులు సరిపోవడంలేదని వారంతా నిన్న ఎ ఐ టిసి ఆధ్వర్యంలో దాదాపు 4 నుండి 5 వేల మంది చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టి ధర్నా చేశారు . మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసేవారు తమకు పని భద్రత, తమను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు నిర్ణయించాలని కోరుతున్నారు . పెరిగిన ధరలకు అనుగుణంగా రేషన్ పెంచాలని , దానితోపాటు వారికి ఇవ్వాల్సిన డబ్బులు కూడా పెంచాలని కోరుతున్నారు . అదేవిధంగా వారికి వంటగ్యాస్ అవసరమైన మేరకు సబ్సిడీ మీద సరఫరా చేయాలని కోరుతున్నారు . ఐఎస్ ఐ గుర్తింపు కార్డు బీమా పథకాలుతో తగుచర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు . మన రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు మంచి పోషక పదార్థాలు వండిపెట్టి కష్టపడి పనిచేసే మహిళలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఇస్తున్న రు . 2 . 25పైసలలో కూరగాయలు, ఆయిల్, పప్పు, గ్రుడ్లు సమకూర్చడం చాలా ఇబ్బంది అవుతుంది . ఇది కాక వారిమీద ఎంఆర్వో, సర్పంచ్, ఎంపిటిసి లు పెత్తనం చేస్తున్నారు . కాబట్టి ప్రస్తుతం ఉన్న నిత్యావసర ధరలు దృష్టిలో పెట్టుకుని మంచి పోషక పదార్థాలు విద్యార్థులకు అందించేవిధంగా రు . 2 .

25 పైసలను ఇంకా పెంచాల్సిన అవసరం ఉంది . కనీసం సౌకర్యాలైన వంట పాత్రలు, గదులు ఇచ్చే విషయం పరిశీలించాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎన్ . రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను . తగుచర్యలు తీసుకుంటాము .

جناب سید احمد پاشاہ قادری۔ شہر حیدرآباد خصوصاً پرانے شہر میں پولیس کی ظلم وزیادتی چل رہی ہے۔ دن بدن ظلم بڑھتا ہی جارہا ہے۔ ان غریب لوگوں کو جھوٹے مقدمات میں ملوث کیا جارہا ہے۔ طلباء اور عام شہریوں کو پریشان کیا جارہا ہے۔ S.I.T. کی جانب سے خاص کر مسلمان نوجوانوں بچوں کو ہراساں کیا جارہا ہے۔ بے دریغ چالانات کئے جارہے ہیں۔ حیدرآباد میں ہلمٹ کے نام پر کروڑوں روپیوں کے چالانات کئے جارہے ہیں۔ معصوم عوام کو نشانہ بنایا جارہا ہے۔ میں حکومت سے پُرزور مطالبہ کرتا ہوں کہ ہلمٹ کے قانون میں ترمیم لائیں۔ اس ترمیم کے ذریعہ ہلمٹ پہنے کیلئے اختیار دیا جائے تو اس سے کروڑوں عوام کو فائدہ ہوگا ۔ پولیس کی جانب سے ہر طرف چالانات کئے جارہے ہیں۔ چالانات سے بچنے کیلئے معصوم بچے مر جارہے ہیں۔ سعید آباد میں دو بچے مر چکے ہیں۔ 13/ڈسمبر کو حال ہی میں ڈاکٹر اسلم کا انتقال ہوگیا۔ حالانکہ ہلمٹ پہنے کے باوجود بس کے پیچھے آنے کی وجہ سے اُن کا انتقال ہوگیا۔ مجلس اتحادالمسلمین پارٹی اس ہلمٹ کے قانون میں ترمیم چاہتی ہے۔ ٹریفک پر کوئی کنٹرول نہیں ہے اور ہر جگہ ٹریفک جمع ہورہی ہے۔ پولیس چالانات میں مصروف رہنے کی وجہ سے ٹریفک پر کوئی کنٹرول نہیں کررہا ہے جسکی وجہ سے معصوم لوگ مر جارہے ہیں۔ شہر حیدرآباد میں کئی بیندھی خانے 'گڑمبہ خانے' جوئے خانے' شراب خانے بند نہیں کئے جارہے ہیں۔ برخلاف اس کے جم خانوں' ہوٹلوں اور دوکانوں کو غیر ضروری وقت سے پہلے بند کروایا جارہا ہے۔ میں منسٹر صاحب کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ پولیس کا ظلم بڑھتا ہی جارہا ہے۔ ہوٹل والوں کو نئے نئے طریقوں سے پریشان کیا جارہا ہے اور اُن پر غیر ضروری چالانات کئے جارہے ہیں اور اُن لوگوں پر نئی نئی پابندیاں عائد کی جارہی ہیں۔ پولیس سے سرٹیفکیٹ لانے کے بعد ہی ہوٹلوں کو چلانے کی اجازت دی جارہی ہے۔ نئے نئے طریقوں سے مسلمانوں پر ظلم کیا جارہا ہے۔ میں ہوم منسٹر صاحب سے یہ مطالبہ کرتا ہوں کہ بقرعید قریب آرہی ہے ساہبر آباد اور رنگاریڈی علاقوں سے مسلمان لوگ جانوروں کو شہر میں قربانی دینے کیلئے لاتے ہیں ۔ وہاں پر غیر سماجی عناصر ہمارے لوگوں کو پریشان کرتے آرہے ہیں لہذا پولیس کو ہدایت جاری کریں کے اُن غیر سماجی عناصر پر نظر رکھیں تاکہ عید آسانی سے گزر سکے ۔

---

శ్రీ కె . జానా రెడ్డి : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాలన్నీ పరిశీలించి , చట్టబద్ధంగా వ్యవహరించడానికి ఏర్పాటుచేస్తాను .

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు) : అధ్యక్షా, నేను మెన్షన్ చేయబోయే అంశం ఆరోగ్య వైద్యశాఖ కు సంబంధించిన విషయం . నవంబరు 21 వ తేదీ నా కానిస్టిట్యుయెన్సీ అయిన ఇల్లెందు హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్‌లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ క్యాంపు నిర్వహించారు . అందులో ఇల్లెందు మండలం గొల్ల సముద్రం గ్రామ పంచాయతీకి సంబంధించి ధనియాలపాడుకు సంబంధించిన శ్రీమతి సుభద్ర, భర్త రాంబాబు వాళ్లు ఆపరేషన్ చేయించుకోడానికి వచ్చారు . ఈ సుభద్ర అనే మహిళకు మూడు సంవత్సరాల పాప, 1 మాసం వయస్సు కల బాబు ఉన్నారు . ఇద్దరు పిల్లలు చాలనే ఉద్దేశ్యంతో ఆపరేషన్ చేయించుకోడానికి వస్తే సర్జరీ చేసే టైంలో జీర్ణాశాయానికి సంబంధించిన పేగు కట్‌చేశారు . ఆరోజే డిస్‌చార్జి చేసి పంపారు . తరువాత సిస్టర్స్, నర్సులు వెళ్లి చెక్ చేస్తున్నారు . మూడురోజుల తరువాత మళ్లీ 24 న పొట్ట ఉబ్బటం, శరీరం పచ్చగా కావడంతో సీరియస్‌నెస్ గుర్తించిన నర్స్ ఆ పరిధిలో చూస్తున్న డాక్టరుగారికి ఫోన్‌చేసి చెప్పి, ఆమెను వెంటనే ఇల్లెందు హాస్పిటల్‌కు తెచ్చారు . వారు పరీక్షించి ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్‌కు పంపగా వారు పరీక్షలు చేసి, 24 న స్కానింగ్ చేయగా అందులో జీర్ణాశయం ప్రేగు కట్ కాబడినట్లుగా నిర్ధారించారు

వారు ఆపరేషన్ చేశారు . 25 నుండి ఈ నెల 13 వరకు హాస్పిటల్లో ఉంచుకుని, 14 ఇంటికి పంపారు . మళ్లీ 16 న సీరియస్ అయితే ఖమ్మంలో ఈ విషయం తెలియగానే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసిన డాక్టరు అలివేలు అనే గవర్నమెంట్ డాక్టరు బయ్యారం మండలం, గంధంపల్లి గ్రామానికి చెందిన ఆ డాక్టరు లాంగ్‌లీవ్ పెట్టి వెళ్లిపోవడం ఆమె వైఫల్యం వలన ఆ సుభద్ర అనే మహిళ చనిపోయి, ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు . కాబట్టి వెంటనే ఆ డాక్టరుపైన చర్య తీసుకుని , ఆ పిల్లలు పెరిగి పెద్దవాళ్లు కావడానికి కావలసిన ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ కె . రోశయ్య ః అధ్యక్షా, గౌరవనీయులైన నర్సయ్యగారు చెప్పిన విషయం థరోగా ఎంక్వయిరీ చేసి తగుచర్యలు తీసుకుంటాను .

శ్రీమతి డి . కె . అరుణ (గద్వాల) ః అధ్యక్షా, ఇది బీడీ వర్కర్లకు సంబంధించింది . కార్మిక శాఖ సంబంధించిన విషయంగా తెలియజేస్తున్నాను . మా మహబూబ్ నగర్ జిల్లాలో బీడీ వర్కర్లకు ఒక్క ఇల్లు కూడా గత కొన్ని సంవత్సరాలుగా శాంక్షన్ చేయలేదు . రు . 40 లు ఇల్లు కట్టడానికి కేంద్రం నుండి వస్తుంది, వారు ఒక్కొక్క కార్మికురాలు రు . 5 వేలు కట్టాలంటే చెల్లించడం కూడా జరిగింది . దీనిపై మన రాష్ట్రప్రభుత్వం కేంద్రంతో మాట్లాడి ఎప్పటిలోగా ఇండ్లు కట్టిస్తారు ? బీడీ వర్కర్లకు కనీస వేతనాలు అందడంలేదు . లక్షలాది మంది మహిళలు పేద, మధ్యతరగతికి చెందినవారు కాగా వారి జీవనోపాధిగా బీడీ చేయడం మీద ఆధారపడ్డారు . కనీసవేతనాలు, బీమా ఆరోగ్య పథకాలు ప్రవేశపెట్టాలని ఆ కార్మికులు కోరుతున్నారు . ఎప్పటిలోగా ఈ కార్యక్రమం చేస్తారు ? చెప్పాలని కోరుతున్నాను .
ఉ.11.30

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః బీడీ కార్మికుల గురించి చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను, దీనిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎల్.రాజారావు (పాడేరు) ః అధ్యక్షా, ఇక్కడ పేదరికంతో బాధ పడుతున్న ఎస్.సి.,ఎస్.టి.., బి.సి., వర్గాల వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో కొన్ని ప్రత్యేక సదుపాయాలను మన భారత రాజ్యాంగం కల్పించడం జరిగింది. అయితే కొంత మంది ఎస్.సి.,ఎస్.టి.., బి.సి.,కులాల పేరుతో బోగస్ సర్టిఫికెట్లను తీసుకుని, వాటి ఆధారంగా ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఉద్యోగాలను తెచ్చుకోవడం జరిగింది. దీనికి సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ గిరిజన ఉద్యోగుల సంఘం కాని, గిరిజన విద్యార్థుల సంఘం కాని, వివిధ ప్రజా సంఘాలు కాని ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విధంగా కొన్ని గిరిజన కులాల పేరు మీద సుమారుగా 6000 మంది ఉద్యోగాలు చేస్తున్నారు. వారి క్యాస్ట్ సర్టిఫికెట్లను రద్దు చేయవలసిందిగా ప్రభుత్వానికి ఫిర్యాదులను అందజేయడం జరిగింది. అయితే దాని మీద ఈ రోజు వరకూ దర్యాప్తు చేయడం జరగలేదు. బోగస్ క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇచ్చిన అధికారుల మీద చర్య తీసుకోలేదు. అందువల్ల నేను కోరేదేమిటంటే, బోగస్ క్యాస్ట్ సర్టిఫికెట్లు పొందిన వారి సర్టిఫికెట్లను రద్దు చేయాలి, ఆ విధంగా ఆ సర్టిఫికెట్లు ఇష్యూ చేసిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః ప్రభుత్వం బోగస్ సర్టిఫికెట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తుంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు (సిరిసిల్ల) : అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో మిడ్ మానేరు డ్యామ్ నిర్మాణం చేయబోతున్నాము. వరద కాల్వ అయితే తయారైంది కాని, ఆ నీటిని కాపాడుకోవ డానికిగాను మిడ్ మానేరు డ్యామ్‌ను త్వరగా నిర్మాణం చేయవలసిన అవసరం వుంది. ప్రభుత్వాన్ని దాని మీద తదుపరి చర్యలు తీసుకోమంటే అందులో దాదాపుగా 18, 19 గ్రామాలు పాక్షికంగానూ, పూర్తిగానూ మునిగిపోయే వాటికి చెల్లించవలసిన నష్ట పరిహారం గురించి తేల్చలేదు. కలెక్టర్ గారు ప్రాథమికంగా అంచనాలు వేసుకుని, ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్‌ను ఆధారంగా చేసుకుని చేసిన ప్రతిపాదనలు రైతులకు ఏ మాత్రమూ అనుకూలంగా లేవు. రైతులు వాటి మీద తమ యొక్క పూర్తి వ్యతిరేకతను తెలియజేసారు.

ఇరిగేషన్ శాఖా మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికీ తమ గోడును పదే పదే చెప్పడం జరిగింది. లబ్ది పొందే రైతుకు ఎంత ప్రయోజనం వుంటుందో, అంతకంటే ఏ మాత్రమూ తక్కువ కాకుండా, ముంపు గ్రామాలకు సంబంధించిన రైతులకు కల్పిస్తామని ప్రభుత్వం అనేకసార్లు వాగ్దానం చేసింది. కాని విషయం తేల్చకుండా కాలయాపన చేయడం జరుగుతోంది. ఏ విధంగా, ఏ పద్ధతులలో ఈ నిర్ణయాన్ని చెబుతున్నారో ప్రభుత్వం ఇంకా స్పష్టం చేయలేదు. నార్మల్‌గా కలెక్టర్ గారు పంపించిన కాగితాలు పైకి రావడం, ప్రభుత్వం వాటిని ఆమోదించడం జరిగినట్లయితే రైతులకు తీరని అన్యాయం జరుగుతుంది.

అందుకే, ఈనాటి పరిస్థితులలో ధరలు చాలా పెరిగిపోయాయి కాబట్టి లబ్ది పొందే వాడి లబ్ది కూడా పెరిగే అవకాశాలు వున్నాయి కాబట్టి ముంపు గ్రామాల రైతులకు వెంటనే వారికి నష్టం లేని పద్ధతులలో నష్ట పరిహారం చెల్లించాలి. ముంపు ప్రాంతాలలోని రైతాంగం చాలా నిరాశలో, నిస్పృహలో వున్నారు కాబట్టివారి ఆందోళనను ప్రభుత్వం గమనించాలని, ముఖ్యమంత్రి గారు ఇక్కడే వున్నారు కాబట్టి వారి దృష్టిని సారించి త్వరగా దీనిపై చర్య తీసుకోవడానికి ఏర్పాట్లు చేయాలని, ఆ విధంగా ఏర్పాట్లు చేసి త్వరితగతిన ప్రాజక్ట్ నిర్మాణానికి దోహదం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : రైతులకు, నిర్వాసితులకు కూడా న్యాయం జరిగే రీతిలో ప్రభుత్వం వ్యవహరిస్తుంది.

## సంతాప తీర్మానములు

### 1. మాజీ శాసన సభ్యులు శ్రీ బి.రామసుబ్బారెడ్డి గారి మృతి పట్ల

MR. SPEAKER : This House places on record its deep sense of sorrow at the demise of Sri B.Ramasubba Reddy, former Member of the A.P. Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri Ramasubha Reddy was born in 1926. He represented as M.L.A from Kanigiri Assembly Constituency in Prakasham district during 1978-1983. He did lot of service for the development of his Constituency. He passed away on 18th December, 2006 at the age of 80.

### మాజీ శాసన సభ్యులు శ్రీ గ్రంధి మాధవి గారి మృతి పట్ల

This House places on record its deep sense of sorrow at the demise of Smt. Grandhi Madhavi, former Member of the A.P. Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Smt Grandhi Madhavi was born on 17th November, 1953. She represented as M.L.A from Visakhapatnam I Assembly Constituency in Vishakapatnam district during 1983-1984. She did lot of service for the development of her Constituency. She passed away on 19th December, 2006 at the age of 53.

Let us observe silence for 2 minutes as mark of respect to the departed souls.

(The House observed silence for 2 minutes Nem com)

ఉ.11.40

## అర్జీ సమర్పణ

శ్రీ కె.సుబ్బారాయుడు (నర్సాపురం) ః అధ్యక్షా, మా నియోజక వర్గంలో దేవుడితోట గ్రామంలో ఘంటా రామారావు అనే వ్యక్తికి ఒక చిన్న యాక్సిడెంట్ అయింది. వారికి వైద్య ఖర్చుల నిమిత్తం .....

( మైక్ కట్ చేయబడింది, పిటిషన్‌ను పంపారు )

## ప్రభుత్వ బిల్లు

## 1. 2006, జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (రెండవ సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

HON'BLE MINISTER FOR REVENUE (SRI DHARMANA PRASADA RAO): I beg to move:

" That the payment of salaries and pension and removal of dis-qualifications (second amendment) Bill, 2006 be taken into consideration"

MR. SPEAKER : Motion moved.

శ్రీ వై.రామకృష్ణుడు ః సర్, ఈ బిల్‌ను తరువాత తీసుకోమనండి, వాటికి తొందరేమీ లేదు. మేము పవర్ గురించి డిమాండ్ చేసాము. పవర్ ఇష్యూ వుంది, ప్రైస్ రైజ్ ఇష్యూ వుంది, వరదల గురించి మంత్రి గారు సమాధానం చెప్పాలి. మీరు బిల్స్‌ను రేపు తీసుకున్నా, మేము సహకరిస్తాము.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, ఇది పెద్ద విశేషం ఏమీ కాదు. 2001 వ సంవత్సరంలో రాగ్యానాయక్ గారు చంపబడినపుడు చర్చ జరిగిన సందర్భంలో సెక్యూరిటీ అలవెన్స్ క్రింద ప్రతి సభ్యుడికీ వెహికిల్ ప్రొవైడ్ చేయడానికి అవసరమైన ఖర్చు క్రింద రు.15000 శాంక్షన్ అయింది. అప్పటి నుంచి ఇప్పటి దాకా గవర్నమెంట్ ఆర్డర్స్ మీదనే చెల్లించడం జరుగుతోంది. ఇదేమీ కొత్తది కాదు, 5 నిమిషాలలో అయిపోతుంది కనుక, టెక్నికల్ ప్రాబ్లమ్ వుండకూడదని దీనిని పెట్టడం జరిగింది.

శ్రీ వై. రామకృష్ణుడు ః సర్, బిల్ పాస్ చేస్తున్నారా, It is not moved for consideration yet.

MR. SPEAKER : No, no. He has moved for consideration only. He mentioned the aims of the Bill. This is a very small Bill. Government issued G.O., earlier and now it has to come in the form of a small amendment.

SRI Y. RAMAKRISHNUDU: We have no objection. రేపు కూడా టైమ్ వుంది కాబట్టి రేపు ఏ టైమ్‌లో అయినా పాస్ చేసుకోవచ్చు. ఇప్పుడు మనకు పవర్, ఫ్లడ్స్, ప్రైస్ రైజ్ సబ్జెక్ట్‌లు వున్నాయి కాబట్టి వాటిల్లో ఏదైనా ముందర టేకప్ చేస్తే బాగుంటుంది.

MR.SPEAKER : Now that is moved. The question is:

" That the Andhra Pradesh payment of salaries and pension and removal of disqualifications (second amendment) Bill, 2006 be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**<u>CLAUSES 2-7, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE</u>**

MR.SPEAKER : The question is :

"That Clauses 2-7, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The motion was carried and Clauses 2- 7, Clause1, Enacting Formula and Long Title were added to the Bill.

HON'BLE MINISTER FOR REVENUE (SRI PONNALA LAXMAIAH): Sir, I beg to move:

" That the Andhra Pradesh payment of salaries and pension and removal of disqualifications (second amendment) Bill, 2006 be passed".

(PAUSE)

MR. SPEAKER : Motion moved. The question is:

" That the Andhra Pradesh payment of salaries and pension and removal of disqualifications (second amendment) Bill, 2006 be passed".

(PAUSE)

The motion was carried and the Bill was passed.

MR.SPEAKER : Now Tea break for 10 minutes.

(The House adjourned at 11.42 a.m. for tea break for 10 minutes)

(The House reassembled at 11.59 A.M )
( The Hon'ble Speaker was in the Chair.)

## సభా కార్యక్రమము

MR. SPEAKER: Reply by Minister for Revenue on Floods.

శ్రీ కె. రోశయ్య :-అధ్యక్షా, నిన్న సుదీర్ఘంగా మాట్లాడుకొన్న తరువాత, ఒక రకమైన ఏర్పాటు చేసుకొన్నాము. సాయంత్రం గవర్నమెంట్ బిల్స్ అయిపోయిన వెంటనే పోతిరెడ్డిపాడు తీసుకొందామని, తరువాత ధరల గురించి చర్చించుకొందామని, ఆ తరువాత ఫ్లడ్స్ మరియు డ్రౌట్ గురించి మాట్లాడుకొందామని అనుకొన్నాము. వాటికి అవకాశం రాకుండా పోయింది. గవర్నమెంట్ బిల్స్ అయిన తరువాత సభ అడ్జర్న్ కావడం జరిగింది. ఇంకా పెండింగ్ ఇస్యూస్ చాలా ఉన్నాయి. రెండు అంశాలు 304 నిబంధన క్రింద చర్చించాల్సి ఉంది. అవి సభ ప్రారంభమైన మొదటి రోజు నుండి వస్తున్నాయి. ఇంతవరకు చర్చకు రాలేదు. ప్రతి అంశం కూడా ముఖ్యమైనదే. పవర్‌కి సంబంధించిన అంశం కూడా ముఖ్యమైనదే. నిన్న మీరైతే as Speaker మినిట్స్ క్రింద నోట్ చేయిస్తున్నాను అనే మాట చెప్పారు. కాబట్టి as agreed unanimously ఆ ప్రయారిటీని మెయింటేన్ చేద్దాము. ఆ ప్రయారిటీని మెయింటేన్ చేసేప్పుడు, నార్మల్‌గా నిన్న కావాల్సింది కాలేదు. I leave it to the Chair మీరు సభాపతి మీరు గౌరవప్రదంగా మీకు ఆ బాధ్యత ఉంది కాబట్టి మేరే నిర్ణయం చేయాలి.

మ. 12.00

నా రిక్వెస్టు మాత్రం మామూలుగా ఈ వేళ ఉన్నటువంటి ఎజెండా ప్రకారంగా 304 లు టేకప్ చేయాలి. లేదూ తాము ఇంకొక రకంగా నిన్న తాము నిర్ణయించిన ప్రకారం లెఫ్ట్ఓవర్ అయిన బిజినెస్ కింద ఫ్లడ్సు వాటి కింద డిస్కషను పెడతామంటే ఏమీ నేను అడ్డు రాను, అభ్యంతరం చెప్పేవాడిని కాదు. తమ సలహాను ప్రభుత్వం విని మీరు ఎలా చెబితే అలా చేద్దాం. ఈ వేళ కానీ లేకపోతే రేపు అయినా సరే 304లు రెండూ కూడా చేద్దాము. రేపసైనా ఇవి వచ్చేట్లుగా తమరు చూడాలని నేను మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Listen to me. రోశయ్య గారూ మీరు చెప్పినట్లు నిన్న మనం తీసుకున్న నిర్ణయం ఫ్లడ్స్‌పై చర్చ. ఆ చర్చ కంప్లీట్ చేసిన తర్వాత 2 స్టేట్‌మెంట్స్ ఉన్నాయి. పోతిరెడ్డిపాడు పైన, ఇంకోటి ధరల పెరుగుదల పైన. ఆ రెండు పూర్తి చేసుకోవాలని మనం అనుకున్నాము. మళ్లీ ఈ రోజు కొత్తగా పవర్ వచ్చింది. అది డ్రౌట్‌లో లింకప్ చేసి మాట్లాడుకుందాము అనుకున్నాం . మీకు మార్నింగ్ ఈ విషయం ఇన్ఫాం చేయడం జరిగింది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) : సార్ ఆ రోజు పానెల్ స్పీకర్ ఉన్నారు. వారు ఫ్లడ్సు డిస్కషన్ సందర్భంగా మీ అధికార పార్టీ నుంచి నలుగురు మాట్లాడారు. మా పార్టీ నుండి ఒక్కరే మాట్లాడారు. ఇద్దరు మెంబర్సుకైనా చెరి 5 నిమిషాలు అయినా మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని అడిగాము. ఆ రోజు సభ అడ్జర్న్ అయింది.

MR. SPEAKER: Well, if you wanted it separately then I will work it how to give it separately and that also will be kept in view. Now, we will have reply from the Minister for Revenue on Floods and close the issue. After that we will take up all the statements which are assured. We have decided in the BAC with regard to Pothireddipadu and price rise. They will be taken up. Let the Minister reply now. If you want clarifications you can seek. Reply by the Minister.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : సార్ ఆ రోజు అధికార పార్టీ నుంచి నలుగురు మాట్లాడారు. మా పార్టీ నుండి ఒక్కరే మాట్లాడారు. ఇద్దరు మెంబర్సుకైనా చెరి 5 నిమిషాలు అయినా మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని అడిగాము. కాబట్టి ఆ వైపు నుంచి నలుగురు సభ్యులు మాట్లాడారు. కనీసం మా వైపు నుంచి ఇద్దరు సభ్యులకు అయినా అవకాశం కల్పిస్తే బాగుంటుంది.

MR. SPEAKER: We can take up clarifications. will him clarifications. After that we will take up clarifications. Let the reply come. After the reply you can seek clarifications. : After reply I will give you chance for clarifications. I will come to you: అచ్చెన్నాయుడు గారూ, మినిష్టరు గారి రిప్లై అయిన తర్వాత ఫస్ట్ మీరు క్లారిఫికేషన్సు రైజ్ చేయండి.

## లఘుచర్చ

## ఇటీవల వచ్చిన వరదల కారణంగా సంభవించిన నష్టం గురించి (కొనసాగింపు)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఆ రోజు కూడా ప్రారంభించిన తర్వాత హౌస్ అడ్జర్న్ చేయడం జరిగింది కనుక అది కంటిన్యూ చేస్తాను. ఏమైనా క్లారిఫికేషన్సు ఉంటే వారు అడిగితే తర్వాత సమాధానం చెబుతాను.

MR. SPEAKER: I will come backs to you. I have told you that I will give opportunity for seeking clarification.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, చర్చలో పాల్గొన్నటువంటి గౌరవ సభ్యులు : డి. నరేంద్ర కుమార్, బి. వేదవ్యాస్, ఇ. రాజేందర్, మల్లికార్జున్, పాతూరి రామయ్య, నజీర్ వలీ గారు, సి. రాజారావు గారు, బుద్ధ ప్రసాద్ గారు, జి.కిషన్ రెడ్డి గారు, డి. వెంకటేశ్వర రావు గారు, ఈ చర్చలో పాల్గొన్నారు. వారందరికీ నా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. ఇది సభ్యులందరికీ తెలిసినటువంటి విషయమే. ఆంధ్ర ప్రదేశ్ అతి పెద్ద తీరం కలిగిన రాష్ట్రం . దేశంలోనే ఇది అత్యంత పెద్ద తీర ప్రాంతం కలిగిన రాష్ట్రం . ఆ రాష్ట్రాలలో మన ఆంధ్ర ప్రదేశ్ రెండవ స్థానంలో ఉంది. ఈ తీర ప్రాంతాలలో తరచూ సైక్లోన్స్, తుఫానులు వస్తున్న సందర్భంగా వస్తున్న నష్టాలు కష్టాలను మనం చూస్తూనే ఉన్నాం. 1030 కి.మీ తీర ప్రాంతం, దాని వెంబడి ఉన్న పరిసర గ్రామాలలో నివసించే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భం మనకు చాలా బాధ కలిగిస్తుంది. 1977 వ సంవత్సరం నుంచి చూస్తే 30 సంవత్సరాలలో 40 సార్లు తీవ్రమైన తుఫానుల కారణంగా ఈ

రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు, బాధలు పడుతున్నారు. ఒక సంవత్సరంలో 3 సార్లు, 4 సార్లు ఈ విధంగా తుఫానులు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి.

ఈ సంవత్సరం మనం చూసినట్లయితే, 3 సార్లు తీవ్రంగాను, కొంత తక్కువ స్థాయిలో 2 సార్లు మొత్తం 5 సార్లు తుఫానులు వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా తమకు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనవలసి రావడం మనవకు సర్వ సామాన్యం అయిపోయిన విషయం . ఈ సంవత్సరం భారీ వర్షాలలో నష్ట పోయిన వారిని అన్ని విధాలుగా ఆధుకోవడానికి పెద్ద ఎత్తున ప్రభుత్వ యంత్రాంగం ముందుకు వచ్చి బాధితులను
ఆదుకునేందుకు ప్రయత్నం చేయడం జరిగింది.

ఈ సంవత్సరంలో తేది 2-8-2006 న శ్రీకాకుళం జిల్లా లో ను, తేది 5-8-2006 న రాష్ట్రంలోని 15 జిల్లాలలో భారీ వర్షాలు , తుఫాను రావడం మూలంగా 165 మంది ప్రజల ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు. రూ. 488.60 కోట్ల పంటల నష్టం జరిగింది. తేది. 14-9-2006 న ఈ సంవత్సరం 12 జిల్లాలలో ప్రజలు ఇబ్బందులు పడవలసి వచ్చింది. అలాగే తేది 22-9-06 కలసి 12 జిల్లాలలో సుమారు 52 చనిపోవడం జరిగింది. రూ. 257,69 కోట్లు పంట నష్టం జరిగింది. తేది 28-10-06 నుంచి భారీ వర్షాలు మొదలై 5 జిల్లాలలో 4 వ తేదీ నుంచి ఆ భారీ వర్షాలు కంటిన్యూ అయ్యాయి. దానిలో 41 మంది జన నష్టం జరిగింది. రూ. 592.36 కోట్ల పంట నష్టం జరిగింది. పెద్ద ఎత్తున ఈ సంవత్సరం జన నష్టం కూడా జరిగింది. దాదాపు 258 మంది ప్రాణాలు కోల్పోయారు. రూ. 1338 కోట్ల పంటకు నష్టం జరిగింది. రాష్ట్రంలో ఇంత పెద్ద నష్టం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. తేది 30-10-06 న చీరాల, బాపట్లల మధ్య తీరం దాటింది. దీనివల్ల, గుంటూరు,
కృష్ణా, ప్రకాశం జిల్లాలలో తేది. 29-10-06 నుంచి తేది. 4-11-06 వరకూ అత్యధిక వర్షపాతం నమోదు అయింది. గడచిన 50 సంవత్సరాలలో ఇంత పెద్ద ఎత్తున వర్షాలు కురిసిన సందర్భం , దాని ప్రభావం వల్ల 3 జిల్లాలలోనూ, దానికి అటూ ఇటూ ఉన్న మరి కొన్ని జిల్లాలలోనూ ఈ నష్టం పెద్ద ఎత్తున జరిగింది. 121 మండలాలు, 1803 గ్రామాలు దీనికి దెబ్బతిన్నాయి. 2 లక్షల 77 వేల 377 కుటుంబాల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. 41 మంది జనాలు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లు 16,962 అయితే, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు 78 ,256 ఉన్నాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అలాగే ఈ సందర్భంలో ముఖ్యమంత్రి గారు భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంలో కూడా , అక్కడకు హెలికాప్టరు కూడా వెళ్ల లేని పరిస్థితిలో సైతం రోడ్డు మార్గాన, రైలు మార్గంలోనూ ప్రయాణించి ఆ ప్రాంతాలను పర్యటించారనీ, ఆ విధంగా వారు అక్కడి అధికారులను అందరినీ ఉత్సాహపరిచే కార్యక్రమం చేసి సమర్థ వంతంగా అ్కకడి అధికారులు తమ బాధ్యతలను నిర్వర్తించడానికి పురికొల్పడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. బాధ్యతలను కలసి కట్టుగా తీర్చుకోవడంలో తీసుకోవలసిన చర్యలను సరైన సందర్భంలో సముచితమైన నిర్ణయం తీసుకోవడం ద్వారా వీలైనంతవరకూ భారీ నష్టాన్ని , ఆస్తి నష్టాన్ని తగ్గించడానికి సర్వ విధాలుగా ప్రయత్నం చేయడం ఈ సందర్భంలో సాధ్యమైందని కూడా తెలియజెస్తున్నాను. తేది. 7-11-06 న భారత కేంద్ర హోం మంత్రి గారు కూడా ఈ అన్ని ప్రాంతాలనూ రోడ్డు మార్గాన, హెలికాప్టర్ ద్వారా కొన్ని ప్రాంతాలను పర్యటించడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. హైదరాబాదులో ఉన్నత స్థాయి అధికారుల సమీక్ష కూడా ముఖ్యమంత్రి గారి సమక్షంలో చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

మరమ్మత్తుల కింద 430.07 శాశ్వత మరమ్మత్తులు రూ. 5,818.66 కోట్ల మొత్తం 6,242 కోట్ల రూపాయలు ప్రభుత్వం అందించడం జరిగింది. సహజంగానే ఇంత పెద్ద ఎత్తున నష్టం జరిగినప్పుడు ఒక శాశ్వత స్థాయి కార్యక్రమం చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ నివేదికను ప్రాథమికంగా కేంద్ర ప్రభుత్వానికి అందించడం జరిగింది అని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మ.12.10

కేంద్ర బృందం నష్టాలకు అంచనాకు 9.11.06 నుంచి 11.11.06 వరకు తుఫాను ప్రాంతాలను అధికారులను సందర్శించారు. ఆ ప్రాంతాల్లో ఉండి జరిగిన నష్టాలు అంచనా వేసినారు. ఇవి అన్ని స్వయంగా ప్రధాన మంత్రికి, క్యాబినెట్ సబ్‌కమిటి మంత్రులకు, గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా చెప్పడం జరిగింది. తర్చుగా ఈ ప్రాంతాల్లో జరుగుతున్న నష్టాలు కారణాలను అన్వేషించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలనే ఆలోచనతోనే ఈ శాశ్వతమైనటువంటి మరమత్తులు అనేది ఈ నివేదికలో పొందుపర్చడం జరిగింది. నిజానికి చాలా సందర్భాలలో ఒకరోజు, రెండవ రోజు భారీ వర్షం కురిసి గాలివాన వస్తే అధికారులు అట్లాంటి సందర్భంలో పెద్ద ఎత్తున ఆదుకోవడానికి అవకాశం వుంటుంది. కాని ఇక్కడ సందర్భం ఏమిటి అంటే సుమారు 6 రోజులు భారీ వర్షం కురిసింది. ఒకఊరి నుంచి ఇంకోఊరికి ఉండేటటువంటి రోడ్డు లింక్ కూడా తెగిపోయినటువంటి పరిస్థితుల్లో ఒక ప్రాంతం నుంచి ఒక ప్రాంతానికి సమాచారం వెళ్లనటువంటి పరిస్థితుల్లో కంటిన్యూస్‌గా బోరుమని కురుస్తున్నటువంటి వర్షంలో ప్రభుత్వ యంత్రాంగం జిల్లా యంత్రాగం చాలా పెద్ద ఎత్తున వారి శాయిశక్తులా పని చేసినారు. ఈ సందర్భంగా సహాయక చర్యలకు అక్కడ ఉండేటటువంటి వారికి అందించడానికి గ్రామాల్లో వారి అవసరాలు తీర్చడానికి రెండు హెలిక్యాప్టర్లను అద్దెకు తీసుకొని వెంటనే సహాయక శిబిరాలకు తరలించడం జరిగింది. సహాయక శిబిరాలకు తరలించిన కుటుంబాలు సుమారు 79,324 కుటుంబాలు వుంటే 567 సహాయక శిబిరాలను చాలా కాలం ఏర్పాటు చేసి వారికి అవసరమైన అన్ని సదుపాయలు అందించే కార్యక్రమం జరిగింది. రెండు లక్షల 72 వేల మంది ఈ శిబిరాలలో తలదాచుకొన్నటువంటి పరిస్థితులు ఉత్పన్నం అయినది. వైద్య శిబిరాలు 2933 పెట్టడం జరిగింది. 1387 వైద్య బృందాలను ఏర్పాటు చేసింది. పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసినాము. పెద్దఎత్తున వీరికి అవసరమైన సహాయాన్ని అందించే ప్రయత్నం ప్రభుత్వ యంత్రాగం ప్రభుత్వ ఆదేశాల మేరకు చేసినటువంటి కార్య క్రమాన్ని చేయడం జరిగింది. ప్రతి బీద కుటుంబానికి 20 కిలోలు చొప్పున 13, 638 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేయడం జరిగింది. బాధిత కుటుంబాలకు 5 లీటర్ల చొప్పున 2,207 కిలోలీటర్ల కిరోసిన్ పంపిణీ చేయడం జరిగింది. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు పరిహారం రెండు వేల రూపాయలు మరొక వెయ్యి రూపాయలు మొత్తం మూడు వేల రూపాయలు పరిహారం అందించడం జరిగింది. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు కూడా 1200 రూపాయలు మరొక వెయ్యి రూపాయలు కలిపి 2,200 రూపాయలు అందించడం జరిగింది. చేనేత కార్మికులకు వారి మగ్గాలకు ఇటు నూలుకు వారి టాప్స్‌లో నీరుపోయి తడ్చిపోయినందువల్ల పిట్సులో నీరు వెళ్లడంవలన వారికి 2 వేల రూపాయలు అందించే కార్యక్రమం పెద్ద ఎత్తున చేయడం జరిగింది. నేను కూడా శిబిరాలను చూసినప్పుడు సహాయాన్ని పొందినటువంటి వ్యక్తులు అయితే సంతృప్తి వ్యక్తం చేశారు. వారు ప్రభుత్వ యంత్రాంగం చేసినటువంటి పనితీరు స్థానిక ప్రతినిధులు ఇచ్చినటువంటి సహాకారాన్ని శాసన సభ్యులు కాని ప్రజాప్రతినిధులు కాని వారి వెంబడే కష్టాలోవుంటే సందర్భాన్ని వారు జ్ఞాపకం చేసినప్పుడు మాకు కూడా చాలా సంతోషం వేసింది. కష్టాలో ఉండేటప్పుడు ప్రతినిధులు అంత వారి ఎదురు వుండి వారిని ఆదుకొనే ప్రయత్నం చేశారు సక్సెస్‌పుల్‌గా జరిగింది. సహాయక శిబిరాలలో సహజంగా సంతృప్తి వ్యక్తం కాదు

కాని దానికి భిన్నంగా నేను పరిశీలన చేసినప్పుడు అన్నీ ప్రాంతలలో కూడా అట్లాంటి అభిప్రాయం వ్యక్తం అయినదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. తాత్కాలిక మరమత్తులు ఇప్పటివరకు విడుదల చేసిన మొత్తాలు ఒకసారి చూసుకుంటే తాత్కాలిక మరమత్తుల కోసం 30 కోట్ల రూపాయలు, నీటిపారుదల శాఖకు 17.61 కోట్ల రూపాయలు, పంచాయితీరాజ్‌కు 18.23 కోట్ల రూపాయలు, ఎక్స్‌గ్రేషియా తాత్కాలిక సహాయం క్రింద 63 కోట్ల రూపాయలు, ఇన్‌పుట్సు సబ్సిడీ క్రింద 20 కోట్ల రూపాయలు, విత్తన రాయితీల క్రింద1.83 కోట్ల రూపాయలు, చేనేత కార్మికులకు 3.17 కోట్ల రూపాయలు, మొత్తం 153.84 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. ఇన్‌పుట్ సబ్సిడీ 48 కోట్ల రూపాయలు ఫైల్ సర్క్యులేషన్‌లో వున్నది. అది కూడా విడుదల చేయడానికి సిద్ధంగా వున్నదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. పంటలు కొన్ని ప్రాంతాలలో గుంటూరు, కృష్ణా జిల్లాలలో ఒకవైపు పంట అంతా సౌత్‌వెస్టు మాన్‌సూన్‌లో నాటినటువంటి పంటలు కనుక అవి కోతకు సిద్ధమైనటువంటి ప్రాంతం, ప్రకాశం జిల్లాలో నెల రోజులు ముందు, 15 రోజుల ముందో నాట్లు వేసిన సందర్భం . ప్రకాశం లాంటి జిల్లాల్లో రెండవ పంట పెట్టుకోడానికి సుమారు 24.400 క్వింటాళ్లు విత్తనాలు స్టాక్ చేయగా ఇప్పటివరకు 13,507 క్వింటాళ్లు పంపిణీ అయినాయి ఇంకా కొనసాగుతుంది. ఇన్‌పుట్స్ సబ్సిడీ కోసం సుమారు రెండు కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. తుఫాను గ్రామాలను ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతం పర్యటించినప్పుడు రైతులకు అస్యూరెన్సు ఇవ్వడం జరిగింది. ఎవరైతే ఇన్సూరెన్సు కవరేజిలోకి వస్తారో,ప్రీమియం చెల్లించినారో వారి అందరికి ఇన్సూరెన్సు ఇప్పించడానికి సంబంధిత సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం నెగోషియేషన్సు చేస్తామని చెప్పి వారి అందరికి ఇన్సూరెన్సు ఇప్పించే ప్రయత్నం చేస్తామని చెప్పి ఈ సారి ఏమి చేసినాము అంటే 1803 గ్రామాలను ఐడింటిఫై చేసి ఆ గ్రామాలను నోటిఫై చేయడం జరిగింది. తుఫానుకు గురైనటువంటి గ్రామాలుగా గుర్తించినాము. సుమారుగా తూర్పుగోదావరి జిల్లాలో 309, కృష్ణా జిల్లాలో537, పశ్చిమ గోదావరి జిల్లాలో 301, గుంటూరు జిల్లాలో 461, ప్రకాశం జిల్లాలో 191 గ్రామాలను నోటిఫై చేసి తుఫానుకు గురైనటువంటి గ్రామాలుగా ప్రభుత్వం ప్రకటన విడుదల చేయడం జరిగింది. నోటిఫై చేయడంవల్ల ముందు రైతులకు సహాయం జరుగుతుందని మేము భావిస్తున్నాము. ఇన్సూరెన్సు కల్పించాలి అన్ని ప్రయత్నాలు ప్రభుత్వ పరంగా చేయవలసింది తప్పకుండా ఈ ప్రభుత్వం చేస్తుంది. ఈ ప్రాంతాలలో జరిగిన నష్టం చూస్తే హృదయ విదారకంగా ఉంటుంది. నేను సభ్యులు చెప్పిన దానికి అంగీకరిస్తాను. పంటచేతికి వచ్చిన సమయంలో జరిగిన నష్టం చాలా పెద్ద నష్టం జరిగింది. రైతులు కోలుకోలేనంత పెద్ద ఎత్తున నష్టం జరిగింది. నిజంగా ఇలాంటి సందర్భాలలో నష్టపోయిన రైతులకు కేవలం మనం ఇచ్చిన ఇన్‌పుట్స్ సబ్సిడి తాతాలికంగా ఇచ్చిన సహాయంతో వారు మళ్లీ అన్ని రకాల నష్టాల్ని సంపాదించుకోగల్గుతారని నేను అనుకోవడం లేదు. నేనే కాదు ఎవరు కూడా అనుకోరు. ఈ రాష్ట్రంలోనే కాదు, దేశంలో కాని ప్రపంచంలో కాని విపత్తు జరిగిన సందర్భంలో జరిగిన నష్టాల్ని ఆ ప్రభుత్వాలు సమకూర్చినటువంటి సందర్భాలు లేవు. మనం నివేదికలు తయారు చేసినా నివేదికల్లో కనిపించిన అంశాలను పరోక్షంగా జరిగిన నష్టం, వ్యవసాయనికి జరిగిన నష్టం, కూలీలకు జరిగిన నష్టం, కార్మికులకు జరిగిన నష్టం, అనేక రెట్లు వుంటుంది. అది అంచనాకు దొరకనటువంటిది, పెద్దఎత్తున జరిగిన నష్టాన్ని ప్రభుత్వం కూడా అంగీకరిస్తుంది. ప్రజలు ఎన్నుకున్నటువంటి ప్రభుత్వాలు ఏమి చేయాలంటే వారు మళ్లీ పునప్రారంభానికి అవసరమైన సహకారం అందించడం ఒకటి. అంటే ఇలాంటి సందర్భాలలో జరిగిన నష్టం నివారించడానికి శాశ్వతమైన చర్యలు బాధ్యతకల్గిన ప్రభుత్వాలు చేయాలని ఈసందర్భంగా మేము గుర్తించినామని మనవిచేస్తున్నాను. ఆ ప్రాంతాలలో రైతాంగం కృష్ణా, ప్రకాశం, గుంటూరు, జిల్లాలో పర్యటన చేసినప్పుడు నాడు నష్టపోయిన సందర్భంలో అక్కడ ఉన్న రైతాంగం బీద కూలీలు వారు చెప్పింది ఏమంటే ఈ ప్రాంతాలలో ఉన్న కెనాల్సిని మోడరైజేషన్ చేయకపోతే ఈ సమస్య పరిష్కారం కాదు. ఈ ఒక్క సంవత్సరం పంట పోయింది

కేవలం ఈ పంటకే ఏదైనా కాని సహాయం చేయాలని మా విజ్ఞప్తి కాదు. దీని కంటే ముఖ్యమైనది శాశ్వత ప్రాతిపదికన ఇలాంటి సందర్భాలలో పంటపోకుండా వచ్చినటువంటి వరద నీరుని సముద్రంలోకి వెళ్లేటట్లువుంటే బాగుంటుందని మేము దశాబ్దాలుగా కోరుతున్నాము. ఈ కార్యక్రమం జరగలేదు అటువంటి ఆవేదన వారు ఈ సందర్భంగా వ్యక్తం చేయడం జరిగింది. నిజమే అని మాకు కూడా అనిపించింది. మాకు చిన్న చిన్న సహాయాలు వీటికంటే శాశ్వతం చేసే కార్యక్రమం ద్వారా మాత్రమే మనం దీనిని నిరోధించగ ల్గుతాము. రేపు సహాయం చేసి మళ్లీ వచ్చే సంవత్సరం కూడా ఇలాంటి వర్షపాతం ఉంటే మరొకసారి నష్టపోయే ప్రమాదం వుంది. ఇలాంటి సందర్భాలలో ప్రభుత్వానికి బాధ్యతాయుతంగా అలోచించవలసిన అవసరం వుంది.
మ.12.20

శాశ్వతమైన మరమ్మత్తులంటే వేలాది కోట్లు అవసరం కావచ్చు. అది ఒకే సంవత్సరంలో పూర్తికాని కార్యక్రమం కావచ్చు. ఇటువంటి ప్రకటన చేయటాన్ని కొంతమంది హాస్యాస్పదంగా మాట్లాడవచ్చు. కాని బాధ్యతాయుతంగా ఉండే ప్రభుత్వాలు అటువంటి శాశ్వత మరమ్మత్తుల విషయాలను విస్మరిస్తే ప్రజలను మోసగించటమే అని అనుకుంటున్నాను. నాడు ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు ఒక ప్రకటన చేయటం జరిగింది. ఆ ప్రాంతాలలో కాలువలు కూడా నష్టానికి కారణమయ్యాయి. సుమారు 150 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేయబడ్డ వ్యవస్థ అది. కృష్ణా, గోదావరి డెల్టాలన్నీ పూడికతో నిండిపోయాయి. ఇంత పెద్దయెత్తున వర్షం పడినప్పుడు ఆ వర్షపునీటిని సముద్రానికి తీసుకెళ్లే పరిస్థితి లేకుండాపోయింది. సముద్రానికి ఆటు, పోటు ఉంటాయి. సముద్రపు ఒడ్డున ఉన్న జిల్లాలలో, మండలాలలో కురిసిన వర్షపాతం ఒక ఎత్తయితే ఆ ముందు రోజులు పోటు ఉండే రోజులు కావటంవలన వాటర్ స్టాగ్నేట్ అయిపోయింది. పెద్దయెత్తున గ్రామాల్లో, పంటపొలాల్లో నీరు నిల్వ ఉండి అవి పూర్తిగా ధ్వంసం అయిపోయాయి. అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్నటువంటి కాలువల మోడ్రనైజేషన్‌గురించి రైతాంగం అడిగారు. దానిపై ముఖ్యమంత్రిగారు చలించి ఒక ప్రకటన చేశారు. ఆ ప్రాంతాలలో శాశ్వతమైన కార్యక్రమం తీసుకోవాలనే ఉద్దేశ్యంతో కృష్ణా, గోదావరి డెల్టాలను ఆధునీకరిస్తామని అక్కడే ప్రకటించటం జరిగింది. అధికారులను పిలిపించుకుని ఆనాడే చెప్పటం జరిగింది. దీనికోసం ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని ఎక్స్‌పర్ట్స్‌తో ఈ పనిచేయించాలని ముఖ్యమంత్రిగారు అధికారులను ఆదేశించటం జరిగింది. 150 సంవత్సరాలుగా పనిచేస్తున్న సిస్టమ్‌ను మోడ్రనైజ్ చేయాలంటే భవిష్యత్తులో అది ఎక్కువ కాలం ఉండాలనే ఉద్దేశ్యంతో ఎక్స్‌పర్ట్స్‌ను రాష్ట్రప్రభుత్వం నియమించింది. బి. రోశయ్యను ఛైర్మన్‌గాపెట్టి, జె.ఎల్. మూర్తి, బి.పి. వెంకటేశ్వర్లు, పి. సాంబశివరావు, అలాగే ఎ.వి. సూర్యనారాయణమూర్తి, ఇంజనీర్–ఇన్–చీఫ్, ఇరిగేషన్‌లతో ఎక్స్‌పర్ట్స్ కమిటీవేసి అన్ని వివరాలతో డీటెయిల్డ్‌గా నివేదిక తయారుచేయమని, మోడ్రనైజేషన్‌కు సూచనలు చేయమని ఆదేశించటం జరిగింది. దీనికి సంబంధించి కేంద్రప్రభుత్వాన్ని కూడా అడగటం జరిగింది. ఆ వివరాలలోకి పోదలచుకోలేదు. కేంద్రప్రభుత్వం ఇస్తుందా, ఏదైనా బ్యాంక్ అసిస్టెన్స్‌కు వెళతామా, లోన్ తీసుకుంటామా, ఇతరత్రా ఏమిచేస్తామనేది సంబంధిత శాఖ మంత్రులు నిర్ణయాలు చేసినప్పుడు ఆ వివరాలను సభకు, సభ్యులకు తెలియచేస్తారు. గోదావరి డెల్టాలో 72 కిలోమీటర్లు, కృష్ణా డెల్టాలో 60 కిలోమీటర్లు ఇరిగేషన్ సిస్టమ్‌కు రూ.2,500 కోట్లు, డ్రైనేజ్ సిస్టమ్‌కు రూ.2,500 కోట్లు, మొత్తం కలిపి సుమారుగా రూ.5,000 కోట్లు పెట్టుబడి పెట్టాలనే అభిప్రాయానికి ప్రాథమికంగా రావటం జరిగింది. ఈ కాలువలన్నీ సుమారు 120 సంవత్సరాల పాతవి. 1991లో సి.ఇ.ఆర్.పి. అనే కార్యక్రమంలో భాగంగా చెన్నారెడ్డిగారి హయాంలో కొంతవరకు మోడ్రనైజ్ చేయటం జరిగింది. 10 సంవత్సరాలపాటు దానిమీద మరలా ఒక్క నయాపైసా కూడా ఖర్చుపెట్టలేదు. అన్ని డ్రైనేజ్‌లు పూడిపోయాయి. కలుపు మొక్కలు కాలువల్లో వచ్చాయి. ఈవిధంగా పూడుకుపోవటంవలన

విపరీతమైన నష్టం జరుగుతోందని రైతులంతా గగ్గోలుపెట్టారు. నేడు అది పూర్తిచేయటానికి ఏర్పాట్లు చేస్తున్నాము. ఈ కాలువలు సుమారు 24.1 లక్షల హెక్టార్ల నీటిసరఫరాకు ఉద్దేశించబడినవి. సామర్ధ్యానికి మించిన నీరు ఎప్పుడు వచ్చినా ఇంత పెద్ద ఎక్స్‌టెంట్ దెబ్బతినే ప్రమాదం ఉంది కాబట్టి నేను ప్రభుత్వం దీనిని ఒక ప్రధానమైన కార్యక్రమంక్రింద ఎనౌన్స్ చేయటం జరిగింది. దానిమీద దృష్టి పెట్టటం జరుగుతోంది.

ఈసభద్వారా ఆ జిల్లాల్లోని రైతాంగానికి మనవిచేస్తున్నాను. ఎన్నో సంవత్సరాలనుండి, దశాబ్దాలనుండి ఎదురుచూస్తున్న కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. రాజశేఖరరెడ్డిగారు మీ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని చూడటానికి, మిమ్మల్ని పరామర్శించటానికి వచ్చినప్పుడు ఎనౌన్స్ చేసిన కార్యక్రమాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాము. ఇప్పటికే ఎక్స్‌పర్ట్స్ కమిటీని నియమించటం జరిగింది. కేంద్రప్రభుత్వానికి అవసరమైన నివేదికలు అందించే కార్యక్రమం చేయటం జరిగింది. అవసరమైన చర్యలు తీసుకోవటానికి ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. విపత్తులలో ఉన్న ప్రజానీకాన్ని ఆదుకోవటంలో ప్రభుత్వం చేయదగ్గ అన్ని ప్రయత్నాలు చేస్తోంది. కేంద్రప్రభుత్వం ఇటువంటి విపత్తులకు సంబంధించి ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక ఫిక్స్‌డ్ ఎమౌంట్ కేటాయిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ఇంత పెద్దయెత్తున విపత్తులు వచ్చినప్పుడు, మొదటగా ఒకటి, రెండు తుఫానులు వచ్చినప్పుడే ఈ మొత్తం పూర్తిగా తీసుకున్నాము. కేబినెట్ సబ్‌కమిటి ఇంకా కూర్చోవాలి. పరిశీలించిన అధికారులు నివేదికలు ఇచ్చిన తరువాత నిర్ణయం తీసుకుంటారు. నాకు నిన్నటికే సమాచారం వచ్చింది. కేంద్రంలో ఇంటర్ మినీస్టీరియల్ అధికారులు నిన్ననే సమావేశమయ్యారని తెలిసింది. ఈరోజుగాని, రేపుగాని కేంద్రస్థాయిలో యూనియన్ గవర్నమెంట్‌లో ఉన్నటువంటి మంత్రుల ఉపసంఘం కూర్చుని రాష్ట్రంలో జరిగిన నష్టాన్ని, వారు సమకూర్చే నిధులను తెలియచేస్తారని ప్రభుత్వం ఆశిస్తున్నది. దానికోసం ప్రభుత్వం ఎదురుచూస్తున్నదని తెలియచేస్తున్నాను. ఇంత పెద్దయెత్తున నష్టం జరిగినప్పుడు బయటనుండి అందే సహాయం ఒకటైతే రాష్ట్రప్రభుత్వం చేయగలిగిన అన్ని ప్రయత్నాలుచేసి సహాయం చేసి వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తుంది.

స్థానికంగా ఉండే ఎమ్.ఎల్.ఎ.లు, గ్రామాలలో ఉండే సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, ఎమ్.పి.టి.సి.లు, ఎమ్.పి.పి.లు, జడ్.పి.టి.సి.లు అందరు కూడా ప్రజలను ఆదుకోవటంలో చాలా చాకచక్యంగా అధికారులతో సమన్వయంచేసి చక్కగా ఆదుకున్నారు. వారందరినీ ప్రభుత్వం తరఫున అభినందిస్తున్నాను. చాలా స్వచ్ఛంద సంస్థలు పనిచేశాయి. ఆరు, ఏడు రోజులు వర్షం కంటిన్యుయస్‌గా కురుస్తూ ఉంటే, కమ్యూనికేషన్ తెగిపోతే, ఒక ఊరినుండి మరొక ఊరికి సమాచారం పోవటానికి వీలులేకుండాపోతే, నదులు, వాగులు, వంకలు తెగి పొంగిపోతుంటే ఆయా గ్రామాల్లో ఉండే చైతన్యవంతులు, యువజన సంఘాలు, అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులందరూ చేయగల సహాయం చేయటంద్వారా వారిని ఆదుకోగలము తప్ప ఉన్నటువంటి కొద్దిమంది ప్రభుత్వ అధికారులు, జిల్లా యంత్రాంగం అన్ని గ్రామాలకు వెళ్లి వారిని ఆదుకోవటానికి అవకాశం ఉండదు. ఇవి కేవలం విమర్శలకై చేసే విమర్శలు తప్ప ఇవి కరెక్ట్ కాదని మనవిచేస్తున్నాను. ఇటువంటి సందర్భాలలో అధికారులు చేసిన పనులను కూడా మనం అభినందించాలి. ఇంత పెద్దయెత్తున భారీవర్షం కురిస్తే వాగులు, వంకలు పొంగితే చైతన్యంగా ఉండటంవలననే, ముందుగా హెచ్చరించటం వలననే, అందరితో సమన్వయం చేసుకోవటంవలననే జన నష్టాన్ని బాగా తగ్గించుకోగలిగాము. వ్యవసాయం, పంట నష్టం అనేది తగ్గించటానికి అవకాశం లేకుండా పోయింది. దీనికి రెండు, మూడు కారణాలు చెప్పవచ్చు. ఒకటి, కంటిన్యుయస్‌గా వర్షాలు కురవటం. రెండవది, అక్కడ ఉన్న డ్రైనేజ్ సిస్టమ్‌కు

నీటిని డిస్‌ఛార్జ్‌చేసే సామర్ధ్యం లేకపోవటం. మూడవది, ఆ ప్రాంతంలో సముద్రం ఆటు కలిగి ఉండటం దురదృష్టంగా పరిణమించింది.

మనతోపాటు ఈ సభలో ఉన్న సభ్యుడు గౌరవ వేదవ్యాస్‌గారు కూడా ఆ వర్షాలలో, భారీవర్షాలలో కూడా ప్రజలను ఆదుకోవటానికి, వారికి ధైర్యం చెప్పటానికి తిరిగినప్పుడు జరిగిన సంఘటన మరచిపోలేనిది. ప్రజలు కష్టాలలో ఉన్నప్పుడు వారిని అంటిపెట్టుకుని ఉండాలని, వారికి ధైర్యంతో చెప్పాలని వెళ్లినప్పుడు ప్రవాహంలో కొట్టుకుపోయిన సందర్భంలో అదృష్టవశాత్తు వేదవ్యాస్‌గారు ప్రాణాలతో బయటపడటం జరిగింది. వారి బోట్ డ్రైవర్‌గాని, రక్షకుడుగాని ఆ ప్రవాహంలోపడి కొట్టుకుపోయి మరణించారు. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి సహాయనిధినుండి ఆ కుటుంబానికి రూ.2 లక్షలు ఆర్ధిక సహాయం, రూ.50,000 ఎక్స్‌గ్రేషియా ఇచ్చాము. ఏమి చేసినా, ఎన్ని నిధులు ఇచ్చినా, ఎంత చేసినా ప్రాణత్యాగం ఊరికనేపోదు. ఎలా చేసినా వారి త్యాగానికి కాంపెన్‌సేట్ చేయలేము. ప్రజలు ఆపదలలో ఉన్నప్పుడు వారితో అంటిపెట్టుకుని ఉండటం అనేది ఈ సంఘటన ఋజువుచేసింది. వేదవ్యాస్‌గారు భగవంతుని దయవలన బయటపడ్డారు. వారు ఆదర్శంగా నిలిచారు. కష్టాలలో ఉన్నప్పుడు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వెళ్లటం అనేది చాలా అభినందించదగ్గది. వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఇటువంటి సందర్భాలలో రాజకీయపార్టీలు రాజకీయాలను కొంతవరకు ప్రక్కనపెట్టాలి. ఒకవైపు వర్షాలుపడుతుంటే రెండవవైపు ప్రజలను ఉసిగొల్పి జరుగుతున్న కార్యక్రమాలను జరగనీయకుండా అసెంబ్లీని బాయ్‌కాట్ చేస్తాము, స్థంభింపచేస్తామనే మాటలు చెప్పటంవలన ప్రయోజనం ఉండదు. ప్రభుత్వం ఎక్కడైనా లోపంచేస్తే సూచనలు చేయాలి. ప్రజలు ఆపదల్లో ఉన్నప్పుడు రాజకీయం చేయటం సరికాదనేది నా అభిప్రాయం. ఈ సందర్భంగా ఆ ప్రాంతాలు తిరిగి వారిని చైతన్యపరచినవారిని నేను అభినందిస్తూనే బాధ్యతతో ఉండవలసిన అవసరం ఉందనేది ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. చనిపోయినవారిలో నేవీ ఉద్యోగి బాబూరావు, గన్‌మెన్ భూషయ్యలకు సి.ఎమ్. రిలీఫ్ ఫండ్‌నుండి ఒక్కొక్కరికి రూ.2 లక్షలు, ఎక్స్‌గ్రేషియాక్రింద రూ.50,000 ఒక్కొక్కరికి అందచేశాము. వారి ఆత్మలకు శాంతి చేకూర్చాలని ఈ సందర్భంగా భగవం తుని వేడుకుంటున్నాను. అదేవిధంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ కూడా సరైన సమయంలో స్పందించారు. చిన్నగంజాం గ్రామంలో 77 మంది ఉండిపోవటం జరిగింది. సడన్‌గా నీరు వచ్చినప్పుడు వారు కొట్టుకుపోతారనే అభిప్రాయంతో రాత్రికిరాత్రే హెలికాప్టర్‌పెట్టి అందరినీ కాపాడటం జరిగింది.

మ.12.30

అధ్యక్షా సడన్‌గా నీరు పొంగిపోవటం వల్ల అందరూ కొట్టుకుపోతారేమోనన్న పరిస్థితుల్లో హెలికాప్టర్లు పెట్టి, బోట్లు పెట్టి రాత్రికి రాత్రి కాపాడే చర్యలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ చాలా ప్రశంసనీయమైన బాధ్యతలను ఆ సందర్భంగా నిర్వర్తించారు. మూడు నాలుగు జిల్లాలోని శాసనసభ్యులను కూడా నేను చూశాను. మల్లికార్జున రావు గారు కాని, వెంకటేశ్వర రావు గారు కాని, బుద్ధ ప్రసాద్ గారు కాని , అదేవిధంగా ఆయా జిల్లాల మంత్రులు కాని ఏ ప్రాంతం నుండి ఎవరికి ఫోన్ చేసినా సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమై వున్నారని, ఏదో ఒక గ్రామంలో ఆపదలో వున్న ప్రజలతో నిలబడిన సందర్భాలున్నాయి. ఆ మూడు జిల్లాలోని ప్రతి శాసనసభుడినీ నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. వారు ఇతర విషయాలను పక్కన పెట్టి సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నవారికి సర్వవేళలా అన్నీ అందేటట్లు చేయటానికి అధికారులను, ప్రజా సంస్థలను, ప్రజా సంఘాలను అందర్నీ సర్వ శక్తులతో సమన్వయం చేసే కార్యక్రమం చేశారు. అధికార యంత్రాంగంతో కలిసి పని చేసిన శాసనసభ్యులను ఇతర ప్రతినిధులను నేను పేరుపేరునా ఈ సందర్భంగా హృ

దయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రధాన మంత్రి ప్రకటించిన ప్రత్యేకమైన ప్యాకేజీల క్రింద కోస్తా ప్రాంతంలోని గుంటూరు, ప్రకాశం రెండు జిల్లాలు కవర్ అయ్యే అవకాశముంది. కనుక ఆ జిల్లాలలో పెద్దయెత్తున వడ్డీ మాఫీ వస్తుంది. రుణాల రీషెడ్యూలింగ్ జరుగుతుంది. రీస్ట్రక్చరింగ్ కూడా జరుగుతుంది. వాటిని దీర్ఘకాలిక రుణాలుగా మార్పు చేసే కార్యక్రమం ఉంటుంది. విత్తానాల్లో 50 శాతం సబ్సిడీ ఇచ్చే అవకాశు ఉంటుంది. అలాగే సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి అందరికీ తెలుసు. వారందరికీ దీనిలో అవకాశం వస్తుంది. ఉద్యానవనాలు, పండ్ల తోటలు పెట్టుకోవటానికి ఈ ప్యాకేజీలో ఈ జిల్లాలు కవర్ అవుతాయి. అలాగే పూర్తి వ్యవసాయ విస్తరణ సేవలు మరింత ఎక్స్‌టెన్సివ్ యాక్టివిటీతో పెంచటానికి అవకాశం వస్తుంది. పశు సంవర్థక, మత్స్య పరిశ్రమల ద్వారా అదనపు ఆదాయం కల్పించటానికి ఆ ప్యాకేజీ వారికి సహాయ పడుతుంది. ఆత్మహత్యలకు పాల్పడిన కుటుంబాలు కూడా ఉన్నాయి. మీకు తెలుసు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆత్మహత్యలకు పాల్పడిన కుటుంబాల వారికి మళ్లీ వాళ్ల వృత్తుల పునఃప్రారంభానికి గాను వాళ్ల వృత్తిని కొనసాగించటానికి గాను సహకారం అందించి పెద్దయెత్తున ఆదుకోవటం జరుగుతున్నది. ఇప్పుడు కూడా అలాంటి వారికి మళ్లీ ఈ సహాయం ద్వారా రెండు లక్షల రూపాయలు అందించటానికి వీలవుతుంది. ఇంకా ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా లక్షా 50 వేల రూపాయలు అందించటానికి వీలవుతుంది. అంటే రు. 50 వేలు ప్లస్ రు. లక్షా 50 వేలు కలిపి రెండు లక్షల రూపాయలు ప్రతి కుటుంబానికి సంబంధించిన వారసులకు అందించే కార్యక్రమ తీసుకోవటం జరుగుతంది. ఇది కోస్తాలోని రెండు జిల్లాలలోని పరిస్థితి. ఇటు రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలలోని అన్ని జిల్లాలకు ఈ పరిహారం అందించే కార్యక్రమంలో అవకాశం వస్తుంది. అలాగే ఈ జిల్లాలలో వాటర్‌షెడ్ పథకం క్రింద పెద్దయెత్తున నిధులు అందుబాటులోకి వచ్చాయి. ఈ పథకంలో అవన్నీ పూర్తి చేయటం జరుగుతుంది. అలాగే జిల్లాలలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇంకా చెల్లించవలసి వుంది. కేంద్రం నుండి సహాయం కోసం మేము ఎదురు చూస్తున్నాము. ఈ సందర్భంలో రాష్ట్రంలో జరిగిన పరిస్థితి ఏమంటే గత సంవత్సరాలలో ఎప్పుడూ లేనంత పెద్దయెత్తున 12 జిల్లాలలో ఒకసారి, 16 జిల్లాలలో ఒకసారి చొప్పున ఐదుసార్లు భారీయెత్తున ఇలాంటి విపత్తులు రావటం వల్ల సాంప్రదాయికంగా ప్రకటించిన నిధులు పూరిగా ఖర్చు అయిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో మన ముందున్న మార్గాలు రెండున్నాయి. ఒకటి ..... రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి మనం మొత్తాలను మీట్ కావటం .... రెండవది ..... కేంద్ర ప్రభుత్వ అధికారులిచ్చిన నివేదికల ఆధారంగా కేబినెట్ సబ్ కమిటీ తీసుకునే నిర్ణయం మేరకు ఎంత సహాయం ఇస్తారోనని ఎదురు చూస్తున్నాము. ఆ మేరకు వారిచ్చే సహాయాన్ని చూసి అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచి దానిని మేము మీట్ కావడానికి ప్రయత్నాలు జరుగుతాయి. కేంద్రం సిఆర్ ఎఫ్ నార్మ్స్ ప్రకారం ఇస్తున్న రిలీఫ్ కాని ఇతరత్రా కాని వారికి అందించవలసిన కార్యక్రమాలు కాని అన్నీ మీట్ కావటం జరిగింది. అయితే తాత్కాలికంగా పరిస్థితులను ఎదుర్కోవటానికి చాలా సక్సెస్‌ఫుల్‌గా చర్యలు తీసుకున్నది ఈ ప్రభుత్వం అని అందరూ అంగీకరించవలసిన విషయం.

ఇది కాక వ్యావసాయికంగా చేయవలసిన కార్యక్రమాల గురించి టెస్ట్ చేయటం జరిగింది.వ్యావసాయిక కార్యక్రమాలంటే ఆధునీకరించే కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవటం సాంకేతికంగా చేసుకోవటం ఒకటి ...... వాటిని సమకూర్చుకోవటానికి ప్రయత్నం చేయటం, తరువాత పనులు ప్రారంభించటం ..... దానికి కూడా స్పష్టమైన షెడ్యూలును ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ప్రకటించి ఆ కార్యక్రమాలను చేయటం జరుగుతున్నదని ఈసందర్భంగా నేను మనవి చేస్తున్నాను. సభ్యులు ఈ చర్చలో పాల్గొని అనేక సూచనలు చేశారు. వాటికి సంబంధించి ప్రభుత్వం ఇంకా ఆ నిధులు వచ్చిన వెంటనే విడుదల చేసి వారికి అందచేసే కార్యక్రమం అతి త్వరలో చేస్తుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి (అద్దంకి)ః మాకు మైకు రావటం లేదు సార్ ..... ముఖ్యమంత్రి గారు, ఫైనాన్స్ మినిస్టర్ గారు, అగ్రికల్చర్ మినిస్టర్ గారు వచ్చి ఒక్కో చోట ఒక్కోరకంగా చెప్పి వచ్చారు. అదేవిధంగా కొన్ని చోట్ల అనుకున్న స్థాయిలో సహాయం అందలేదండీ..... దానికి సంబంధించి ఏ విధంగా దుర్వినియోగం జరిగిందో సాక్ష్యాలతో సహా మొత్తం ఒకసారి పరిశీలన చేస్తే ..... ఇక్కడే సంతనూతలపాడు ఎమ్ఎల్ఏ గారున్నారు ...... మా జిల్లా ఎమ్పి సాక్షిగా తగ్గిన తూకం సార్ .... ఒ ంగోలు ఎమ్పి మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు ..... ఆయన కాంగ్రెస్ ఎమ్పి ..... అదేవిధంగా దారా సాంబయ్య గారు .... ఆయన కూడా కాంగ్రెస్ ఎమ్ఎల్ఏ గారే ..... వరద బియ్యాన్ని తూకం వేస్తే ..... పాపం ఐదారు కేజీల చొప్పున తక్కువ వచ్చాయి. అదేవిధంగా కిరోసిన్ విషయంలో కూడా ఇదే పరిస్థితి తీసుకొచ్చారు. నేను కోరేదేమంటే బాధితులకు తక్కువగా ఇచ్చిన బియ్యం కాని, కిరోసిన్ కాని మళ్లీ కాంపెన్సేట్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. అదేవిధంగా బాధితులకు అధికారులు ఏవిధంగా ఫ్రాడ్చేయటం జరిగిందంటే .... ఎంఆర్ఓలు తదితరులు చేసిన అవకతవకలు ..... కిరోసిన్లో నీళ్లు కలిపారు. ఇది మా నియోజకవర్గంలోని పరిస్థితి ఇక రోశయ్య గారి నియోజకవర్గంలో ఎన్నిసార్లు, ఎన్ని చోట్లరాస్తారోకోలు జరిగాయో ..... పత్రికాముఖంగా వచ్చిన విషయాలను మీ ముందుంచుతున్నాను. అదేవిధంగా ఎంత కక్కుర్తి పడిందీ ...... ఎంత గందరగోళా న్ని క్రియేట్ చేసిందీ ..... మీ ముందుంచుతున్నాను. అదేవిధంగా ఆర్థిక శాఖామాత్యుల వారి నియోజకవర్గంలో కాంగ్రెస్కు ఓటు వేయలేదు కాబట్టి బియ్యం ఎలా ఇస్తాము .... ఒకరికి 20 కేజీలు, ఒకరికి పది కేజీలు ఇచ్చి దొంగతనంగా లారీలకు లారీలు తీసుకుపోతే ఊళ్లోవాళ్లు పట్టు కని ఏవిధంగా కేసులు పెట్ట.ం జరిగిందీ .... వరద బియ్యం ఏవిధంగా దుర్వినియోగం జరిగిందీ ..... ఇవన్నీ మన కళ్లెదురుగా ఉన్న నగ్నసత్యాలు. అదేవిధంగా అడుసుమల్లిలో దొంగతనంగా వరద బియ్యాన్ని తీసుకుపోయి ఒక చోట దాచిపెడితే పబ్లిక్ కంప్లెయింట్ చేస్తే దానిని పరిశీలించటానికి ఎం ఆర్ఓను గంట ఆలస్యంగా రమ్మని చెప్పి మరల దానిని పక్కింట్లో దాచేస్తే .... చివరికి దానిని కాకులు పట్టించాయి. ఇది చాలా విచిత్రమైన సంఘటన. ఆ బియ్యాన్ని కాకులు కనిపెట్టి తింటుంటే చివరికి ప్రెస్ వారు రెవిన్యూ వారిని తీసుకెళ్లి దానిని ఓపెన్ చేస్తే దాదాపు 105 బస్తాల వరద బియ్యం పట్టుకోవడం జరిగింది. ఇవన్నీ మన కళ్లెదురుగా ఉన్న విషయాలు. ఇక ఇతర అంశాలను చూస్తే కొమ్మూరు కెనాల్ గురించి మినిస్టర్ గారు ఓవరాల్గా చెప్పారు. స్పెసిఫిక్గా ఏయే కార్యక్రమాలు తీసుకుంటామన్నది చెప్పలేదు. దానికి మీరు పెద్ద ఎమౌంట్ అడిగారు. ఎక్కువ అమౌంట్ అడిగితే ఎక్కువ ఇస్తారనో లేక తొందరగా ఇస్తారనో .... కాని మనకు అక్కడ నుంచి మనను వచ్చింది ఎంత సార్? ...... పైగా ఆ కమిటీకి ఛైర్మన్గా ఉన్న కేంద్ర హోంశాఖామాత్యులు శ్రీ శివరాజ్ పాటిల్ గారు ఇక్కడికి రావటం జరిగింది.

మ.12.40

సార్, ఎవరు వచ్చినా కూడా కార్లు ఎక్కడికైతే వెళతాయో అక్కడికి వెళ్లి చూసి మళ్లీ వెనక్కి పోవడం జరిగింది. రెవెన్యూ మినిష్టర్గారు ఒంగోలు వరకు వచ్చారు, చాలా సంతోషం . వారే చెప్పారు, ఆరేడు రోజుల వరకు గ్రామాలు అప్రోచ్ లేకుండా పోయాయన్నారు, ఆమాట వాస్తవమే. ఆ తర్వాత ఎన్యూమరేషన్ చేసిన దాంట్లో గాని, గ్రామాలను కౌంటులోకి తీసుకోవడం లోగాని అధికారం యంత్రాంగం పూర్తి స్థాయిలో పని చేయలేదు. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వంటి కొన్ని డిపార్టుమెంట్లు బాగా పని చేశాయి, వాటిని అప్రిషియేట్ చేస్తాం . కొన్ని క్యాంప్స్ పెట్టారు. రెవెన్యూ మినిష్టర్గారు కొన్ని ఫిగర్స్ చెప్పారు. వీళ్లెవరికీ డబ్బులు ఇవ్వ కుండా, జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వకుండా , ఎంఆర్ఓలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్కు వదలేసి

మీరు క్యాంపులు నడపండన్నారు. బియ్యం అయితే తీసుకొచ్చి అక్కడ పడేశారు. నూనె, పప్పులు, కారం మొదలైన వాటికి డబ్బులు ఇవ్వడానికి ఎవ్వరూ ముందుకు రాకపోతే, కనీసం అప్పు కుడా ఇవ్వకపోతే, చివరికి ఒక ఎంఆర్ఓ దగ్గెర నేను ఉన్నపుడు అతను ఫోనులో బతిమాలుతున్నాడు, ఈ ట్రిప్పుకు తప్పకుండా డబ్బులు ఇస్తామని. అంటే అంతకు ముందు డబ్బులు ఇవ్వలేదనే విషయానికి ఇదొక నిదర్శనం . పెద్దలు రోశయ్యగారు న్నారు, కొమ్మూరు కెనాల్‌కు సంబంధించి 2005 లో పని చేసిన వారికి డబ్బులు ఇవ్వకుండా ఏ విధంగా ఇబ్బంది పెట్టారో నిన్న ఒక శాసనసభ్యుడు మాట్లాడుతూ చెప్పారు. పడిన గండ్లకు సంబంధించి పని చేయా లంటే ముందుకు రావడానికి భయపడుతున్నారు, మళ్లీ డబ్బులు ఇస్తారో లేదోనని. అందుకుని స్పష్టతతో ముందుకు వెళ్లవలసిన అవసరం వుంది. ఇంతకు ముందు ఒక స్వామి మాట్లాడుతూ చెప్పారు, అయ్యప్ప స్వామి డ్రెస్‌లో వుండి అబద్ధాలు చెప్పకూడదు, మా వాళ్లు అక్కడికి పోలేదని చెబుతున్నారు. మా నాయ కుడు చంద్రబాబు నాయుడు గారు అక్కడి ప్రాంతాల పర్యటనకు వచ్చినపుడు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కుటుంబానికి ఐదు కిలోల బియ్యం చొప్పున వారికి సహాయం అందించాలని చెప్పారు. కృష్ణా జిల్లాలో లక్ష కుటుంబాలకు, గుంటూరు జిల్లాలలో 50వేల కుటుంబాలకు, ప్రకాశం జిల్లాలో 25 వేల కుటుంబా లకు ఇవ్వడం జరిగింది.

ఉప్పుగుండి అనే పెద్ద గ్రామంలో మేము ఏడు వందల కుటుంబాలకు పంచి పెట్టాం, నేను స్వయంగా అటెండ్ అయ్యాను. రోశయ్యగారి కళ్ల ఎదుటే జరిగిన కార్యక్రమం అది. ఆయనగారు మరుసటి రోజు అక్క డికి వెళ్లి – తెలుగుదేశం పార్టీ వాళ్లు ఎన్‌టిఆర్ ట్రస్టు నుంచి ఏదో బియ్యం తీసుకొస్తారంటే నేను కళ్లు కాయలు కాచేటట్లు చూస్తున్నాను, బియ్యం ఎక్కడున్నాయో కనబడడం లేదని అన్నారు. కళ్లుండి కనబడకపోతే మనం ఏమీ చెప్పలేము . ఏదైనా మంచి పని చేస్తే అభినందించే గుణం కూడా వుండాలి.

మాకు డ్రెయిన్స్ ఉన్నాయి. కొమ్మూరు కెనాల్ క్రింద బ్రీచెస్‌ను బాగు చేయవలసిన అవసరం వుంది. అది బ్రిటిష్ టైములో నిర్మాణం చేసిన కెనాల్ . రొంపేరు లెఫ్ట్ అండ్ రైట్ ఆర్మ్స్, సాయివాగు, పర్చూరు వాగు, అప్పేరు వారు, ఆలేరు వాగు, కొరికి వాగు .................. (మైకు కట్ అయింది) ....

అధ్యక్షా, దేవాదాయ భూములను కౌలుకు చేసిన రైతులకు నష్టపరిహారం పూర్తిగా ఇప్పించండి. పంట రుణాల వడ్డీ మాఫీ లేదా రీషెడ్యూల్‌మెంటు అనకుండా పూర్తిగా ఆ రుణాలను మాఫీ చేస్తే రైతాంగం కాస్త ఒడ్డున పడే అవకాశం ఉంటుంది. మా ప్రకాశం జిల్లాలో అక్వాకల్చర్ సాగు చేసే రైతులు సుమారుగా రూ. 40 కోట్లకు పైగా నష్టపోయారు. ఉప్పుకొటార్లు అంటే చిన్నచిన్న రైతులు ఉప్పు పంట పండిస్తుంటారు, బహుశా ఈ ప్రాంతంలో మీకు అది తెలియకపోవచ్చు, ఆ ఉప్పు కొటార్లు వరదల వల్ల దెబ్బతిన్నాయి. వీళ్లందరూ కూడా పెద్ద ఎత్తున నష్టపోవడం జరిగింది. వీరికందరికి నష్ట పరిహారం చెల్లించవలసిన అవసరం వుంది. 24.12.2004 నాడు వచ్చిన సునామీకి దెబ్బతిన్న వారికి ఆరోజు గృహ నిర్మాణ పథకం క్రింద ఇళ్లు ఇస్తే వాటిలో ఇంకా వెయ్యి ఇళ్లు కంప్లీట్ కాలేదు. 2004 లో మీగవర్నమెంటు వచ్చిన తర్వాత ఇచ్చిన ఇళ్లు అవి. వాటిని తొందరగా కంప్లీట్ చేయండని కోరుతున్నాను. మీరు దెబ్బతిన్న, నష్టపోయిన కుటుంబాలకు సంబంధించి ఏ లెక్కలైతే చెబుతున్నారో, వాటి ప్రకారం ఎప్పటి లోగా వారికి సహాయం చేస్తారు, ఎప్పటిలోగా శాంక్షన్ చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సున్న రాజయ్య ః అధ్యక్షా, నవంబరు నెలలో వచ్చిన భారీ వరదల వల్ల కృష్ణా, గుంటూరు జిల్లాలలో నష్టం జరిగింది. మా ఖమ్మం జిల్లా, భద్రాచలం నియోజకవర్గంలో ఆగస్టు, సెప్టెంబరు ఈ రెండు నెలల్లో వచ్చిన భారీ వర్షాలు, వరదల వల్ల ఆ ప్రాంతమంతా అతలాకుతలమైంది. ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గంలో 8 మండలాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆగస్టు ఆరో తేదీన ముఖ్యమంత్రిగారు వచ్చి స్వయంగా చూసిన తర్వాత వెంటనే సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వచ్చిన వరదల వల్ల అపారమైన నష్టం వాటిల్లింది, 30 వేల ఎకరాలలో పంట నష్టం జరిగింది. చెరువుకు గండ్లు పడి కొట్టుకపోయాయి. రూ. 70 కోట్లతో నిర్మించిన పాలెంవాగుకు ఆగస్టు నాలుగో తేదీన గండి పడి ఐదు గ్రామాలలో గిరిజనులకు పంట నష్టం జరిగింది. ఈ వరదల్లో పశువులు, మేకులు , ఎద్దులు, గేదెలు మొత్తం కొట్టుకపోయాయి. 15వేల ఇళ్లు నా నియోజకవర్గంలో దెబ్బతిన్నాయి. ఆగస్టులో వచ్చిన వరదలకు సంబంధించి రూ. 16 లక్షల వరకు పంటనష్ట పరిహారం రావాలి, సెప్టెంబరులో వచ్చిన వరదలకు సంబంధించి రూ. 1.58 కోట్ల నష్టపరిహారం రావాలి. ఇంతవరకు రాలేదు. రైతులు, ప్రజలు, గిరిజనులందరూ ఇబ్బంది పడుతున్నారు. వ్యవసాయ శాఖ విత్తనాల కోసం కూపన్లు ఇచ్చారు గాని విత్తనాలు ఇవ్వడం మరచిపోయారు. గిరిజన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. విత్తనాల కోసం ఒక్క వి.ఆర్. పురం మండలంలోనే ఇచ్చిన కూపన్లు ఐదు వందలున్నాయి. వ్యవసాయ శాఖా మంత్రి ఆగస్టు 20 వ తారీఖున మా నియోజకవర్గానికి వచ్చి చూసి విత్తనాలు వెంటనే ఇస్తామన్నారు, ఇంతవరకూ రాలేదు. రెవెన్యూ మినిస్టర్‌గారు మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి . రైతులకు వెంటనే నష్టపరిహారం, విత్తనాలు ఇవ్వాలని కోరుతున్నాను. పాలెంవాగు తెగిపోవడం వల్ల ఐదు గ్రామాల రైతుల పంటకు నష్టం జరిగింది. మూడు వందల ఎకరాలలో ఇసుక మేట వేసింది. ఆ ఇసుకను తొలగించే పనిని వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ దారా సాంబయ్య (సంతనూతలపాడు) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, నా నియోజక వర్గంలో వరద బాధితులకు సంబంధించిన సహాయ, పునరావాస కార్యక్రమాలలో అక్రమాలు జరిగాయనే ఒక ఆరోపణ చేశారు. అధ్యక్షా, నా నియోజకవర్గంలో ఆరు మండలాలున్నాయి. వరదల వల్ల ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు, రైతులు కూడా చాలా నష్టపోయారు. పేదలు ఇళ్లు కోల్పోయారు. మూడు క్యాంపులు పెట్టి, మేము ఒక పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి వాళ్లందరికీ కూడా బియ్యం, కిరోసిన్, బట్టలు అధికారుల సమక్షంలో పంచి ఎవ్వరికీ కష్టం లేకుండా చేయడం జరిగింది. ప్రతి చోట కూడా ఎన్ని ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి, ఎన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి, ఎవరికి నష్టం జరిగిందనేది అధికారుల బృందంతో క్షుణ్ణంగా దర్యాప్తు చేయించి , ఎవరికైతే నష్టం జరిగిందో వారి పేర్లే సిఫారసు చేసి వారికే నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. నష్టానికి గురికాని వారికిగాని, బోగస్ వారికి గాని నష్టపరిహారం ఇప్పించలేదు. కాని వీళ్లు ఏం చేస్తారంటే, అక్కడికి వెళ్లి అధికారులను ఒత్తిడి చేసి అనర్హులైన వారికి బియ్యం, కిరోసిన్ ఇవ్వాలని, ఇవ్వకపోతే ధర్నాలు చేస్తామని అక్కడ ప్రచారం చేసి పేపర్లలో ఫోటోలు వేసుకుని, ఆ ఫోటోలు తెచ్చి మళ్లీ ఇక్కడ చూపించి మా నియోజకవర్గంలో అవకతవకలు జరిగాయని చెప్పడం సబబు కాదు. ఏమైనా వుంటే కొంతమంది గౌరవ సభ్యులు లెజిస్లేటివ్ కమిటీలో ఒక బృందంగా వచ్చి దర్యాప్తు జరపవచ్చు . నాదగ్గర నిష్పాక్షికంగా ఎంక్వైరీ జరిపి నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని మరొకసారి మనవి చేస్తున్నాను.

మ.12.50

శ్రీ చాడా వెంకటరెడ్డిః అధ్యక్షా, ఈ ఉగ్గీ తుఫాను గురించి మీద్వారా క్లారిఫికేషన్ అడుగుతున్నాను. కృష్ణా, గోదావరి డెల్టాలలో డ్రెయినేజి వ్యవస్థ చాలా పురాతనమైనది. గ్రామాలకు గ్రామాలే జలమయం అయి

సముద్రంలాగా కనపడింది. ఆకాల్వలకు సంబంధించి శాశ్వత మరమ్మతులకు ప్రణాళికలు రూపొందించారా? ఎంత డబ్బు అవసరమవుతుంది. అంచనాలు వేశారా? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? గుంటూరుకు సంబరించి చాలా చోట్ల నష్టపరిహారం అందిందని తెలిసింది. గుంటూరు జిల్లాకు రు.24 కోట్లు అవసరం ఉంటే రు.6 కోట్లు విడుదల అయింది. వాటిని ఎందుకు పంపిణీ చేయలేదు. మిగిలినవి ఎప్పుడు విడుదల చేస్తారు? బాపట్లలో మినుములు మొలకెత్తలేదని తెలిసింది. మంత్రిగారు జవాబు చెప్పలేదు. దేవాదాయ కౌలుకు సంబంధించి ముఖ్యమంత్రిగారు కౌలు ధాన్యం రూపంలో వసూలు చేయాలని నిన్న అన్నారు. 16962 ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. వాటికి పక్కా ఇళ్ల నిర్మాణం ఎప్పుడు మంజూరు చేస్తారు? మూడున్నర లక్షల పశువులు చనిపోయాయి. వీటికి బ్యాంకుల ద్వారా ఏ రకమైన పద్ధతిలో రైతులను ఆదుకోవడానికి ఆర్థిక సహాయం అందిస్తారు? చేనేత కార్మికులకు సంబంధించి రు.2వేలు ఇచ్చారు. గుంటలలో నీరు చేరాయి. కృష్ణా జిల్లాలో ఇళ్లు కోల్పోయిన పరిస్థితి స్వయంగా చూశాను. వారి వృత్తి కొనసాగడానికి ఏరకమైన చర్యలు తీసుకుంటారు? మత్స్యకార్మికుల ఒరలు, చేపలు పట్టే పడవలు పాడైపోయాయి. వాటికి ఏమి చర్యలు తీసుకున్నారు? వారిని ఎప్పటిలోగా ఎలా ఆదుకుంటారో తెలపాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం): మినిస్టరు గారి సమాధానంలో ఇప్పుడైనా చెబుతారని ఆశించాను. సమాధానం పూర్తిగా రాలేదు. హౌసింగ్ గురించి, మత్స్యకారుల గురించి ఏమి నిర్ణయం తీసుకున్నారు? చేనేత కార్మికులకు చాలా తక్కువ డబ్బు ఇచ్చారు. ఆ విషయం వెంకటరెడ్డిగారు కూడా చెప్పారు. వారి మగ్గాలు, దారాలు పాడైపోయాయి. 30, 40 రోజుల వరకు ఉపాధి లేకుండా పోయింది. అనేక విధాలుగా నష్టపోయారు. తడిసిన బియ్యాన్ని ఏమి చేశారు? నార్మ్స్ ఎగ్జామిన్ చేశారా? ప్రొక్యూర్‌మెంట్‌కు ఏమి చేస్తారు? పంట పెట్టినప్పుడు పోతే ఒక రకము. పంట నూర్పిడిసమయంలో మొత్తం పోయింది. ఆ విధంగా అన్ని పంటలు పోయాయి. పది, పన్నెండు రోజులు నీళ్లలో ఉన్నారు. అక్టోబర్ 20లో తుఫాను వచ్చింది. ఇప్పటికి రెండు నెలలలైంది. ఇప్పటి వరకు ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. రెండవ పంట పెట్టడానికి ఎలా పెడతారు? ఇన్‌పుట్ సబ్సిడీ చాలా తక్కువగా ఇస్తున్నారు. సెంట్రల్ సబ్సిడీ ఎంత సంపాదించారు? రు.6242 కోట్లు అడిగారు. అడ్‌హాక్‌గా ఒక్క పైసా కూడా రాలేదు. వినతిపత్రాలతో,లెక్కలతో ఇంత సహాయం ఇవ్వలేము. పక్కా ప్రణాళికలతో రమ్మని పార్లమెంట్‌లో నేచర్ కెలామిటీ ఛైర్మన్ చెప్పడం జరిగింది. ఎన్యుమరేషన్ పూర్తి చేశారా? వరిధాన్యం అంతా పోయింది. పంటల వారీగా ఎంత భూములు పోయాయి? క్రాప్ ఇన్స్యూరెన్సులు పూర్తిగా పోయాయి. ఏమి చేశారు? కౌలుదార్లు పూర్తిగా నష్టపోయారు. వారిని ప్రొటెక్ట్ చేస్తున్నారా? వారికి ఇవ్వడం కోసం ఏమి చేస్తారో ఆలోచన చేయాలి . జిల్లాల వారీగా డబ్బులు అనౌన్స్ చేశారా? ఎంత రిలీజ్ చేశారు? ఏ ఏ ఐటెమ్స్ రిలీజ్ చేశారు? ఆక్వా కల్చర్, ఉప్పు భూములు చాలావరకు నష్టపోయారు. మంత్రిగారు మాట్లాడుతూ రాజకీయం చేసి మాట్లాడుతున్నారని అన్నారు. తుఫాను వచ్చిన ఐదారు రోజుల తరువాత నేను వెళ్లాను. నా తరువాత మంత్రులు, ముఖ్యమంత్రిగారు వెళ్లారు. ముఖ్యమంత్రిగారు పొలాలు కూడా సరిగా చూడలేదు. మంత్రులుగా ఉండేవారు ఎక్కువ శ్రద్ధ చూపిస్తే ప్రజలకు న్యాయం జరుగుతుంది. మీరు శ్రద్ధ చూపించకపోతే క్రింద అడ్మినిస్ట్రేషన్ కూడా రిలాక్స్ అయి చాలా సమస్యలు వస్తాయి. శాసనసభ్యులు చాలా విషయాలు చెప్పారు. బియ్యం, కిరోసిన్ డిస్ట్రిబ్యూషన్ సరిగా జరగలేదు. కనీస అవసరాలు అవి. మనమిచ్చే అసిస్టెన్సు చాలా తక్కువగా ఉంది. 20 కే.జి.ల బియ్యం, 5 లీటర్ల కిరోసిన్ కూడా సరిగా ఇవ్వలేదు. పది రోజులు నీళ్లలో ఉన్న వారికి 20 కే.జి.ల బియ్యం ఎలా సరిపోతాయి? అసిస్టెన్సు పెంచాలి. రైతులను, చేతి వృత్తుల వారిని ఆదుకోవాలి. రోశయ్యగారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వారు ఇచ్చారా? అని అన్నారు. ఎన్‌టిఆర్ ట్రస్టు ద్వారా కృష్ణా జిల్లాలో 1.16

లక్షల మందికి, కుటుంబానికి 5 కే.జి.ల బియ్యం చొప్పున ఇచ్చాము. గుంటూరులో 50 వేల మందికి 5నుండి 10 కే.జి.ల బియ్యం ఇచ్చాము. ప్రకాశంలో 25 వేల మందికి కుటుంబానికి 5 కే.జిల బియ్యం చొప్పున అపోజిషన్ పార్టీగా ఇచ్చాము. మీరు ప్రభుత్వంలో ఉన్నారు. మీ మీద బాధ్యత ఉంది. ప్రజలు కష్టాలలో ఉన్నప్పుడు ప్రభుత్వం ఈజీగా తీసుకుంటుంది. రెండు నెలలలైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదంటే అలసత్వం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు 5, 6 సార్లు ఢిల్లీకి వెళ్లారు. కేంద్రాన్ని ఒప్పించి గ్రాంటు కూడా తేలేకపోయారు. మంత్రిగారు మాట్లాడుతూ మా దగ్గర ఉన్న డబ్బులు పెట్టాము. కేంద్ర సహాయం కోసం ఎదురుచూస్తున్నాము. కేంద్రం ఇవ్వకపోతే మేము డబ్బులు ఖర్చు పెడతామని అంటున్నారు. మీ నిర్ణయాల కోసం ఇంత వెయిట్ చేయడం మంచిది కాదు. ఇప్పటికే కాలయాపన అయింది. వారు అంతా పాములతో, నీళ్లతో కాపురం చేశారు. రోజుల తరబడి వర్ణనాతీతమైన బాధలు పడ్డారు. లీజర్‌గా చేసే పరిస్థితి వచ్చింది. బ్రహ్మాండంగా చేశామని ఇంకా గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రజలు ఏవిధంగా నిరసన తెలిపారో అందరికీ తెలుసు. ఇప్పటికైనా వారి మీద కనికరం చూపించండి. ఎదురుదాడి, విమర్శలు చేయకుండా తక్షణమే ఏమి చేస్తారో, ఎప్పుడు చేస్తారో స్పష్టమైన హామీ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధ్యక్షా, మా కాన్‌స్టిట్యుయెన్సీ మీద నుండి చంద్రబాబుగారు వెళ్లారు. వారు మా జిల్లా పర్యటనకు వచ్చారు.
మ. 1.00

పార్టీ పరంగా మేము బియ్యం ఇస్తామని అన్నారు. అయిదు కిలోల బియ్యం ఇస్తామని చెప్పారు. 5 కిలోలు ఇచ్చారో లేదో తెలియదు. మా నియోజక వర్గంలోని ప్రజలు చంద్రబాబు నాయుడి గారి బియ్యం వస్తాయని ఎదురుచూస్తున్నారు. వాళ్ల కార్యకర్తలకు భోజనం చేసే అలవాటు ఉంది కాబట్టి భోజనం చేశారేమో ! అక్కడ మట్టుకు బియ్యం చేరలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, బలరామకృష్ణమూర్తి గారు రెండు, మూడు విషయాలు మా దృష్టికి తీసుకొచ్చారు. అక్కడక్కడా క్రింది స్థాయి అధికారులు బియ్యం పంపిణిలో కొన్ని తప్పులు చేశారని చెప్పారు. ఈ బియ్యం పంపిణీ చేసినప్పుడు అక్రమాలకు పాల్పడిన వారిని సస్పెండ్ చెయ్యడం జరిగింది. డీలర్స్, క్రింద ఉన్నటువంటి కొద్ది మంది అధికారులు తప్పు చేస్తే వెంటనే పైనున్న అధికారులు వారిని సస్పెండ్ చెయ్యడం జరిగింది. ఈ అధికారులకు, డీలర్లకు వారే ట్రెయినింగ్ ఇచ్చారు. తొమ్మిది, పది సంవత్సరాలు అధికారంలో ఉన్న వారి ట్రెయినింగే అది. మేము వారిని ట్రెయిన్ చేసి ఇట్లాంటి అక్రమాలకు పాల్పడలేదని మనవిచేస్తున్నాను. కెనాల్స్‌కు సంబంధించి మాడ్రనైజేషన్‌లో టెక్నికాలిటీస్ గురించి అడిగారు. టర్మ్స్ అఫ్ రిఫరెన్స్‌లో సంబంధింత రైతులు, ఆ ప్రాంత ప్రతినిధులతో కమిటీ చర్చించి అభిప్రాయాలు తీసుకుంటుంది. అది శాశ్వతమైన కార్యక్రమం కనుక అన్ని జాగ్రత్తలు తీసుకొని చేసేటట్లుగా ఆ కమిటీకి ఆదేశించడం జరుగుతుంది. అలాగే రాజయ్య గారు నిధుల విడుదల గురించి చెప్పారు, ఫైల్ సర్క్యులేషన్‌లో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం సహాయం చెయ్యాలనే ప్రకటన ఏదైతే చేస్తుందో, ప్రతి నయా పైసా అర్హులకు అందజేసే కార్యక్రమం చేస్తుందని మనవిచేస్తున్నాను. గత ప్రభుత్వంలో కొన్ని ప్రాంతాలలో ఇలాంటి విపత్తులు జరిగినప్పుడు ఇవ్వడం మానేసింది. ఒక ప్రాంతంలో ఒక మాదిరిగా మరొక ప్రాంతంలో మరొక మాదిరిగా కాకుండా యూనిఫార్మ్‌గా 25 శాతం ఇంక్రీజ్ చేసి, నార్మ్స్ ప్రకారం ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. పశువులు చనిపోయాయని అన్నారు. ఈ నార్మ్స్ ప్రకారం అన్ని కేసులకు సహాయం అందించే కార్యక్రమం చేస్తామని మనవిచేస్తున్నాను. నిధులు రప్పించే

విషయంలో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందిందని చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. పదహారు జిల్లాలకు సుమారు 5 వేల కోట్ల రూపాయల ప్యాకేజ్ మేము తెప్పించుకున్నాము. ఇది వైఫల్యం చెందడమా అని అడుగుతున్నాను. ప్రధానమంత్రి ప్యాకేజ్ తెచ్చుకోవడం జరిగింది. ఇట్లాగే ప్రతిదాన్ని వక్రీకరిస్తున్నారు. ఆఖరికి ఐ.ఐ.టిలో కూడా అంతే. మన రాజశేఖర రెడ్డి గారు విజయం సాధిస్తే దానిని వక్రీకరిస్తున్నారు. ఐ.ఐ.టిని తీసుకురావడమే వైఫల్యమైతే 9 సంవత్సరాలు వారు అధికారంలో ఉన్నారు, పనిచేసే ప్రభుత్వం కేంద్రంలో ఉందని చెప్పారు, అప్పుడు వారు ఎందుకు చెయ్యలేదని మనవిచేస్తున్నాను. దయచేసి వక్రీకరించొద్దని మనవిచేస్తున్నాను. మా జిల్లాలో ఇవ్వవలసిన ఇన్‌పుట్ సబ్సిడీకి, 48 కోట్ల రూపాయలు మంజూరు చెయ్యవలసింది ఉంది. రాష్ట్రప్రభుత్వం నివేదికలు ఇచ్చింది, కేంద్రప్రభుత్వం పరిశీలించింది, యూనియన్ గవర్నమెంట్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరగలేదు. సమావేశం జరిగిన వెంటనే అన్ని విధాలా రాష్ట్రప్రభుత్వం తన నిధుల నుండి చేసే కార్యక్రమం చేస్తుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. వెంకటరెడ్డి గారు అనేక విషయాలు తీసుకొచ్చారు. ఈ నివేదిక అందిన వెంటనే పెద్దఎత్తున పెట్టుబడి పెట్టే కార్యక్రమం చేస్తాము. గడచిన దానికి, ఇప్పటికీ చాలా తేడా ఉంది. ఏదైనా ప్రాజెక్ట్ టేకప్ చేస్తే, భారీ కార్యక్రమం చేస్తే త్వరితగతిన పూర్తిచేసేందుకు నిధులు సమకూర్చుకునేందుకు మా ప్రభుత్వ ఆలోచన చేస్తుంది. అప్పటికి, ఇప్పటికి చాలా తేడా ఉంది. ఈ కార్యక్రమాన్ని కూడా త్వరగా పూర్తి చెయ్యాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఆ ప్రాంతంలో సుమారు యాభై, అరవై శిబిరాలను నేను సందర్శించడం జరిగింది. ఇలాంటి చికాకులు వచ్చినప్పుడు సహజంగా జనం మీద పడతారు. యాభై శిబిరాలలోని ప్రజలందరూ మాకు తిండి బాగా పెట్టారు, మంచినీరు సరఫరా చేశారు, ఆరోగ్యానికి సంబంధించిన సదుపాయాలు అందించారు అన్నీ బాగా చేశారని చెప్పారు. ఇదేదో మా వల్ల అయ్యిందని నేను అనడం లేదు. మూడు జిల్లాలకు సంబంధించిన యంత్రాంగం అహోరాత్రులు పనిచెయ్యడం వల్ల సాధించినది. కాబట్టి రాజకీయాల కోసం డీమోరలైజ్ చేసే కార్యక్రమం చెయ్యడం మంచిది కాదని చెబుతున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీకి, ఇతర ప్రకటించిన వాటికి నార్మ్స్ ప్రకారం రాష్ట్రప్రభుత్వం విడుదల చేస్తుందని చెబుతూ సెలవుతీసుకుంటున్నాను.

MR. SPEAKER: That is enough. The issue is over and the matter is closed. Now, discussion on Essential Commodities and later on I will take up discussion on Potireddypadu Head Regulator. మనం ఏదైతే అనుకున్నామో ఆ విధంగా ఎసెన్షియల్ కమోడిటీస్, పోతిరెడ్డి పాడు పైన చర్చ ఉంటుంది. ముందు - we will start the discussion with the essential commodities and then we will take up Pothireddypadu. Now, we will leave the matter here.

(Interruptions)

ఫైనల్‌గా చర్చ క్లోజ్ అయ్యింది. It is only protest. I am making it very clear. మీరు అడిగారు - and the Government reply has come. Please be brief. ఎందుకంటే, మిగతా ఇష్యూస్ కూడా టేకప్ చెయ్యాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఆరోపణలు చేసినప్పుడు దాని గురించి చెప్పాలి కదా! ఉదాహరణకు ఒకటి చెబుతాను. నేను ప్రొటెస్ట్ చేద్దామని లెగుస్తుంటే మీరు ఓన్లీ ప్రొటెస్ట్ అంటున్నారు. రెవెన్యూ మినిస్టర్ బాసర గురించి మాట్లాడినప్పుడు మాత్రం మీరు అనలేదు.

MR. SPEAKER: Chandrababu Naidu garu, if you want to get into argument with the chair then I can quote so many things and put it before the House. మీరు ప్రతి ఒక్కదానికి ఛైర్‌తో కన్‌ఫ్రంటేషన్ అంటే ఎట్లా ? You are the Leader of Opposition.

(Interruptions)

చంద్రబాబు నాయుడు గారు, మీరు దయచేసి వినాలి. You are representing a political party, you are Leader of Opposition and you know what respect you deserve. You will definitely get it. అందువల్ల నేను మీకు చెబుతున్నాను. ఇంత సేపు చర్చ జరిగింది. పదిహేను రోజుల నుండి అజెండాలో లిస్ట్ అయి ఉంది. ఈరోజు రిప్లై వచ్చింది. మిగతా అంశాలు కూడా టేకప్ చెయ్యాలి కదా! అటు సభ్యులు మాట్లాడారు. మీరు వివరణ ఇచ్చారు. ఆ తరువాత - we have to close the issue. మీకు కూడా తెలుసు.

SRI P. KESHAV: The Speaker is getting restless.

MR. SPEAKER: Yes, I am getting restless because I have to finish the agenda. The chair is getting restless because we have to be firm. Keshav garu మనం ఎన్నో సార్లు బి.ఎ.సిలో, ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో కూర్చొని మాట్లాడుతున్నప్పుడు లిస్ట్ అయిన అజెండా పూర్తి చేయించండని మీరే అన్నారు. I am taking the advice from all of you. పొద్దున క్వశ్చన్ అవర్‌లో నాలుగు క్వశ్చన్స్ పైన నలుగురు ప్రొటెస్ట్ చేస్తామని అన్నారు. I could have closed the issue but I have allowed them. In the larger interest of the House, I am trying to tell you to kindly register your protest and then we will take up the next item in the agenda.

(Interruptions from Sri Kala Venkat Rao)

కళావెంకట్రావు గారు! నేను చెప్పేది వినండి. You have to listen to me. మీరు అడిగేది అడిగారు, ప్రభుత్వం సమాధానం చెప్పింది. గవర్నమెంట్ రిప్లై ఇచ్చినతరువాత if you are not satisfied I am not stopping you. What I am trying to tell you is that the issue has to come to an end. The issue has to be closed. ఈ ఇష్యూ క్లోజ్ అవ్వాలి. You are not satisfied with the reply given by the Government and you wanted to register your protest. ప్రొటెస్టె చేసేటప్పుడు నేను క్లియర్‌గా చెప్పాను. ప్రొటెస్ట్ అనేది - you have to be brief in protest. మళ్లీ మొత్తం సెబ్జెక్ట్‌లోకి వెళ్లడం, మళ్లీ వాళ్లు రావడం అనేది it doesn't serve the purpose at all.

వెంకట్రావు గారు నేను చెప్పేది ఏమిటంటే, ఈ ఇష్యూని క్లోజ్ చేసి, పెరిగిన ధరల విషయం పైన మాట్లాడాలి, ఈ విధంగా ఒకొక్క ఇష్యూ క్లోజ్ అవుతూ పోవాలి. కంటిన్యూగా ఇటూ, అటూ, ఇటూ అటూ అంటే ఎట్లా? we have to end it somewhere. You kindly see the agenda.

(Interruptions)

అవునండీ! వారికి చెబుతున్నాను, మీకు చెబుతున్నాను. చంద్రబాబు నాయుడు గారు please register your protest.

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారిని ఒక చిన్న విషయం అడుగుతున్నాను. ఇది మంత్రి గారు రెయిజ్ చేశారు, నేను కాదు. బాసరలో ఐ.ఐ.టి పెట్టాలని మనందరం కూడా మూడు సార్లు తీర్మానం పాస్ చేసాము. అదే మాదిరిగా కేంద్రమంత్రి గారు ఇక్కడికి వచ్చారు. బాసరలో గాని హైదరాబాద్ సరౌండింగ్స్‌లో కాని ఎక్కడైనా సరే అని వారు అన్నారు. ఇది మా నిర్ణయం కాదు, రాష్ట్రప్రభుత్వానిది అని ఆయన స్పష్టంగా చెప్పారు.

మ.1-10

ఇప్పటికైనా మీరు క్లారిఫికేషన్ ఇవ్వండి. మెదక్‌లో ఐఐటీ పెట్టాలని మీరు నిర్ణయించారా? లేక కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందా? మీరు బాసరలో ఎందుకు పెట్టలేకపోయారు? ఇప్పటివరకు ఈ సభలో మూడు సార్లు బాసరలో ఐఐటీ పెట్టాలని తీర్మానం చేశాం . అధ్యక్షా, అప్పుడు మీరు కూడా చర్చలో పార్టీగా ఉన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఒకసారి తీర్మానం ఆమోదించాం . కనీసం ఈ సభ యొక్క sanctity మీరు ఆలోచించండి. మీరు సభ్యులుగా ఉన్నప్పుడు, సభాధ్యక్షులుగా ఉన్నప్పుడు బాసరలోనే ఐఐటీ స్థాపించాలనుకొన్నాం . All of a sudden హైదరాబాదుకు మారింది. దీని గురించి ప్రజలకు చాలా అనుమానాలు వస్తున్నాయి. దాన్ని వారు నివృత్తి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Mr.Speaker: Chandra Babu Naidu garu, Now register your protest.

(అంతరాయం)

నేను మీవైపు చూస్తే అటువైపు చూడమంటున్నారు. ఇటు చూస్తే అటు చూడమంటున్నారు. ఇటంటే అటంటారు. అటంటే ఇటంటే ఎట్లా?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, ఐఐటీ బాసరలో పెట్టాలని ఈ సభలో మూడు సార్లు తీర్మానం ఆమోదించిన విషయం నాకు తెలియనిది కాదు. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండుసార్లు, నేను ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత మరలా ఒకసారి తీర్మానంచేసినట్లు గుర్తు. అధ్యక్షా, దీని గురించి ఢిల్లీలో కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి గారికిగానీ, ప్రధానమంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులకు గానీ కనీసం నాలుగైదు సార్లు వినతులు ఇవ్వడం, ఢిల్లీ వెళ్లినపుడు వ్యక్తిగతంగా కలసి మాట్లాడడం జరిగింది. పదకొండవ పంచవర్ష ప్రణాళికలో భారతదేశంలో మూడు చోట్ల ఐఐటీలు స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయంచి, అందులో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించాలని నిర్ణయించడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్‌లో పెట్టాలని నిర్ణయించినా, ఎక్కడ పెట్టాలనేది మీ ఇష్టమని రాష్ట్రానికి తెలియజేయడం జరిగింది. కానీ , వారు కొన్ని specific requirements చెప్పారు. ఏమి చెప్పారంటే while we are engaged in the process of certain necessary approvals, I am writing to you to kindly allot free of cost approximately 500-600 acres of land for this purpose. This means suitable location in your State. The location identified should have the necessary physical and social infrastructure which includes good road, rail and air connectivity. అధ్యక్షా, బాసర అంటే ఆయనకు ఎక్కువ ప్రేమ, నాకు తక్కువ ప్రేమ లేదు. కానీ, బాసరలో ఎయిర్ కనెక్టివిటీ ఉందా? ఎయిర్ కనెక్టివిటీ తప్పనిసరిగా ఉండాల్సిన అవసరముందని చెప్పి లేఖ వచ్చిన తరువాత నేను కేంద్ర మానవ వనరుల శాఖా మంత్రిగారితో మాట్లాడడం జరిగింది. తరువాత మొన్నటివరకు అనగా రెండు మాసాల క్రితం వరకు ఢిల్లీలోని ఆంధ్ర ప్రదేశ్ గెస్ట్ హౌస్

రెసిడెంట్ కమీషనర్‌గా ఉండి ఇప్పుడు కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖలో కార్యదర్శిగా ఉన్న ఆర్.పి.అగర్వాల్‌గారితో మాట్లాడడం జరిగింది. అర్జున్‌సింగ్‌గారు by and large some parameters చూసుకొని ఎక్కడ వీలుంటే అక్కడ లొకేట్ చేసుకోమని చెప్పడం జరిగింది. కానీ, రోడ్, రైల్, ఎయిర్ పోర్టు కనెక్టివిటీ తప్పనిసరిగా ఉండాలని చాలా గట్టిగా చెప్పారు. వారితో మాట్లాడినప్పుడు ఇంకొక మాట కూడా అన్నారు. ముంబై, చెన్నై రెండింటిలోనూ అంతర్జాతీయ విమానాశ్రయాలున్నాయి కానీ ముంబైకు ఇంటర్నేషనల్ ఎయిర్ కనెక్టివిటీ చాలా సంవత్సరాల క్రితమే వచ్చింది కాబట్టి ఇప్పటికీ ఆ రెండింటి మధ్య తేడా ఉందని చెప్పారు. Mumbai IIT is at a different level than that of Chennai. ఐఐటీలు వచ్చినప్పుడు అందులో ఫ్యాకల్టీ ఉంటుంది. ఫ్యాకల్టీ సిబ్బందికి పిల్లలు ఉంటారు. వారికి మంచి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. అంతే కాకుండా అంతర్జాతీయ స్థాయి నుంచి అనగా అమెరికా, యూరప్ తదితర దేశాల నుంచి frequently exchange of Professors వస్తుంటారు. ఇటువంటప్పుడు ఎయిర్ కనెక్టివిటీ తప్పకుండా ఉండాలని ఆర్.పి.అగర్వాల్ గారైతే చాలా గట్టిగా చెప్పారు. ఇవి లేకపోతే ultimateగా మీ శ్రమంతా ఏమాత్రం బాగుండదని చెప్పారు. ఇవన్నీ ఆలోచించి మెదక్ జిల్లా అయితే బేసిగ్గా ఎయిర్ కనెక్టివిటీ హైదరాబాదుకు బాగా దగ్గరగా ఉన్నది కాబట్టి మెదక్ జిల్లా కు ఎయిర్‌పోర్టు దగ్గరగా ఉంటుంది కాబట్టి, అదీ కాకుండా మెదక్ బాగా వెనుకబడ్డ ప్రాంతం కావున, ఎయిర్ పోర్టు కూడా మెదక్ జిల్లాకు 40,50 కిలోమీటర్లలోపే ఉంటుందని, మెదక్ సరైన ప్రాంతమని నిర్ణయించడం జరిగింది. బాసర అంటే తక్కువ ప్రేమ కాదు. బాసరలో ఇంతకు ముందే ఏదో ఒకటి పెట్టాలని అనుకొని అల్టిమేట్‌గా పెట్టలేకపోతున్నాం కాబట్టి 21వ శతాబ్దపు గురుకులం 5 కోట్ల రూపాయలతో 12 మాసాలలో ఏర్పాటుచేస్తామని అనౌన్స్ చేయడం జరిగింది. Please, don't politicise the issue. తొమ్మిది సంవత్సరాలు ఇక్కడ అధికారంలో ఉన్నప్పుడు వారికి కావలసిన ప్రభుత్వం కేంద్రంలో ఉంది. దేవెగౌడ ప్రధానిగా ఉన్నప్పడు వీరి మద్ధతు వారికి ఉంది. భారతదేశం అంతా చక్రం తిప్పారు గానీ వారు ఐఐటీ తీసుకరాలేకపోతే మేం తీసుకొచ్చినందుకు మమ్మల్ని కొంతైనా అభినందించాల్సింది. ఓకే అభినందించకపోయినా అభ్యంతరం లేదు. కానీ బాసరలో రాలేదు కాబట్టి మీరు ఫెయిలయ్యారని అనడం ఎందుకు?

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

ఐఐటీ వచ్చిందని మీరెందుకు బాధ పడుతున్నారు. దయచేసి ఆ విధంగా నెగటివ్‌గా ఆలోచించవద్దు. వచ్చిన అవకాశాన్ని పాజిటివ్‌గా తీసుకోండి. ఏమైనా కానీ మనం ఐఐటీ రావాలనుకున్నాం . కానీ బాసరలో రాలేదు. వారు చెప్పినవన్నీ ఆలోచించి నిర్ణయించమంటే బాసర కాదని మెదక్ అనుకొన్నాం . ఎక్కడో ఒక చోట వచ్చిందని సంతోషపడాలి గానీ ప్రతిసారి నెగటివ్‌గా ఆలోచించడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: We are not on IIT Chandrababu Naidu garu. I am sorry. This is not the way. You have to list one minute.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులనుంచి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మెదక్ జిల్లాను ఐఐటీ స్థాపన కోసం ఎంపిక చేసినందుకు నా ఉపన్యాసంలో మొదటే స్వాగతించాం . కానీ ఇప్పుడే ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ బాసరలో మౌలిక సౌకర్యాలు లేవని అన్నారు. రెండుసార్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీర్మానం చేసి బాసరలో ఐఐటీ

పెట్టాలనుకున్నప్పుడు బాసరలో మౌలికసౌకర్యాలు గుర్తుకు రాలేదా? ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీర్మానం చేసిన సందర్భంలో ఈ విషయం గుర్తుకు రాలేదా? అదే విధంగా రూర్కెలాలో, ఖరగ్‌పూర్‌లో పెట్టలేదా? అక్కడ రోడ్డు, రైలు సౌకర్యం, నీటి సౌకర్యం, రైలు సౌకర్యం లేదా? అక్కడ అన్నీ ఉన్నాయి. మేం నెగటివ్‌గా ఆలోచించడం లేదు. మీరు అవకాశవాద రాజకీయాలతో ఆలోచిస్తున్నారు.

Mr.Speaker: Chandra Babu Naidu garu, This is not the way. రెవిన్యూ మినిస్టర్‌గారు ఐఐటీ గురించి రెఫరెన్స్ ఇచ్చారు. దానిగుంచి మీరు మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేశారు. Now, we have to close the issue. ఇప్పుడు మీరు మరలా వరదలను ప్రక్కనపెట్టి ఐఐటీపై చర్చ కావాలన్నారు. what is this?

(ఈ సమయంలో టీడీపీ సభ్యులు శ్రీమతి ఎ.శ్రీదేవి పోడియం వద్ద బైఠాయించారు)

ఇప్పుడు మనం వరదలపై చర్చిస్తున్నాం . ఆ సమయంలో మినిస్టర్‌గారు ఒక రెఫరెన్స్ చేశారు. చంద్రబాబు నాయుడుగారు సమాధానమిచ్చారు. ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేశారు. The matter is closed.

మ.1.20

## ప్రభుత్వ బిల్లు

## 2. 2006, ఆంధ్రప్రదేశ్ తాసిల్దార్, ఉప తాసిల్దార్ (నిర్దేశముల అన్వయ) (రద్దు) బిల్లు (ప్రతిపాదించబడినది)

MR. SPEAKER: I request the Minister for Revenue to move the Motion for introduction of the Andhra Pradesh Tahsildars and Deputy Tahsildars (Construction of references) (Repeal) Bill, 2006.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Tahsildars and Deputy Tahsildars (Construction of references) (Repeal) Bill, 2006.

MR. SPEAKERf: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Tahsildars and Deputy Tahsildars (Construction of references) (Repeal) Bill, 2006.

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER: I am to announce to the House that the Andhra Pradesh Tahsildars and Deputy Tahsildars (Construction of references) (Repeal) Bill, 2006 will be taken up tomorrow ie., on 22nd December, 2006. Amendments to the above Bill will be received upto 09.00 AM tomorrow.

## సభా కార్యక్రమము

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్):- మెదక్ నా కాన్‌స్టిట్యుయన్సీ సర్. నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

(INTERRUPTIONS)

MR. SPEAKER: I am appealing to all the Members to go back to your seats. The issue is closed.

శ్రీ పి. శశిధర్ రెడ్డి:- నాకు అవకాశం ఇవ్వండి సర్.

MR. SPEAKER: శశిధర్ రెడ్డి గారూ మీకు ఐఐటి వచ్చింది. You have got IIT now. మన చర్చ వరద పైన ఉంది. మీరు నిరశన తెలుపుతాము అని లీడర్ ఆఫ్ అపోజిషన్ మాట్లాడుతున్నారు. దానిలో మినిస్టర్ గారి రిప్లయ్ అయింది. The subject is closed. మళ్లీ డీవియేషన్ అయింది. దానికి ముఖ్యమంత్రి గారు వివరణ ఇచ్చారు. The issue is closed.

శ్రీ పి. శశిధర్ రెడ్డి:- ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, వ్యాపారపరంగా అన్ని రకాలుగా వెనుకబడి ఉన్న ప్రాంతం.

మిస్టర్ స్పీకర్:- ఐఐటి ఇస్యూ వచ్చినప్పుడు మీరు మాట్లాడవలసింది .

శ్రీ పి. శశిధర్ రెడ్డి:- మాకు అవకాశం ఇవ్వలేదు. మేము మాట్లాడాలి. విద్యాపరంగా మేము వెనుకబడి ఉన్నాము.

(టి. ఆర్.ఎస్ పార్టీ శాసన సభ్యుల నుంచీ అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- Please go back to your seats. నిన్నా మొన్నా మాట్లాడుకున్నాము. There are so many issues.

(At this juncture Smt. A. Sridevi who squatted on the Podium was directed to go back to her seat by the Hon'ble Speaker)

(INTERRUPTIONS)

MR. SPEAKER: I am sorry. I tried my best. Is this the way the House to run? What is this deviation? ఇంత స్పష్టంగా క్లియర్‌గా చెబుతున్నాను. ఔనండీ వారు చెప్పారు. మీరు చెప్పారు. క్లారిఫై అయిపోయింది. అక్కడ డీవియేషన్ జరిగినప్పుడు రిఫరెన్స్ క్లారిఫై అయిపోయింది. The matter should be closed. What is this? The issue is not on IIT కదా.

(శ్రీమతి ఎ. శ్రీదేవి గారు పోడియం వద్ద నుంచీ తమ సీటుకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ డి. నరేంద్ర కుమార్:- సంబంధం లేనప్పుడు మంత్రి గారు ఎందుకు మాట్లాడారు?

MR. SPEAKER: ఔనండీ మంత్రి గారు మాట్లాడారు. లీడర్ ఆఫ్ అపోజిషన్ మాట్లాడారు. ముఖ్యమంత్రి గారు క్లారిఫై చేశారు. The issue is closed. What more do you want?

శ్రీ డి. నరేంద్ర కుమార్:- మేము కూడా మాట్లాడతాము, మాకు కూడా అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: The issue of Floods is closed now. No more deviation. మినిస్టర్ గారు ఎసెన్షియల్ కమొడిటీస్ పైన స్టేట్‌మెంట్ చేస్తారు. కూర్చోండి. ఇటు డీవియేషన్స్. అటు డీవియేషన్స్. I cannot allow. Statement by the Hon.ble Minister for Agriculture on distribution of essential commodites.

` శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, నిత్యావసర వస్తువుల సరఫరా గురించి ఒక స్టేట్‌మెంట్‌ను మీ ముందు ఉంచాము. సభ్యులకు దానిని సర్క్యులేట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

డా. జి. విజయరామా రావు:- పోతిరెడ్డిపాడు తీసుకోండి సార్.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Now Statement by the Hon'ble Minister for Agriculture on distribution of essential commodities.

SRI N. RAGHUVEERA REDDY: Sir, the Hon'ble Members have raised the point about allotment of essential commodities like rice, kerosene to the Fair Price Shop dealers. In this regard, I would like to submit that in December, 2003 the Government have made the allotment of 1,71,458 MTs of rice and 55,585 KLs of kerosene for BPL cards. For the month of December, 2006, we have made the allotment of 2,96,882 MTs of rice and 58,368 KLs of kerosene, it is an increase of about 73% of rice and 5% of kerosene.

It is also informed to this august House that .................

(INTERRUPTIONS FROM TDP MEMBER)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- సర్. బాసర ఇష్యూను నేను రెయిజ్ చేయలేదు. మంత్రి గారు చెప్పారు కాబట్టి చెప్పాను. ముఖ్యమంత్రి గారు చెప్పారు కాబట్టి మనం పాస్ చేసుకున్న తీర్మానం మనం గౌరవించుకోలేకపోయాము. ఆ విషయం ముఖ్యమంత్రి గారు తీసుకువచ్చినప్పుడు చెప్పాను. ఇప్పుడు కూడా రూర్కీ, ఖరగ్‌పూర్ ఐఐటి బాగా పని చేస్తున్నాయి.

MR. SPEAKER: Chandrababu Naidu garu - you are very senior Leader and responsible Member. This is not proper. What is this in spite of my repeated please? Unless I get co-operation from every one, the House not run. Repeatedly I am making requests. But you are not interested. This is the kind of respect you have towards the Chair. It is impossible to run the House. I am expressing the total dis-satisfaction with this kind of co-operation. I am appealing to all the Members to kindly ensure that at least whatever Agenda fixed for tomorrow is completed tomorrow.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారూ, మీరు కూర్చోండి. I am not allowing anyone.

The House is adjourned to meet again tomorrow at 08.30 AM.

(The House then adjourned at 01.29 PM to meet again at 08.30 AM on Friday, the 22nd December, 2006).